REGISTERED NO. 1118

విడివర్తకము అణా.

ఆంధ్రులకు అద్వితీయమగు
మ్యూచుయల్ భీమాసంస్థ
ఏజన్సీ ఆర్గనైజరుపదవులకు, భీమా నదుపాయములకు పేరెన్నికగాంచినది
హిందూస్థాన్ మ్యూచుయల్ ఇన్సురెన్సు కంపెనీ లిమిటెడ్.,
మచిలీపట్టణము.

ఆంధ్రవిశ్వవిద్యాలయపు డైనమోస్టెల్లర్
డాక్టర్ సి. ఆర్. రెడ్డి,
ఆనరరీ డి లిట్ గారు.,
1939 మార్చి 16 వ తేదిన
విరించిన్ పాల్ గారిచే రచింపబడి
డైరెక్టు చేయబడిన
అరోరా వారి
దక్షిణఇండియా కానుక
అమ్మ
(తెలుగుచిత్రమును)

సెలెక్టుటాకీసు, విశాఖపట్నం నందు
ప్రారంభదినోత్సవమును జరుపనున్నారు
మరియు ఆనాడే ప్రదర్శింపబడనున్నచోట్లు
క్రౌన్ టాకీసు కాకినాడ
ఇంపీరియల్ టాకీసు, సికిందరాబాదు

314422

ANDHRA PATRIKA DAILY.

Post Box No. 212 — Founder - K. NAGESWARA RAO — Telephone No. 2544

సంపుటము ౨౫ — చెన్నపట్టణము 1939-వ సం॥ మార్చినెల 16-వ తేది గురువారము — సంచిక ౨౯౧

Vol. 25 — MADRAS THURSDAY 16th MARCH 1939 — No. 291

అమృతాంజనము వారి

తామరతైలము
తామర, తీట, ఏనుగుగజ్జి, శోఫ, పొడలు మొదలగు వానిని రెండే పూతలతో నిర్మూలముచేసి చర్మమును శుభ్రపరచును. డబ్బి 1 కి 0-5-0.

మోహినీ తైలము
సువాసనగలిగి, మెదడును, కండ్లకు చలవ శీయును, వెంట్రుకలు రాలకుండ నునుపుదేరి పెరుగును. బుడ్డి 1 కి 0-8-0.

దంతచూర్ణము
పండ్లపోటును పోగొట్టి నోటిదుర్గంధమును పారదోలి పండ్లను తోముటకు బాగుగానుండును. డబ్బి 1 కి 0-2-0

వాహినీవారి
వందేమాతరము

పల్లెటూరి కొడలు
వేషం వేసిన నాగర
కాంచనమాల

WANTED

WANTED PERMANENTLY from July 39 a fully qualified combined Drill and Drawing Master for the V C Middle School Kirlampudi, E Godavari in the scale of Rs 25—2/2—45 Y M C A trained preferred Apply to Correspondent

చిత్తూరు డి॥ ము॥ కోర్టు
O S No 482 of 1938
వాది పాలకూరు చెంగల్ రెడ్డి
ప్రతివాదులు ఇరువారం చెంగల్ రెడ్డి వగైరాలు
వాది, 3-వ ప్రతివాది వెంకటరెడ్డి పైనను, 6-వ ప్రతివాది రాజారెడ్డి పైనను, అడుమూర పత్రిము నుసరించి దావా చేసియున్నాడు
అది 10-4-1939 రేపటికి కోర్టువారు వాయిదా వేయబడియున్నది
పై ప్రతివాదులు లాదినము హాజరుకానంతట ఎక్సుపార్టీగా తీర్మానించబడును
చిత్తూరు, 14-3-1939. } సి ఆర్ పార్థసారథి అయ్యంగార్, వాది తరఫు అడ్వొకేట.

ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్.
స్థాపన 1923
బ్రాంచీలు: మచిలీపట్టణము. బ్రాంచీలు:
కాకినాడ, సామర్లకోట, తాపేశ్వరము, రాజమండ్రి, తాడేపల్లిగూడెం, ఏలూరు, బెజవాడ
సీజన్ డిపాజిట్లు 3½% వంతున తీసుకొనబడుచున్నవి.
గవర్నరుపేట (బెజవాడ), గుంటూరు, నర్సారావుపేట, ఒంగోలు, ఖమ్మంమెట్టు, హైదరాబాదు (నైజాము)
వివరములకు మా బ్రాంచీలకుగాని, హెడ్ ఆఫీసుకుగాని వ్రాసిన బడయగలరు.

మేహారి (Regd)
సర్వసమామేహములు, సెగలు, గనేరియా, పక్షినష్టము, జీర్ణించిన సమస్త సుఖవ్యాధులు, సుఖసంబంధమైన చర్మవ్యాధులన్నియు, మూత్రనాళములందలి చురుకు, పోటు, మంట మున్నగు వాటికి పరమౌషధము ఔన్సీసా 1-కి రు 2.0-0.
నాగేశ్వర ఫార్మసీ,
పెరపులివర్రు P.O. రేపల్లె (తాలూకా) • గుంటూరు (జిల్లా).

అఖండమైన 5-వ వారము
శ్రీ దుర్గాకళామందిరము,
15-3-39 బుధవారం మొ॥

తిరుపతి
వేంకటేశ్వర మాహాత్మ్యం

WANTED
Agents for Silk Cloths and Sarees Pay Rs 100 F A extra Security in advance unnecessary Have free particulars and samples Apply to - Box No 2,96 c/o Andhra Patrika, Madras.

శ్రీ రామాంజనేయ
పూర్ణయాత్ర స్పెషల్ ట్రయిన్ సర్వీసు కంపెనీ,
కాకినాడ.
1939-వ సం॥ ఏప్రిలు 22 వ తేదీ కాకినాడనుంచి బయలుదేరి జయప్రదముగా దక్షిణయాత్రలు సేవించుచున్న మా పూర్ణయాత్ర స్పెషల్ ట్రయినులో ఉత్తరయాత్రకు బయలుదేరదలచినవారు మార్చి 19-వ తేది మధ్యాహ్నము నాటికి సంతకాలు చేరవలెను
ఉత్తరయాత్రకు సంతకాలునుంచి బయలుదేరి, పంఢరీ, బొంబాయి, నాసిక్, ద్వారక్, కాశి, కలకత్తా వగైరా గ్రామాలుమీదుగా, కాకినాడచేరువరకు అసు చార్జీ రు 75-0-0 లు మాత్రము భోజనమునకు యాత్ర మొత్తమునకు కాకినాడ చేరువరకు రు 19-0-0 లు
పూర్తివివరములకు — హెడ్ ఆఫీసు, కాకినాడ, మెయిన్ రోడ్డు.
ఆర్గనైజరు — వి కొండయ్య.

వెలువడినది
కురాసుషరీఫు
(ద్వితీయముద్రణము)
అనువాదపడు
డాక్టరు చిలుకూరి నారాయణరావుగారు 800 పుటలు మొదటి ముద్రణముకంటే సర్వాంగసుందరముగా అచ్చయినది హిందూ-ముస్లిము ఐక్యతకు మూలము భారతజాతీయ నిర్మాణమునకు పునాది వెల రు. 4/-లు.
శ్రీనారాయణరావుగారి యితరగ్రంథములు
నాటకములు
అంబ లేక మొండి శిఖండి 0-8-0
అశ్వత్థామ 0-6-0
అచ్చి లేక కాపులపడు 0-6-0
పెండ్లి (ప్రహసనము) 0-4-0
వాడీ (,,) 0-4-0
మదాలస (బహుమతి) 0-2-0
ఆరోగ్యనాయకుడు (ఆరోగ్యవారులకు) 0-2-0
ఇంగ్లీషు గ్రంథం
The Songs of Thyagaraja (The pride of the Andhras) 2--0--0
పద్యకావ్యములు
ఉమార్ ఖయ్యామ్ రుబాయిల్ 0-8-0
ఉపనిషత్తులు 0-6-0
సుదర్శనము(పద్యం) -1-0
పిల్లలపాటలు 0-4-0
ఇతరములు
అన్నోపనిషత్తు వాసనములు 2-2-0
కంట్రీవైలోకోత్తులు 1-0-0
వలయువారు — మేనేజరు, "ఆంధ్రయాత్రమము," అనంతపురము

ఇండియన్ బ్యాంక్, లిమిటెడ్
సీజన్ డిపాజిట్లు
సీజన్ డిపాజిట్లు —
10,000 రూపాయలు గాని, అంతకు మించిన మొత్తములు గాని బ్యాంకు వారిచే ఈ దిగువ పడ్డీరేట్లకు వారి అన్ని ఆఫీసులలోను అంగీకరించబడును
3, 4 నెలలు సం॥ 1-కి 2¾% చొప్పున
6 నెలలు సం॥ 1-కి 3% చొప్పున

టెండరులు.
చిల్లపల్లి - పామర్రు రోడ్డుమీద 3/5 మైలులో సుండేరువాసకు ఒక కొక్కి కర్ర భానా 32 అడుగులు చొప్పున మూడు భానాలపంతెన (మరమతు రూ 27,000 లు కిమ్మకు గలది) రియిన్ ఫోర్సుడు సిమెంటు కాంక్రీటు గిరాలులతో కట్టుటకు వచ్చేనెల 3—4—1939 తారీఖు మధ్యాహ్నము 4 గంటలువరకు సీలువేయబడిన టెండర్లు బందరు జిల్లా బోర్డు ఇంజనీయరుగారి ఆఫీసులో తీసుకొనబడును
టెండరు పారము, ప్లానులు పని మొత్తము అంచనా వగైరా రికార్డులు రూ 10 లకు బందరు జిల్లా బోర్డు ఇంజనీయరుగారి ఆఫీసు నుంచి తెప్పించుకొనవచ్చును
ఈ మొత్తము తిరిగి వాపసు చేయబడును
బందరు 11-3-1939 } పి. కె. ముఖర్జి, జిల్లా బోర్డు ఇంజనీయరు కృష్ణా

స్త్రీలవ్యాధులు
స్త్రీల శ్వేతరక్త కుసుమవ్యాధులకు, ఋతుశూలకు
"ప్రదరారి" (రిజిష్టర్డు)
దివ్యౌషధము. 4 ఔ॥ సీసా రు 1/8/- 8 ఔ॥ రు 2/8/-
దుర్గా మెడికల్ హాల్,
బుట్టాయపేట, : : బందరు

భగవద్గీత
(టీకాతాత్పర్య విశేషార్థ వివరణ సారాంశ సహితము)
ద్వితీయముద్రణము
శ్రీ కా. నాగేశ్వరరావుగారు
చిరకాలముశ్రమించి, టీకా, తాత్పర్య, విశేషార్థ వివరణ, సారాంశములను స్వయముగా, స్వోపజ్ఞముగా రచించియున్నారు. అందమైన గ్లేజ్ కాగితములమీదముద్రించబడియున్నది. 550పుటలగ్రంథము ఖద్దరుకడ్డబెండు గీతాధ్యయనము చేయువారికి మహోపకారకమైన పుస్తకము.
వెల ఒకరూపాయ మాత్రమే.
కాపీలు మాఏజంట్లవద్ద దొరకును
వలయువారు— మేనేజరు, ఆంధ్ర గ్రంథమాల, 7, తంబుచెట్టివీధి, మద్రాసు

ఉగాది కానుక
ఒక నెలకు మాత్రమే
లివర్ వాచీలు రు 1-15-0 లకు

5 టెండ్లు వూచి గట్టిపనితనము, సరిగా టైము చూపును సుందరమైన లేక సంజదారం రు 1/15 మేలురకము రు 2/2 మిక్కిలి మేలురకము రు 3/1 గోల్డ్ కేసు రు 4/0 నాలు వజ్రాలు రు 6/0 రోల్డ్ గోల్డ్ రు 6/0 మేలురకము రు 10/8- 10 టెండ్లు వూచి వాచీ 8 అ ఒకటి 3 వరకు గల పోస్టేజి ఉచితము
సిలోన్ ఆర్డర్లకు ముందుగ అడ్వాన్సు పంపవలెను
EASTERN TRADING COY.
P B No. 12204, Calcutta (Sec No 5B)

పాలసుగంధి లేహ్యము

రక్తశుద్ధికి శ్రేష్ఠమయినది. సర్వ మేహము, మేహపొడలు, నుచ్చులు, చర్మరోగములు, మలబద్ధము, క్లీబత్వము మొదలగు వానిని బాధించుటలో అమోఘమయినది
20 తు॥ డబ్బి రు 1-4-0 పోస్టేజి ప్రత్యేకము
(3) పి. సి. ఏ అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజం - పెరిదేపి - నెల్లూరుజిల్లా.

మహాసుదర్శనచూర్ణ
పైత్యరోగాలకుమంచిది.
రు.1కిరు5-
ఆర్థరసాయనశాలయిక్కాల

WANTED AGENTS
SALARY Rs 100 ALLOWANCE Rs 50
ANNUAL BONUS Rs 500
TERMS SAMPLES FREE
NATIONALS LIMITED
WOOLLEN & SILK MILLS
ESTD 1905 MAIN BAZAR LUDHIANA.

ఆంధ్ర గ్రంథమాలా
పుస్తకములు

హరిజన నాటకము	0-[illegible]-0
,, ఎంకిపాటలు	1-0-0
నంగూరి వెంకటసుబ్బారావు, బి ఏ ఎలక్షనులు	2-8-0
అవసరాల వెంకటనర్సు బి.ఏ బి.యల్ వేలు ఆంధ్రశబ్దచింతామణి	0-12-0
పారనంది రామశాస్త్రిరులు మహాభాషితరత్నాకరం	0-4-0
మహాత్మా గాంధిగారు నెహ్రూనివేదిక	0-8-0
మోతీలాలు నెహ్రూ నవదోళిచరిత్రము	0-12-0
పోర్టెట్టి అంగనకవి	

వలయువారు మేనేజరు,
ఆంధ్ర గ్రంథమాల,
7, తంబుచెట్టివీధి, మద్రాసు

అంతర్జాతీయ ముష్టియుద్ధము

టాముజాక్ హెర్ షెలు-
బేట్లింగు గిబ్సను

ఫీనిక్సు, మార్చి 12:—
1939 మార్చి 8 వ తేదీని రాత్రి 11 గంటలకు ఆగ్రాలో ఇద్దరు ప్రపంచప్రఖ్యాతయోధులు గోదాలోనికి దిగి, హిందూదేశపు అల్పభారముష్టి యుద్ధమునకు నాలుగైదువేలప్రేక్షకుల సమక్షమున పోటీచేసిరి. డా॥ అమెరికాకు, పడమటి ఇండియాదీవులకు ఒకప్పుడు మాధ్యమికభార యోధుడును, ప్రపంచసాధారణయు, మాస్టరు సర్వకళాశాలాసట్టపరీక్షోత్తీర్ణుడును, న్యాయవర్తయునను టాముజాను హెర్ షెలు, పూర్వకాల మధ్యభారా అష్టాంతకవారిద్దనైనిక, నాకాదశ యోధనీరునను బేట్లింగుగిబ్సనుగారితో చేతులు కలిపి మూడవసారి ప్రతియుద్ధము చేసిరి. ఆదివరకు రెండుపోటీలలో గిబ్సనుగారు, హెర్ షెలు గారిని జాంబాయింగసిన, కలకత్తాలోను, మూడు నిమిషముల పదివలయములలో నోడించిరి. ప్రేక్షకులుపూర్వధ్వనులమధ్య నీయిద్దరుయోధులు నుత్సాహపూరితులై కరస్పర్శ గావించుకొని, ఎవరిస్థానమున వారునిలుచుండి రాత్రి 11-30 కి మొదటివలయమున స్వసంరక్షణార్థమై పోరిరి. 5 లెక్కించేలోగా హెర్ షెలుదొడపై కొక్కెము దెబ్బచే రక్తముస్రవించుచు చాలించిరి. గిబ్సను గారు గెల్చిరి. రెండవచుట్టు సమఉజ్జీఅర్యోనుగాని శాస్త్రోక్తమును నుల్లయుద్ధము జరిగెను. మూడవ సారియుద్ధము ఘాతలతో కూడుకొనియున్నది. గిబ్సనుగారికి కనుబొమ్మపైగాయముతగిలినను వారే గెల్వాందిరి. వాల్గవసారియుద్ధములో పాటవములు, అహమహమిక హెచ్చెను. హెర్ షెలు గారు గెల్చిరి. ఐదవసారి నమ్మకముగా కొట్టుకొనుటకు పూనుకొనిరి. హెర్ షెలు గిబ్సనుగారికంటిగాయమునుపైకి లక్ష్యము మరల్చుచుండిరి. కొంతఅద్భుతసంగ్రామము జరిగినదనుక గిబ్సనుగారుగెల్చిరి. అరవతూరిపోరాటమున ఇరువురు ఆశనిపాతంబులతోటి ముష్టిఘాతలకు లోనైరి. హెర్ షెలుగారు ప్రతిపక్షునిపటకొక్కెంటకు ఘాత లంపుచుండుటచే మధ్యవర్తి హెచ్చరించెను. శరీరము, మెడముబ్రద్దలసచున్న హెర్ షెలును ఘంటానాదము రక్షించెను. ఏడవసారి హెర్ షెలుగారు మరల హెచ్చరింపబడిరి. ఘోర ముష్టిఘాతలచేగెలిచిరి. ఎనిమిదవసారి గిబ్సనుగారి కంటిగాయమునకు దెబ్బతగులుటచే దృష్టి జనకుండెను. ఈయుద్ధమును జూచినవారు హెర్ షెలుగారిపూర్వప్రఖ్యాతిపునఃస్మరణచేసుకొనిరి. గిబ్సనుగారికి దవుడపై రెండువామములు, ఒక ఘాతతగిలెను. మధ్యవర్తి పోటీని ఆపుచేసి గిబ్సనును చికిత్సలయమునకుబంపనితడెచ్చట మరణించెను. ఇంతటితో హెర్ షెలుగారికి అల్పభారముష్టియుద్ధపిరాకేసరిత్వము వచ్చెను. ఆమరుసాడు రక్షకభటపరీక్షలో యుద్ధము శాస్త్రసమ్మతముగ జరిగెననియు, గిబ్సనుగారిమరణము రక్తనాళవిచ్ఛిన్నముచే గలిగెననియు తేలెను. కాప్టెను ఎడ్వర్డుసొంగారు మధ్యవర్తిత్వము వహించిరి యుద్ధమునకువచ్చిన రాజకీయ పెద్దలు ధర్మకార్యములకు వినియోగింపబడెను. హెర్ షెలుకు రికివచ్చిన 200 రూ. గిబ్సనుపక్షి కిచ్చివేసిరి హెర్ షెలుగారు ముష్టియుద్ధమునుండి విరమించి, తమభార్యతో నిశ్చలముగా జీవయాత్ర గడపమన్నారు.

పుంగనూరు ఉన్నతపాఠశాల

స్థాపకుని దినోత్సవము

(స్వకీయవిలేఖరి)

మదనపల్లి, మార్చి 14:—
మొన్నటిదినం పుంగనూరు జమీందారు రాజా ఉన్నత పాఠశాలా స్థాపకుల దినోత్సవము జయప్రదంగ జరిగింది. చిత్తూరు జిల్లాకలెక్టరుగారైన శ్రీ జవ్వాన్ హుసేనుగా రధ్యక్షత వహించారు.

ప్రప్రథమమున పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి. రామనారాయణరెడ్డి యం. యస్. సి. బి. టి. గా రధ్యక్షులకును, తదితరప్రముఖులకు స్వాగత మిచ్చారు.

శ్రీ వెంకోసామిగా రుపన్యసిస్తూ 49 సంవత్సరములుగ పాఠశాల ఏలాగున విద్యార్థులకువిద్య గరపుటయందు ప్రయత్నపడుచుండుట గూర్చి ఉపన్యసించిరి.

ప్రాతవిద్యార్థియు పుంగనూరు సంస్థానపు పూర్వపు దివానుగా యుండినట్టి శ్రీ ఇంజేటి సీతారామరావుగా రుపన్యసిస్తూ, పుంగనూరు రాజాగారి యాజమాన్యమున ఈ పాఠశాల ఏలాగున నానాటికి అభివృద్ధిచెందుచుండుట తెలియజేస్తూ పాఠశాల చరిత్రను వర్ణించారు.

పాఠశాల విద్యార్థులు ఇంగ్లీషు, ఉరుదు, తెలుగు నాటకములనుండి కొన్నిరంగములు ప్రదర్శించి ప్రేక్షకుల నానందింప జేశారు

కడపట అధ్యక్షులుగా రుపన్యసిస్తూ, పాఠశాల చక్కగ పనిచేస్తున్నందున పాఠశాల ఉపాధ్యాయ బృందమును, రాజాగారిని అభినందిస్తూ, బాలురకు విద్యార్థి దశలో వాఙ్మయాలను వ్యాకరచుటకు ఈలాంటి నాటకప్రదర్శనము చాలా తోడ్పడునని చెప్తూ, ఈలాంటి అవకాశాలు ఈ పాఠశాలవారు బాలురకు కలుగజేసినందున వారిని అభినందించారు.

ఆంధ్రరాష్ట్రమును గురించిన కార్యకలాపము

శ్రీకాకుళం పౌరులదీక్ష

శ్రీకాకుళం, మార్చి 14:—
12-3-39 ఆదివారం సాయంకాలము 7 గంటలకు శ్రీకాకుళం జాతీయపతాకమువద్ద శ్రీ పూడి పెద్ది సుబ్బారావుపంతులుగారి యధ్యక్షతను జరిగిన సభలో శ్రీయుత గండికోట సర్వేశ్వరారాయణమూర్తి పంతులు (ఆంధ్ర మహాసభ స్థాయీ సంఘసభ్యులు) గారు ప్రత్యేకాంధ్రరాష్ట్ర సిద్ధి కావశ్యకమగు కార్యకలాపము గురించి ప్రసంగించిన తరువాత రాబోవు చైత్రశుద్ధ పాడ్యమీ దినమున శ్రీకాకుళపు ఆంధ్రులు నాగావళినదిలో స్నానములుచేసి ఆంధ్రరాష్ట్ర సిద్ధికి వలయు యుక్తాంధ్రోక్త మొనరింకుటకై దీక్ష వహించి, తోరములు కట్టుకొని దేవతారాధన మొనరించవలె నని తీర్మాన ముపపాదింపగా సభా సమ్మతి మైనది.

పిమ్మట జయంతి వెంకటకృష్ణారావుపంతులు గారు చారిత్రాత్మక వివరణములతో ఆంధ్ర కళింగ సమస్య గూర్చి ప్రసంగించిరి. (స్వ. వి.)

కాళీపట్నపు రైతులపట్ల సానుభూతి

చినమల్లిరిలో సభ

చినమల్లం, మార్చి 14:—
నిన్నటిదినము నర్సాపురం తాలూకా చినమల్లం గ్రామప్రజలు దాట్ల రామకృష్ణంరాజుగారి అధ్యక్షతక్రింద సమావేశమై, కాళీపట్నపు జమీందారు చర్యలు, పోలీసువారి అత్యాచారములు ఖండించుచు, రైతులపట్ల సానుభూతిచూపుచు, ఖైదీచేయబడిన సత్యాగ్రహుల విడుదలచేయవలసినదిగా ప్రభుత్వమును కోరుచు, తీర్మానించిరి. ఘోరదేవమును ఎట్టి రాజీ లేకుండ ఎదిరించవలసినవరి ము తీర్మానించిరి. (బ. వి.)

కాళీపట్నపు సత్యాగ్రహులు

నిరశనవ్రతము మానుట

చింతలపూడి, మార్చి 15:—
చింతలపూడి జిల్లాజైలులోనున్న కాళీపట్నం సత్యాగ్రహులు భూపతిరాజు లక్ష్మీనరసింహంరాజు, సంపు అప్పారావుగార్లు నిన్న సాయంత్రం 4 గంటలకు తమ నిరశనవ్రతమును మానుకొని, భోజనం చేసినవరని. కొన్నిఫలములు పుచ్చుకొనిరి. వారు పత్రికలు కోరియుండిరికాని మేజస్ట్రేటు అనుమతింపలేదు. చిలుకూరి వెంకటప్పారెడ్డిగారు మేజస్ట్రేటుగారితో మాట్లాడి, వారికి పుస్తకములకుమాత్రం పెర్మిషన్ ఇచ్చేలాగున ఏర్పాటుచేసినందున నిరశనవ్రతము మానిరి. (స్వ. వి.)

కీ. శే. బాలాంత్రపుసుందర రామయ్య పంతులుగారు

ఏలూరు, మార్చి 14.—
ఏలూరులో 13-3-39 సోమవారము సాయంకాలము 8½ గంటలకు బాలాంత్రపు సుందర రామయ్యపంతులుగారు వాతవ్యాధిచే మరణించిరి. గాంధీమహాత్ము లుపవాసదీక్ష చాలించినారను శుభవర్తమానమును వినినలోడనే పట్టరాని సంతోషముతో కేకలు వేయుచు నోడలుమఱచి పడిపోయిరి. అటుపిమ్మట నైదుదినములుకడునీరసముగా నుండి హరేరామహరేరామ. యని నిరంతర రామనామము చేయుచు బంధుమిత్రుల మధ్య శాంతముగా బ్రహ్మ సాయుజ్యమును బొందిరి. హిందూసుందరి పత్రికాధిపురాలుగా, ముప్పది మూడేండ్లుగా నిర్వహించుచు క్రింటటివారము చెన్నపట్టణమున గృహలక్ష్మి కంకణము స్వీకరించి జతీ విరుదమునొందిన బాలాంత్రపు శేషమాంబ గారు వీరి ధర్మపత్ని.

శ్రీమతి కొల్లపూరి మహాలక్ష్మి సుందరమ్మ యమ్. ఎ. ఎల్. టి. గారు వీరి కుమార్తె.

వీరిమరణకాలమున కనేకమంది మిత్రబాంధవులు వీరి దగ్గర వేచియుండిరి. వీరిబాల్యమిత్రులు, మహారాజశ్రీ రావుబహదూరుమంత్రిప్రగడ, నరసింహముపంతులుగారును, వైద్యరాజ దంటు సుబ్బావధాని గారును చరమకాలములో వీరి సన్నిధానమునందు శ్మశానయాత్రాక యనుసరించిరి.

బాలాంత్రపుసుందర రామయ్య పంతులుగారు. కాకినాడకలెక్టరుకచేరిలో హెడ్ క్లార్కుగా నుండి పెన్షన్ పుచ్చుకొనుచున్నారు. సంస్కృత సాహిత్యమున వేదాంత శాస్త్రమున ప్రవేశము కలదు. శ్రీ విద్యా వ్యాపకునునాదర్శప్రాయులుగా నుండిరి. పరోపకారులై యనేక బాలబాలికలకు విద్య చెప్పించిరి.

తను దెబ్బదిలెండవయేటివరకు సుఖముగా నారోగ్యముగా కాలము గడపి అనాయాసముగా శరీరము చాలించి వారియాత్మకు శాంతి కలుగుగాక. (బ. వి.)

ఆంధ్రదేశవార్తలు

తెనాలి

ఋణపరిష్కారసంఘ సమావేశము

(స్వకీయ విలేఖరి)

తెనాలి, మార్చి 14:—
తెనాలి - రేపల్లె డివిజన్ ఋణపరిష్కార సంఘ సమావేశము 13-3-39 వ తేదీ వుదయం 8 గంటలకు తెనాలి డిస్ట్రిక్టు లెట్టరుగారి ఆఫీసులో రావుసాహెబ్ జి. సుబ్బారెడ్డి (డిస్ట్రిక్టు లెట్టరు) గారి అధ్యక్షతను జరిగెను. సమావేశమునకు పాకూరి - సుబ్బయ్యచౌదరి (సం. బి. బోర్డు ఎస్టేట్ ప్రెసిడెంటు) గారు మాత్రము హాజరైనవి. సర్దార్ గొల్లపూడి సీతారామశాస్త్రిగారు త్రిపురికాంగ్రెసునకు జెళ్లుటచే రాజులకపోయిరి. ఉభయపార్టీల ఇష్టప్రకారం చట్టమునసరించి కొన్నిదావాలు పరిష్కరించిరి.

లక్ష్మీప్రెస్సుపనివారి సమ్మె

తెనాలిలో 12-3-39 వ తేదీనుండి పనివారు 40 మంది పనిమానివేసి సమ్మెను సాగించుచున్నారు. వుదయమునుండి యాజమాన్యపువారు నిర్మించినవారు శాంతముగా ప్రెస్సుయెదుట పికెటింగుజేయుచున్నారు. ఇతరపనివారెవ్వరు లేరు. యజమానులుమాత్రమే స్వయముగా పని జరుపుకొనుచున్నారు.

కారల్ మార్క్సు స్మారకోత్సవము

సోషలిష్టునాయకులను కారల్ మార్క్సు యొక్క 56 వ స్మారకోత్సవమును తెనాలి కాంగ్రెస్ సోషలిష్టుపార్టీవారి యాజమాన్యమున జరుపబడెను. గాంధీచౌకులో సోషలిష్టు కార్యాలయమునుండి జాతీయపతాకములతో వుత్సవము బయలుదేరెను. పట్టణమంతయూ పూరేగి మునిసిపల్ లైబ్రరియెదుట సడిపల్లి వెంకటప్పయ్యశాస్త్రిగారి అధ్యక్షతను బహిరంగసభ జరుపబడెను. సభలో ముత్తేవి మాధవాచార్య, పి. కృష్ణమూర్తి, కాసనాను సుబ్బారావుగార్లు కారల్ మార్క్సుసిద్ధాంతములను వారి జీవితచరిత్రమునుగురించి విపులముగా మాట్లాడిన పిదప కొల్లిపట్నంలో రైతులపైన, నిట్టివలసలో కూలీలపైనపోలీసు అధికారులు జేయు లాఠీఛార్జీలు, అరెస్టులు, నిర్బంధవిధానములను ఖండించుచును, యువవిప్లవమై పనిజేసినవారిని జైళ్లలో బెట్టినవారిని యే మరుతులు లేకుండా వదలుచు, పదరు పోలీసువారిపై తగినచర్య దీసికోవలెనని మద్రాసు ప్రభుత్వంవారిని కోరుచు తెనాలి లక్ష్మీప్రెస్సులో 40 మంది పనివారిని పనిలోనుండి తొలగింపబడినందులకు యజమానుల చర్యను ఖండించుచు, పనివారికి తగిన సహాయము చేయవలెనని ప్రజలనుకోరును తీర్మానించిరి.

త్రిపురి కాంగ్రెసునుండి ప్రతినిధులు తిరిగివచ్చుట

త్రిపురిలో జరిగిన కాంగ్రెసునకు వెళ్లిన నాలి వెంకటసుబ్బయ్య, పరుచూరి చినబసవయ్య, శరణు రామస్వామిలోపిని, మంతెన వెంకటరాజు పాగి విజయరామరాజుగార్లు తిరిగి తెనాలికి వచ్చిరి.

పెనుకొండ

హైస్కూలు వార్షికోత్సవం

(స్వకీయవిలేఖరి)

పెనుకొండ, మార్చి 13:—
ఈయేడాది హైస్కూలు వార్షికోత్సవము నిన్నటిరోజున పాఠశాలావరణమున అనంతపురం జిల్లా జడ్జీగారైన శ్రీ. సి॥ సత్యనారాయణ చౌదరి బి. ఏ., బి. యల్. గారు మధ్యాహ్నము 4½ గంటలకు శ్రీవారు వాగస్వరముతో పాఠశాలకు కొనితేబడిరి. స్కూలుఆవరణమున సెలకోల్పబడి, సప్రసిద్ధ చిత్రకారులైన శ్రీ. సి. యస్. వెంకటరావుచే నడుపబడుచున్న విజయనరచిత్రకళా మందిరమును వీక్షించి, సభాభవనమున కేతెంచిరి.

బాలభటులు జాతీయగీతమును పాడినతరువాత ప్రధానోపాధ్యాయులను శ్రీ॥ సి. రాఘవేంద్రాచార్యులవారు పాఠశాలనివేదికను చదువుచు, కాంగ్రెసుప్రభుత్వములవారు హిందీ నేర్పుటకు ఏర్పరచినపాఠశాలలో నిది యొకటి యనియు, బాలురు శ్రద్ధతో హిందీ నేర్చుచుండినదనియు, గ్రిగ్ పండితులలో స్కూలుబాలురు క్రికెటాకప్పును గెలిచిరనియు, శ్రీ వెంకటరావుగారి చిత్రకళాతరగతిని పాఠపాలలో నొక అంగముగా చేయ జిల్లాబోర్డువారు సంకల్పించిరనియు, విన్నవించిరి.

తరువాత, సారస్వతసంఘ కార్యదర్శి శ్రీ॥ కె. పి. గోవిందరెడ్డి సారస్వతసంఘపు నివేదికను చదువుచు దేశోద్ధారక నాగేశ్వరరావు పేరిట నొక బహుమానమును తమ సంఘమునకు నియ్యవలెనని సంకల్పించినట్లు విన్నవించెను.

రాయలసీమకళాశాల ఉపాధ్యాయులు శ్రీ దామెర్ల వెంకటరావుగారు "మనము ఎదిగి జీవించుచున్న ప్రపంచము" అను విషయమునుపరించి గంభీరముగా నుపన్యసించిరి.

తరువాత తరగతులయందు ఎక్కువమంచిమలు సంపాదించిన బాలురకును, ఆటలలో ఛాంపియను గెల్చినవారికిని బహుమతులు పంచిపెట్టబడినవి.

అధ్యక్షులు కడపట నుపన్యసించుచు బాలురు ఆంగ్లభాషను చదువరాదను దురభిప్రాయము పడకూడదనియు అపారమైన విజ్ఞానపేటికకు ఆంగ్లభాష ఛీగుడు వంటిదనియును బీదలు కష్టపడి చెల్లించు ద్రవ్యమునుండి వేలకువేలు వ్యయముచేసి పాఠశాలలు పోషింపబడుచుండుట బాలురు మంచిగ తాము గురువులయెడల భక్తిగలిగి, శ్రద్ధతో విద్యనేర్చి దేశ ప్రజలసేవ జేసి తమధర్మము నెరవేర్చవలెననియు, ప్రతివిద్యావంతుడును దేశమునందలి ని రక్షరాస్యతను పోగొట్టుట తనకనీసధర్మ మని యెంచవలెననియు, యువకులు ఉద్యోగములు దొరకవని నిరుత్సాహపడ నక్కరలేదనియు దేశసేవచేయ ఎన్నియో అవకాశము లున్నవనియు, దేశము యొక్క భవిష్యత్తు యువకులచేతిలో నున్నదనియు, ఉత్కృష్టమైనదానికే చదువను ఆదర్శము పాటింపకూడు మనోర్బోధించిరి.

రాత్రి ఉపాధ్యాయులును ప్రాతనిద్యార్థులును కీర్తిశేషులగు డి. బ. పి. కేశవరిశ్రేష్ఠగారి స్మారకనిధి సహాయార్థమై చిత్రవళీయ నాటకమును ప్రదర్శించిరి.

నూజివీడు

ఎలెక్ట్రిక్ దీపములు-పంచాయితీబోర్డు

(స్వకీయవిలేఖరి)

నూజివీడు, మార్చి 14:—
గవర్నమెంటువారి యాజమాన్యమున ప్రారంభమైన నూజివీడు యెలెక్ట్రిక్ స్కీము అతివేగముగా కార్యరూపమునాల్చి యిప్పటికి పట్టణములో చాలవీధులకు స్తంభములు, తీగలు, బల్బులువేయుట పూర్తియైనది. కంట్రాక్టుదారులకును, ప్రభుత్వమునకును జరిగిన కట్టుబాట్లలో సందిగ్ధాంశము లేమియున్నవో గాని పట్టణములోని కొన్ని ప్రధానవీధులకును, సందులకును స్తంభములు పడకపోవుటచే, పంచాయితీబోర్డువారికిని ప్రభుత్వమువారికిని, కంట్రాక్టుదారులకును యిటీవల కొన్ని ఉత్తర ప్రత్యుత్తరములు జరిగినవి. చివరకు పట్టణములోని అన్ని వీధులకును, సందులకును దీపములుండునట్టి యేర్పాటుచేయబడినది. మొన్న పంచాయితీబోర్డువారు సమావేశమై యిప్పటికి కంట్రాక్టరులు వేసిన దీపస్తంభములుగాక యింకను 130 దీపస్తంభములు వేయుటకు తీర్మానించిరి.

చిలుతపులిని చంపబడుట

ఇచటికి ఎనిమిది మైళ్లదూరములోనున్న 'సర్గూరు' గ్రామములోనికి నెలదినములనుండి యారాత్రిళు ఒక చిలుతపులి వచ్చుచు పసువులను, పందులను, కుక్కలను, కోళ్ళను చంపితినుచుండెను. గ్రామస్థులందరును దానిని చంపుటకు విశ్వప్రయత్నములుచేసిరి. శ్రీ ఉయ్యూరు కుమారరాజావారుకూడ అచటికివెళ్లి మాటుపెట్టి ప్రయత్నించిరి. కాని లాభములేకపోయినది. చివరకు మొన్నరాత్రి ఆచిలుతపులి గ్రామములోనికి వచ్చి పందినొక దానిని పట్టితినుచుండగా, అచటి మొఖసాదారుగారగు శ్రీ కోటగిరి వేంకటసుబ్బయ్యగారు దానిని తుపాకితో కాల్చి చంపిరి.

విక్టోరియాపురమందిరము

కీ॥ శే॥ మాడపాటి వేంకటేశ్వరరావుపంతులువారి విక్టోరియా పురమందిర సభ్యుల సాధారణసమావేశము 12 వ తేదీ సాయంకాలము అధ్యక్షులగు శ్రీ యస్. వి. శ్రీనివాసరావుగారి అధ్యక్షతక్రింద జరిగినది.

సభ్యులలో వృద్ధులగు బ్రహ్మశ్రీ భాగవతుల విశ్వనాథముగారి మరణమునకు సానుభూతి తెలుపబడినతరువాత పురమందిరమున ఎలెక్ట్రికుదీపములు పెట్టించుటకును, శ్రీ వెంకటేశ్వరరావుపంతులువారి సత్రము నడుపబడు చున్న యింటిని శ్రీ వారి ధర్మవైద్యశాలకొరకు విక్రయముపొంది, ఆ ధనముతో పురమందిర భవనము బాగుచేయించుటకును ఆ మరమ్మతులలో నున్న ప్రాత యింటిని బాగుచేయించి సరగు సత్రమున కుపయోగించుటకును తీర్మానింపబడినది.

సారాపాటలు

నూజివీడు తాలూకాలోని 15 సారాయి దుకాణములకును క్రింటటి సంవత్సరమునకు నెలకు మొత్తము 958-8-0 లు వచ్చెనికి. ఈ సంవత్సరము 716-8-0 లు మాత్రము పాట వచ్చినది. వీనిలో ఆరుదుకాణముల పాట చాల తక్కువగా నున్నదని 10-3-39 వ తేదీనాడు మరల పాటకు పెట్టబడినవి. ఈ ఆరు దుకాణములకు మొదట 269-8-0 లు వచ్చినవి. తిరిగి పాట పెట్టుటవలన మొత్తము మీద 17 రూపాయలుమాత్రము వచ్చినవి.

చీరాల ఆర్యవైశ్య యువజనసంఘము

చీరాల, మార్చి 15:—
ఆర్యవైశ్య యువజనసంఘ ప్రథమ వార్షికోత్సవములు ఈనెల 23, 24 తేదీలలో సంఘభవనమువద్ద ప్రథమపౌరుడు శ్రీయుత శ్రీ కాకుళం సుబ్రహ్మణ్యశ్రేష్ఠి, ద్వితీయపౌరుడు శ్రీయుత ఉప్పుటూరి వెంకటపున్నయ్య యం. యల్. సి. గార్ల ఆధిపత్యమున జరుగునని ఆంధ్రప్రదేశములనుండి విద్యాధికులు, గౌరవనీయులు, దేశాభిమానులను. అనేకమందివచ్చి మహోపన్యాసము నొసంగెదరు అని కార్యదర్శిగారు తెలుపుచున్నారు.

మచిలీపట్టణము

హిందీ ప్రేమీమండలిసభ

(స్వకీయవిలేఖరి)

బందరు, మార్చి 14:—
బందరు హిందూ ప్రేమీమండలివారి యాజమాన్యమున మొన్నసాయంకాలము రాబర్టసన్ పేటలోని స్వర్ణయుగపరిషత్ వారి ఉచితపఠన మందిరమున సభ, శ్రీ మదన్ మోహన్ విద్యాధర్ విద్యాలంకార్ గారి అధ్యక్షతను జరిగెను.

ప్రార్థన జరుగగనే శ్రీ ఉన్నవ రాజగోపాలరావుగారు అధ్యక్షుని సభికులకు ఎరుకచేయుచు, పిఠాపురంసంస్థానములోని ఆర్యసమాజముయొక్క మెంబర్లనియు, ఈ ఆర్యసమాజమువారు హిందూమతధర్మమును నిలుపుటకును, విద్యావ్యాపకమునకును పనిచేయుచున్నారని చెప్పిరి. తరువాత శ్రీ ఆదినారాయణగారు హిందీ భాషలో కొంతకాలము "హిందీ" గురించి మాట్లాడిరి.

అధ్యక్షులు హిందీలో యుపన్యసించిరి. హిందీ వుపన్యాసమును తెలుగులోనికి తిర్జుమా చేయబడెను. అధ్యక్షులు ఉపన్యసించుమాత్రిటి షువారు హిందూదేశమునకు వచ్చుటతోడనే, ఆంగ్లభాషను హిందువులకు నేర్పుటయు, ఆభాషనే రాజభాషగా చేసిరని చెప్పిరి. ఇంగ్లీషుభాష దాస్యమును వృద్ధిచేసి దేశములోని దేశభాషలను నాశనముచేసి జీవితమును అణచివేసెను. మహాత్మాగాంధి ఆంగ్లమును త్రిగించి, దేశభాషనే ప్రాధాన్యముగ చేయుటకును, దేశములో ఒకదానినే ప్రధానభాష చేయుటకును, హిందీభాషను నేర్పుటకు మొదలిడిరి. ఆంగ్లభాషను ఇతరభాషలతో కల్పుటకు వీలులేదు. సంస్కృతమునుగాని, హిందీనిగాని ఇతరభాషలతో కల్పుటకు వీలున్నది. హిందీ నేర్చుకొనుట సులువు.

ఆంగ్లవిద్య మనలను వృద్ధికితీసుకొనిరాబోదు, హిందీవిద్య మన మాతృభాషను అణచివేయదు. కావున సభ్యులను హిందీ - హిందూస్థాని విషయములలో వాగ్వాదములలో దిగక, హిందీభాషను నేర్చుకొనిన, దేశములో ఐకమత్యత వృద్ధియగుటయేగాక, ఒక రాష్ట్రప్రజలకు మరొకరిగూడ చుండు నైమ్యమును తొలగించునని చెప్పిరి.

మద్రాసు హిందీ ప్రేమీమండలివారిచే జరుపబడిన హిందీపరీక్షలలో జయమొందినవారికి అధ్యక్షులు సర్టిఫికేటులను ఇచ్చివేసిరి.

హిందూ ధర్మము

మొన్న బందరు హిందూ సంఘమువారి యాజమాన్యమున శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయము ఎదుట బహిరంగసభ శ్రీ పి. లక్ష్మీపతి శాస్త్రిగారి అధ్యక్షతను జరిగెను.

పండిట్ చిరంజీ లాల్ జీగారు హిందీ ధర్మముమీద ఒకగంటకాలము ఉపన్యసించి హిందూమతములోని ధర్మమును మనము గ్రహించకపోతే మతమువల్ల మనకు లాభము లేదనిరి. ధర్మమును తెలుసుకొనకుండా హిందువులని చెప్పకొనుటవల్ల ధర్మమును నిర్వహించినవారము కాము. సత్యమే భగవంతుడు, భగవంతుడే సత్యము అని మహాత్ముడు నుడివెను. ఈ ధర్మసూత్రమును గ్రహించవలెను. నైజాంలో ఆంధ్రులు నూటికి 60 మంది గలరు. ఈ ఆంధ్రులను నైజాంరాష్ట్ర ప్రజలను ముస్లిములు బాధపెట్టుటయు, హిందూ మతధర్మములను నశింపుచేయుటయు కలుగుచున్నది. కాన ఆంధ్రులందరు నైజాంలోని తమ సోదరులకు సహాయము చేయవలసియున్నది.

నైజాంప్రభుత్వమువారు, బ్రిటిషు రాష్ట్రముల ప్రజలు, తమ రాష్ట్రపుప్రజలకు సహాయపడరాదని చెప్పుదురు. అరేబియా, టర్కీ, పాలస్తీనాలోని ముస్లిములదుస్థితికి, నైజాములోను బ్రిటిషురాష్ట్రములలోని ముస్లిములు ఆందోళన జరుపుటయు, బ్రిటిషుప్రభుత్వమును ఖండించుటయు, ఆముస్లిములకు సహాయముచేయుటయు జర్గుచున్నది. ఇటులు ముస్లిములు ఇండియాదేశము పేలుపల ముస్లిములకు సహాయపడుట సమంజసమైన బ్రిటిషురాష్ట్రప్రజలను, కాంగ్రెసువారు నైజాంరాజ్యములోని ఆంధ్రులకు, హిందువులకు సహాయపడుటలో ఆశ్చర్యముండదు. కాన హిందూమతధర్మములను గుర్తించి, ఆంధ్రులు నైజాంలోని ఆంధ్రులకు సహాయపడవలెనని హెచ్చరించిరి కాంగ్రెసువారు ఇప్పుడు స్వదేశసంస్థాన ప్రజలపోరాటములలో పాల్గొనవలయునని చెప్పనున్నారు. కాన కాంగ్రెసువారు ప్రథమమున నైజాంరాజ్యములో కల్లోలములు పరిష్కరించుటకు ఏర్పాటుచేయవలెనని హెచ్చరించిరి.

పండిట్ మదనమోహన విద్యాధర్ గారు ఉపన్యసించుచూ, నైజాంరాష్ట్రములోని హిందువులు, ఆర్యసమాజములకు అన్యతి ముస్లిములయందు అసూయ లేదనియు, వారితో పోరాడుట లేదనియు, ముసల్మానులద్వారా చేయబడు అత్యాచారములకు పోరాటము జరుగుచున్నదనియు చెప్పిరి. ఈ వ్యాపారము సంపుకొలదువకపట్టణములో రూ 31 ముప్పదియొక్కయులు చందాపములు చేయబడెననియు, జెజవాడలోని నైజాం ప్రభుత్వమును నిరోధించుటకు నేర్పడిన శిబిరమునకు ఆ ద్రవ్యము వినియోగించబడునని యు తెలియుచున్నది.

కృష్ణాజిల్లా ఆదిమాంధ్రసంఘము

మచిలీపట్టణములోని కృష్ణాజిల్లా ఆదిమాంధ్ర సంఘమువారి యాజమాన్యమున పురమందిరమందు ఆదిమాంధ్రులసభ శ్రీ పి. లక్ష్మీపతిశాస్త్రిగారి అధ్యక్షతను జరిగెను.

శ్రీ కీలంపెట్టి భావనారాయణ, బి. ఏ. బి. ఇ. డి. గారు ఆదిఆంధ్రుల పురోభివృద్ధివిషయములు ఉపన్యసించిరి.

అధ్యక్షుడు ఉపన్యసించుచూ, బందరు మునిసిపాలిటీలో పనిచేయుచున్న ఆది ఆంధ్రుల సోదర్యులవిషయము మునిసిపల్ కౌన్సిలు సంగు ప్రాపోజలును పెట్టెదనని వాగ్దానమిచ్చిరి. అవసరమైన కొన్నితీర్మానములు ఏకగ్రీవముగా సభికులే నామోదించబడెను.

ఆంధ్రదేశములోను, నైజాం రాష్ట్రములోను ఆది హిందువుల సాంఘిక విషయమై కృషిసల్పిన శ్రీ శివరాజేష్టి సంఘమాన్య ఎం. వి. భాగ్యరెడ్డి వర్మగారి అకాలమరణమునకు యీ సభవారు చింతిలుచూ, వారిమరణమునకు భాగ్యరెడ్డిగారి కుటుంబమునకు సానుభూతిని తెలుపుచు తీర్మానము ఆమోదింపబడెను.

ఉదయగిరి బోర్డుపాఠశాల

సంరక్షకసమావేశము

ఉదయగిరి, మార్చి 12:—
ఉదయగిరిబోర్డు మాధ్యమిక పాఠశాలయొక్క విద్యార్థుల సంరక్షకసమావేశము ఈ నెల తే 10 ది నెల్లూరుజిల్లా విద్యాశాఖాధికారియగు శ్రీ ఎన్. కృష్ణారావు పంతులు బి. ఏ. యల్. టి. గారి యాజమాన్యమున జరుపబడెను. సాంవత్సరిక పోటీపందెములలో గెలుపొందినవారికి బహుమతులు ఒసగబడెను.

విద్యాశాఖాధికారి తమ గంభీరోపన్యాసమున సంరక్షకబృందము పాఠశాలాభివృద్ధికై ఎక్కువగా పాటుపడవలయు ననినొక్కిపలికిరి

ఉపన్యాసాంతమున బాలురచే 'వరవిక్రయము'న నొక యంకము ప్రదర్శింపబడెను.

(బ. వి)

మి యిత్తడి
సామగ్రి
యొక్క కాంతి
నంతయును
తిరిగి సమ
కూర్చును

బ్రాసో
ద్రవరూపమైన మెటల్ పాలిష్
దానిని ప్రతివారము వాడుటట్లు చూడుము
532A



విశాఖపట్టణము

సానుభూతిసభ

(స్వకీయవిలేఖరి)

విశాఖపట్నం, మార్చి 14:—

నిన్న సాయంకాలం స్వసంఘ గ్రంథాలయ భవనంలో శ్రీ హింమూమురి ధర్మప్రభోధ పరిషత్తువారి యాజమాన్యమున విద్వాన్ నిరోగి రామమూర్తిశాస్త్రిగారి అధ్యక్షతక్రింద ప్రాథమికరు తాతా సూర్యనారాయణగారి అకాలమరణమునకు విచారము సూచించుచు సభజరిగెను.

వృద్ధులను, మహామహోపాధ్యాయ బిరుదాంకితులు నగు శ్రీ తాతా సుబ్బారాయశాస్త్రులవారి ఘోరవిషాదపుత్రశోకమునకు సరియైనవంతుకు సంతాపమును వెలిబుచ్చుచు, కీ॥ శే॥ సూర్యనారాయణగారి అద్భుత మేధాశక్తి, గుణగణములు, నవీన వైజ్ఞానశాస్త్రమందలివారి అభిరుచి, ఆశయ సాధనచేసిన గాఢమగు కృషి ఫలోన్ముఖమునకు రావలసిన సమయములో యీ ఆకస్మిక మరణము మున్నగు విషయములగూర్చి, శ్రీ స్థానాపతి సత్యనారాయణ శాస్త్రికవి, సరిపల్లి నరసింహమూర్తి, రామమూర్తిశాస్త్రిగార్లు పన్యసించినపిదప యీక్రింది తీర్మాన మూమోదింపబడెను.

"వనోజ్ఞానవృద్ధులను, జగత్కేకపండితులనగు జనకులను, కుటుంబమును, దుఃఖ సముద్రములో ముంచి, దేశమునకు తీరని నష్టమును కల్పించిన శ్రీ తాతా సూర్యనారాయణగారి అకాలమరణమున కీసభవారు విచారించుచు, వారి యాత్మకు శాంతి నొసంగవాకయని భగవంతుని ప్రార్థించుచు, వారి కుటుంబమునకు తమ సంతాప సానుభూతిని తెలియబర్చుచున్నారు."

రేపల్లె

సేవాసంఘంవారిసభ

(స్వకీయవిలేఖరి)

రేపల్లె, మార్చి 14:—

నిన్న సాయంత్రం సేవాసంఘమువారిచే బహిరంగసభ జరుపబడెను. మొదట యీ సభను జరుపుటకుగల కారణములనుగురించి శిద్ధాబత్తుల చినవీరరాఘవయ్యగారు సభికులకు యెరుకపరచిన మీదట సంఘమాన్యులు శ్రీ నారుమంచి సుబ్బారావు పంతులు బి. ఎ. బి. యల్., గారు ఈ సంఘోద్దేశ్యములను, ఈసంఘము ఇప్పటికి చేయుచున్న కార్యక్రమమునగూర్చిన్నీ, ఇందులో ముఖ్యముగా లంచగొండితనమునుగూర్చిన్నీ, అధికార్ల యొక్క నిరంకుశత్వమునుగూర్చిన్నీ, చేసినపనులనుగూర్చి సభికులకు యెరుకపరచినమీదట, జెజవాడనుంచి ఇక్కడకువచ్చిన శ్రీ తూమనుంట్ల రామస్వామిశాస్త్రి బి. ఎ. బి. యల్., గారిని సభికులకు యెరుకపరచిరి. సుస్తగారు ఉపన్యసించిరి గాంధిగారు గీతమీదవ్రాసిన వ్యాఖ్యానము కర్మయోగమనియు, ఇది మొదట్లో తిలకుమహాశయుడు నూంపిలేజయిలులో నున్నప్పుడు వ్రాసినదనియు, ఈ కర్మయోగమునందు వారు మనకు ప్రత్యక్ష దృష్టాంతరములు చూపుతున్నారనియు గాంధిమహాత్ముని నిష్కామకర్మ మార్గమును అనుసరించి సంపూర్ణ స్వాతంత్ర్యమును సంపాదించుకొనవలెననియు, యీ సేవాసంఘమువారుహూనిష్కామకర్మ ననుసరించియే ప్రజాసేవచేయవలెననియు మొదలుగాగల సంగతులు పదూరు ఒక గంటకాలము గంభీరోపన్యాసమును గావించిరి తరువాత ఆంధ్రదేశ కళావంతులసంఘ కార్యదర్శి శ్రీ నుంటూరు నాగభూషణంగారి అభివందనములతో సభ పరిమాపబడెను.

సాలూరు

అగ్నిప్రమాదము

(స్వకీయవిలేఖరి)

సాలూరు, మార్చి 13:—

ఈ పురములో నిన్న సాయంకాలము సుమారు 8 గంటలకు యకస్మాత్తుగా ఒకభాగమున అగ్నిప్రమాదము సంభవించి, సుమారు 25 యిండ్లు దగ్ధమయినవి. ధాన్యములు వస్త్రాదులు మొదలగు సామానులు చాలవరకు కాలిపోయెను. ఈ వృత్తాంతము ముఖ్యముగా జేసిరికాల ప్రారంభమునటచేత ప్రజలకు చాల భయభ్రాంతులు కలుగచేసినవి. యీ సందర్భమున సాలూరు పోలీసు సబ్ యిన్‌స్పెక్టరు శ్రీయుత కురుమెళ్ల వెంకటప్పనాయుడు తాలూకా సబ్‌మేజస్ట్రేటు శ్రీయుత స్వామిదాసనుగార్లు విచ్చేసి నుంటలు వెళ్లాడుటకు కలయు యేర్పాట్లున్ను జరిగించుటలోనే గాక, రాత్రిభోజనములకు గూడ యేర్పాటులు గావించినందులకు ప్రజలెంతయో కొనియాడుచున్నారు.

హరికథ

ఈ పురమున పెద్దకోమటివీధిలో అనకాపల్లి హరిదాసు వ్యూహాలను ఒకదాసురాలుచే శ్రీ రామాయణము హరికథా కాలక్షేపము శ్రీ కుప్పిలి వెంకటనర్సయ్యనాయుడు, గంధర్వులు రాములు, సాలూరు జగన్నాథ పల్నాయకులు, గరికపాటి సత్యనారాయణ మొదలైనవారి యాజమాన్యమున జరుపబడుచున్నది ప్రతిదినము రాత్రి 9 ఘంటలునుండి 11 ఘంటలువరకు ఆమె కథ చెప్పుచూ ప్రజలను రంజింపచేయుచున్నది. నిన్నటిదినమునసీతాకళ్యాణము శ్రీయుత కొప్పరపి వెంకటనర్సయ్య నాయుడుగారిచే జరుపబడెను. ప్రజలు చాలమంది విచ్చేసిరి.

శ్రీకాకుళం

భారతదేశ విద్యావిషయికసమస్యలు

(స్వకీయవిలేఖరి)

శ్రీకాకుళం, మార్చి 14:—

మొన్న పుదయం శ్రీకాకుళం మ్యునిసిపల్ హైస్కూలు ఉపాధ్యాయులసంఘమువారి యాజమాన్యమున హైస్కూలులో ప్రస్తుత విద్యావిషయకసమస్యలను చర్చించుటకుగాను, బహిరంగసభ జరుపబడెను.

శ్రీయుత గండిబోలు సత్యనారాయణమూర్తి యం. ఏ. గారు అధ్యక్షత వహించిరి. వారు తమ ప్రారంభోపన్యాసములో భారతదేశమందు ఎట్టి విద్యావిధానసంస్కారములు జరుపబడినను భారతీయుల ఆర్థిక రాజకీయవాతావరణములకు అనుకూలించి యుండవలెననియు, ముఖ్యముగా బాలకులకు గరుపబడు విద్య అతి తక్కువ పెట్టుబడితో అత్యధికఫలము నిచ్చునదిగా నుండవలెననియు, ముఖ్యముగా బాలబాలికలకు గరుపబడు విద్య అతితక్కువపెట్టుబడితో అత్యధికఫలము నిచ్చునదిగా నుండవలెననియు, పాఠశాలలలో నేర్పబడు విద్య దేశభాషాముఖమున గరపబడవలెననియు, అయ్యది కేవలము, జ్ఞానదాయకముగానుండుటయేగాక, వృత్యావలంబనమునకు సరియగునదిగాయుండి దేశము నావరించుకొని యున్న నిర్వ్యాపారసమస్యను పరిష్కరించునదిగా నుండవలెననియు విశదపరచిరి.

తరువాత ఆంధ్రవిశ్వకళాపరిషత్తులోని ఆచార్యులు (లెక్చరరు) అగు శ్రీయుత మామిడిపూడి వెంకటరంగయ్యగారు, వాస్తవ విద్యావిధానమును సుప్రసిద్ధనామముతో వ్యవహరింపబడు మహాత్మాగాంధీగారి విద్యావిషయ కౌదర్శముల యొక్క ఆర్థిక మూలసూత్రములనుకించి సనాతనాధునిక, చారిత్రాత్మక, దృక్పథములను మనసునందిడుకొని గంభీరోపన్యాస మొనరించిరి. దేశభాషాముఖమున గరుపబడు వృత్యాధారవిషయకమగు విద్యయే వీరిద్దేశ్యవిధాన ముఖ్యలక్షణమనిరి. ఆవ్యవకమగు జ్ఞానవిషయక బోధనము ఈ విద్యావిధానమువలన జరుగుట కవకాశ ముండునాయని సభ్యులలో నొకరగు శ్రీ మంగల నరసింహంపంతులు యం. ఏ. హైస్కూలు హిస్టరీ టీచరుగారు ప్రశ్నింపగా ఉపన్యాసకు లిట్లు ప్రత్యుత్తరమిచ్చిరి.

క్రమశిక్షణము నొందిన ఉపాధ్యాయుల సహాయమువలననూ, అనుకూలమగు వాతావరణముల సహాయమువలననూ, ఉద్దేశింపబడు ప్రపంచజ్ఞాన విషయక బోధనము సుసాధ్యమగుననియు ప్రస్తుత విద్యావిధానమందలి లోపములు చాలవరకు ఈవిధానమువలన నశించునని యు చెప్పిరి.

పాశ్చాత్యదేశముల స్థితిగతుల కనుకూలించెడు విద్యావిధానముకంటె, మన భారతీయుల ఆర్థిక పరిస్థితుల కనుగుణ్యమగు విద్యావిధానము యొక్కవ జయప్రదముగా నుండుటకు సందియము లేదనియు, మహాత్మాగాంధీగారి విద్యావిధానమందలి లోపములవలె గాన్పించునవి, అనుభవమువలన అంతరించుననియు, యీ విధానము నాక్షేపించువారు, యింతులకు ప్రత్యామ్నాయముగా ఉత్కృష్టతరమగు యింకొక విధానము ప్రదర్శించలేనప్పుడు అనేకులు, విద్యాతత్వవేత్తల పలహాల ననుసరించి, చేయబడిన యీ విధానము భారతీయులు, నిరాటంకముగా అవలంబించి కృతకృత్యులు కావలెననిరి.

హైస్కూలు విద్యావిధానము

పిమ్మట బొబ్బిలిరాజావారి హైస్కూలు హెడ్మాష్టరు శ్రీ రావికంటి రామచంద్రరావుగారు సెకండరీ విద్యావిధానమందు ఆవశ్యకములగు ముఖ్యసంస్కారములగూర్చి ప్రసంగించుచూ, క్రమమైన వ్యాయామశిక్షణమున్ను సర్వమతావలంబనీయమగు మతవిద్యయు, దేశభాషాముఖమునే విద్యాబోధన మంతయు, జరుగవలెననెడు కట్టుబాటున్ను ప్రాముఖ్యమువహించవలెనని సోదాహరణముగా వ్యక్తపరచిరి.

అనంతరము అధ్యక్షులు శ్రీ సత్యనారాయణమూర్తిగారు తమ అంత్యోపన్యాసమందు కాంగ్రెసుదృక్పథమున విద్యావిధానసంస్కారావశ్యకతను గమనించినచో సర్వతోముఖ హైందవ కల్యాణమున కుపయుక్తమగు ఎట్టి విద్యావిధానమందైననూ, సైనికవిద్యయు, మలవిద్యయు అత్యంతావశ్యకములనిరి. సైనికవిద్యలేని స్వరాజ్యదర్శము నిష్ఫలమగునన్నీ, మలవిద్యలేని చదువు భారతీయసాంప్రదాయములను నశింపజేయు ననన్నీ చెప్పుచు దేశమందలి నిరక్షరాస్యత రూపుమాపి దేశీయులు జాతీయదృక్పథముతో పారిశ్రమికులు, నిర్వర్తించుకొనుట కనుకూలించునట్లున్ను, కేవలము జ్ఞానదాయకముగనే గాక వృత్యాధారముగాకూడ విద్యావిధానము ఉండవలెననియు, పదునాలుగుసంవత్సరముల వయస్సు లోపలి హైందవ బాలబాలిక లవలంబింపవలసిన విద్యావిధానముపూడ కాంగ్రెసు దృక్పథముగ విద్యాతత్వవేత్తలు, వాస్తవవిద్యావిధానమున కనుబంధముగా నిర్మించవలెననిరి.

పోలవరం

ప్రమాదమరణము

(స్వకీయవిలేఖరి)

పోలవరం, మార్చి 14:—

పోలవరండివిజన్ రాజానగరం కొవ్వూరుస్థుడు కొనగళ్ల సోమయ్య అనే వైశ్యుడు పశ్చిమగోదావరి జిల్లా పోలవరండివిజన్ రాజానగరం కొవ్వూరుస్థుడు ఆయనం, పులవల బస్తాలు బండిమీదకుపేరుకొని, బండియెక్కివచ్చుచుండగా బండి స్లోపు యెక్కుచున్నసమయంలో కాడి తేలిపోయి బండి బోల్తాపడుటవలన పులవలబస్తాలు అన్ని ఆతనిమీద పడుటచే గొప్ప గాయములు తలిగి స్పృహతప్పి పడిపోయినాడు. చికిత్సకై వెంటనే పోలవరము లోకల్ ఫండుఆస్పత్రికి గొనిరాబడెను. నిన్న పుదయం 6-20 గంటలకు జబ్బలు తగిలినవి. సాయంత్రం 5-20 గంటలకు ఆస్పత్రిలో విగతజీవుడైనాడని వ్రాయుటకు మిగుల చింతించుచున్నాము. బలమైన గాయములు తనులుబడచే ప్రాణములు కోల్పోయినట్టు మరణవార్తమాకు నందు తేలినది.

కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటి స్థాపించుట

పోలవరండివిజన్ సూటాలగ్రామంలో శ్రీ యుతులు పుసులూరి కోదండరామయ్య, శ్రీమాన్ రావుసాహెబ్ ముదుంబ వెంకటరంగ అనహరాచార్యులు అయ్యవాళ్లంగార్ల ప్రోత్సాహమున, గ్రామస్థుల కోరికపైన రాజమండ్రి కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ప్రెసిడెంటగు శ్రీ పాలకోడేటి సుబ్రహ్మణ్యమూర్తిగారున్ను, సబ్ రిజిస్ట్రారు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరగు తాడిమళ్ల శేషగిరిరావుగారున్ను, పరపతిసంఘ సూపర్‌వైజరగు శ్రీ పెమ్మరాజు కామేశ్వరరావుగారున్ను విచ్చేసి నిన్నసాయంత్రం పరిమితిలేని పూచీతో కూడిన ఒక వ్యవసాయసంఘమును స్థాపించిరి. శ్రీ సామవేదం వీరరాఘవ అప్లాచార్యులుగారిని తత్సంఘాధ్యక్షులుగా యేర్పరచిరి. శ్రీ పాలకోడేటి సుబ్రహ్మణ్యమూర్తిగారు సహకార సూత్రములను బోధించి సంఘమువలన ప్రయోజనములనుగూర్చి సుమారు 200 మంది సభ్యులకు తెల్పుచూ, పరిమితిలేని పూచీతోకూడిన సంఘ సభ్యులబాధ్యతలను బోధపరచిరి. (స్వ. వి.)

ధర్మవరము

జలమరణము

(స్వకీయవిలేఖరి)

ధర్మవరము, మార్చి 14:—

మొన్న మధ్యాహ్నము ఈ యూరి చెరువులో నొక విషాద జలమరణము సంభవించినది. గొల్ల నరసన్నయను 9 ఏండ్లపిల్లవాడు మధ్యాహ్నము భోజనముచేసి చెఱువులోనున్న యెనుమును తోలుకొని వచ్చుటకయి తోడిపిల్లవాండ్రతో గూడ సమీపమునున్న చెఱువునకు జేరెను. చెఱువులో ప్రవేశించినపుడు మొదటనే పల్లముండినది. అదితెలియక కొలిదుటచే ఆమాంతముగా నొకేతూరి లోతైననీటిలో బడినట. ఈతరాకుండుటచే కొంతసేపు విలవిల తన్నుకొనుచుండెను. తోడిబాలు రీవిషయము తెల్పి బ్రుబడి చూచుచు పరుగెత్తి పెద్దవారికి చెప్పగా వారు వచ్చునంతలోనే పిల్లవాడు నీటమునిగి చనిపోయెనట. పాపము ఈ పిల్లవానికి ఉగాది నాటికి పుట్టిన పండ్రుకల దీయింపవలెనని తల్లిదండ్రులింట నన్ని యేర్పాట్లుచేసి, తండ్రి బంధువుల పిలుచుకొనివచ్చుటకయి గ్రామాంతరము వెళ్లయుండగా నాకస్మికముగా నీ విషాదపరిణామము గలిగినది.

డి॥ బోర్డు ప్రెసిడెంటు పర్యటనము

అనంతపురముజిల్లా బో॥ ప్రెసిడెంటు శ్రీ ఎ. రాయప్పగారి దీనమునుండి యీ తాలూకాలో పర్యటనము ప్రారంభింతురనియు, ప్రాథమికపాఠశాలలను బరిశీలింతురనియు తెలిసినది.

వ్యవసాయవిషయిక ప్రచారము

ఇచట వ్యవసాయశాఖోద్యోగిగానున్న శ్రీ॥ శేషుడెడ్డిగారు వ్యవసాయవిషయికమగు ప్రచారము చక్కగ సాగించుచున్నారు. ఈ ప్రాంతమున నెరువును, ఆవును ధూళులను గాపలసినంత కొనుట చాల కష్టము. కొన దీరు పంట పెట్టుటకు కొన్ని నెలలకు ముందుగనే పరిపాలకులలో నీళ్ళు, జీలుగు, పెట్లను కొట్టుదురు, మున్నగు గ్రామములలో వేయించుచున్నారు. ఇంతేకాక ఎముకల పొడి యెరువుగా నుపయోగించుచిగమును దల్పి రైతులచే నీకూరిచే దాని నుపయోగింపజేసినారు. ఈ ప్రాంతము చెఱువులలో పైశాఖ ఫలమునకు చాదాపు 8 నెలల నీరుమాత్రమే నిలువయుండును. కొన అంతలోనలనే పంటపండుచుట కనుకూలముగ నుండునట్లు, ఎ. డి. టి. 8 వ నెంబరు. 8124 నెంబరు వడ్లను పరీక్షార్థము పొలములలో చల్లించియున్నారు. ఈ సంవత్సర మీ ప్రచారమువలన ఫలితము కనిపించిన రాబోవు సం॥లో నెక్కువమంది రైతులు తమమాట ననుసరించి వ్యవసాయమున క్రొత్తమార్గ మనుసరింతురని నమ్ముచున్నారు.

రైతుల కాన్ఫరెన్సు

ఈ నెల 20 వ, తేదిని జిల్లా కలెక్టరు యాజమాన్య రైతులసమావేశము జరుగునని తెలియుచున్నది.

రాజమండ్రి

వేదాంత ఉపన్యాసము

(స్వకీయవిలేఖరి)

రాజమండ్రి, మార్చి 14:—

శ్రీనాథ గ్రంథాలయమువారి యాజమాన్యమున ఒరంగల్ వాస్తవ్యులగు శ్రీమాన్ కోయిల్ కొండాడ రంగాచార్యస్వామివారు ఈ నెల 6, 7, 8, 9 తేదీలలో బ్రహ్మానందభవనమున తత్వబోధకోపన్యాసముల నొసంగిరి. నాల్గవ నాటిసభకు స్థానికజిల్లామువసుంగారగు శ్రీ చిలకమర్తి నరసింహాచార్యులవారు అధ్యక్షత వహించిరి. పౌరులపక్షమున స్వామివారికి యొక అభినందనపత్రమును "పరోధకసుధామణి" యను నొక పారశకబిరుదమును, సువర్ణపతకమును సమర్పించిరి.

10 వ తేదీని శ్రీమాన్ రంగాచార్యస్వామి వారు హింమూమహజనులో యుపన్యసించిరి.

కీ॥ శే॥ దేశిరాజు పెదబాపయ్యగారి వార్షికోత్సవము

ఆంధ్ర బ్రాహ్మణసాధనాశ్రమము పక్షమునను, స్థానిక ప్రార్థనసమాజపక్షమునను ఆంధ్రదేశమున బ్రహ్మమతస్థాపకులలో ముఖ్యులగు కీ॥ శే॥ దేశిరాజు పెదబాపయ్యగారి వార్షికోత్సవము యీ నెల 9 తేదిని రాజమహేంద్రవరపట్టణమున జయప్రదముగా జరుపబడెను. నాటిఉదయము కీ॥ శే॥ బాపయ్యగారిసుపుత్రుడగు శ్రీ కామరాజు హనుమంతరావుగారు ఉపాసనజరిపిరి. మధ్యాహ్నము శ్రీ వీరేశలింగంపంతులుగారితోటలో "అనుష్ఠానిక జీవనము" ను గురించి చర్చజరిగెను. ఈ చర్చను మ॥ రా॥ శ్రీ రల్లాప్రగడ ప్రకాశరావుగారు ప్రారంభించిరి. నాటిసాయంకాలము వీరేశలింగపుంతోటలో బహిరంగసభజరిగెను. ఈ సభకు డాక్టరు పాలకోడేటి సుబ్రహ్మణ్యమూర్తిగారు అధ్యక్షత వహించిరి. ఇప్పనంట సుబ్బకృష్ణయ్యగారు జయంతి గంగన్నగారు కె. కళ్యాణస్వామిగారును సభలో యుపన్యసించిరి.

సబు ఇనిస్పెక్టరుపై జోడు విసరుట.

ముద్దాయికి శిక్ష

రాజమహేంద్రవరము రైల్వేపోలీసు సబుఇనిస్పెక్టరుగారగు శ్రీ కె. వి. భవరాజుగారిపై ఈ నెల 4 వ తేదీని జాయింటు మేజస్ట్రేటుకోర్టు ఆవరణలో ముద్దాయి నుట్టాసింగు అనువాడు జోడ్లవిసరనెడి విషయముపై విచారించి, ముద్దాయికి నిన్నటిదినమున రాజమహేంద్రవరము జాయింటు మేజస్ట్రేటుగారు వకసంవత్సరము కఠినశిక్షను విధించిరి.

బీదలకు సంతర్పణ

శ్రీ రామకృష్ణ పరమహంసవారి జన్మదినోత్సవముల సందర్భమున స్థానిక శ్రీరామకృష్ణసమితివారు 500 మంది బీదలకు మొన్న సంతర్పణ చేసిరి.

చిత్తూరు

గ్రామపునరుద్ధరణ ప్రచారము

(స్వకీయవిలేఖరి)

చిత్తూరు, మార్చి 14:—

శ్రీ వి. ఆర్. పార్థసారథి అయ్యంగార్, ఎం. ఎల్. ఏ. గారు మొన్నటి దినము చిత్తూరు తాలూకాలోని బొమ్మసముద్రము, తిమ్మెపల్లి, బెణ్ణంపల్లి, మోటూరు, పెంకటాపురము గ్రామములకువెళ్లి గ్రామోద్ధరణమునుగూర్చి ప్రచారము చేసిరి.

పుంగనూరులో జంతుబలినిషేధ ప్రచారము

నిన్నటిదినము చిత్తూరు జీవకారుణ్యసంఘాధ్యక్షులు శ్రీ పార్థసారథి అయ్యంగారున్ను, కార్యదర్శి శ్రీ ఇ. మోహనవేలుశెట్టిగారున్ను కలసి పుంగనూరుకు వెళ్లి యచ్చట 2 దినములుగ జరుగు గంగమ్మజాతరలో జంతుబలి నియ్యకూడదనియు, జంతుహింస పాపకరమనియును బోధించిరి.

వీరి యుపన్యాసములు చాలవరకు ఫలప్రదములు కావచ్చునని తెలియుచున్నది.

చెరుకుపల్లి

సోషలిస్టు తీర్మానములు

(స్వకీయవిలేఖరి)

చెరుకుపల్లి, మార్చి 14:—

రేపల్లెతాలూకా కాంగ్రెసు సోషలిస్టు సమావేశము వేమూరి పంకటరత్నంగారి అధ్యక్షక్రింద జరుపబడెను.

జరుగబోవు ఆంధ్రరాష్ట్ర సోషలిస్టు కాన్ఫరెన్సుకు పొటూరి పరంధామయ్య, చదలవాడ పిచ్చయ్యగార్లను ప్రతినిధులుగా ఎన్నుకొనబడిరి. కాంగ్రెస్సు సత్యాగ్రహమున రైతులకు సహాయం చేయవలెనని తీర్మానించిరి.

రేపల్లె మాజస్ట్రేటుగారి నిరంకుశచర్యమునుగురించి తెనాలి డిప్యూటీకలెక్టరుగారు వర్తమానకొనకుండా పుపేక్షవహించినందువల్ల వెంటనే పై అధికారులు, మంత్రివర్గమువారు కలుగజేసుకొని మేజస్ట్రేటుగారిపై తగుచర్య తీసుకొనవలసినదిగా తీర్మానించిరి.

కావూరు రైతుసంఘము

కావూరు రైతుసంఘమునకు తుమ్మల అప్పయ్యప్రసిడెంటుగాను, తుమ్మల వీరయ్యకార్యదర్శిగాను, చాగర్ల లక్ష్మీనారాయణ, చూన్లగడ్డ సత్యనారాయణ, తుమ్మల వెంకటరామయ్యగార్లు కార్యవర్గముగాను ఎన్నుకొనబడిరి.

గుడివాడ

శుద్ధిసంస్కారము

(స్వకీయవిలేఖరి)

గుడివాడ, మార్చి 13:—

ఆంధ్ర శుద్ధిసంఘమునకుపంపబడిన శ్రీ సుంద్రు వెంకయ్యగారు, కేపల్లెతాలూకా సాంపలదీవి, బాపట్లతాలూకా అన్నవరం, ఏలూరుతాలూకా నూల్లపూడి, నూజివీడుతాలూకా గోపవరం, పెద పాడుగూడెం, జెజవాడ గ్రామములలోని 11 క్రైస్తవకుటుంబములను 82 మంగ సభ్యులు ఆర్యసమాజపద్ధతుల ననుసరించి సంస్కరించి తిరిగి హిందూమతములోనికి జేర్చిరి. ఇప్పటికి యీ సంఘ యాజమాన్యమున 839 కుటుంబములలోని 2593 మంది క్రైస్తవులు సంస్కరింపబడిరి.

కీ॥ శే॥ శ్రీరాములు నాయుడుగారు

గుడివాడ మ్యునిసిపాలిటీ మేనేజరుగానుండి, చాలకాలముగ క్షయవ్యాధిబాధితులైయున్న శ్రీయల్. శ్రీరాములునాయుడుగారు బందరులో మరణించిరి. వీరుతమ సత్ప్రవర్తనముచేతను, సరళస్వభావముచేతను ఎల్లర గౌరవమును జూరగొనిరి. వీరు మ్యునిసిపాలిటీకి గావించిన సేవను గుర్తించుటకుగాను మొన్నటిదినము మ్యునిసిపల్ సంఘ అవసరసభ సమావేశపరుపబడెను. ఆనాడు నాయుడుగారి గౌరవార్థము మ్యునిసిపలుకార్యాలయము మూసివేయబడెను.

నెల్లూరు

పోలీసు పంచాయతులు

(స్వకీయవిలేఖరి)

నెల్లూరు, మార్చి 13.—

నెల్లూరు వర్తకమిట్టలో పోలీసుపంచాయతులు ఈ మొన్న జరిగినవి. పోలీసు స్పెక్టరు సంగతి రన్నింగు లైసు, స్త్రీలు వారము మూటలోనుచ్చి ముందు తెచ్చుట, వేయుట వేయుట, జిల్లాఅధికారులు పరుగెత్తుట యిట్టివి పలువిధ ములైన పోటీలు జరిగెను. ఉత్తీర్ణులైనవారికి బహుమతి పంపిణీలు వారి భార్య బహుమతుల పంచిరి. వచ్చినవారి కందరికి అల్పాహారవిందు చేసిరి

ఓ కాసా

మీకు యౌవనము, ఆరోగ్యము, బలము చేకూర్చును



మెదడునకు నూతన శక్తి కలిగించును
నరములకు పటుత్వము కలిగించును
ఊపిరితిత్తులకు శక్తి దార్ఢ్యముల నొసగును
హృదయమునకు బలము కలిగించును
లివరుకు నూతన శక్తి నొసగును
కడుపును బాగుచేయును
మూత్రకోశమును క్రమపరచును
వ్రేగులకు శక్తి దార్ఢ్యముల నొసగును

నేడే ఒకాసాను సేవించుట ప్రారంభించుడు
పెద్ద కమిష్టులందరివద్దనూ దొరకును లేదా
ఒకాసా కంపెనీ, బెర్లిన్ (ఇండియా) లిమిటెడ్.
4/153, బ్రాడ్వే, మద్రాసు.

ఎప్పుడు అడగండి
"గోల్డన్ స్టార్", మిగడ గడ్డపాలు

Distributors:— శ్రీ పాన నరసింహం బ్రదర్సు.

ఫెడరేషనుకు సంస్థానములవారి విముఖత

జాంసాహెబు ఉపన్యాసమువై వ్యాఖ్య

చిన్న సంస్థానములవారికి ఇండియా ప్రభుత్వ ప్రకటనలేఖ

(ప్రత్యేకవిలేఖిని)

న్యూఢిల్లీ, మార్చి 14:—

నేడు ఉదయము పరిషత్ప్రముఖులు సభలో నవనీగారు జాంసాహెబుగా సంగి యుండిన ఉపన్యాసమువలన ఫెడరేషనులో చేరినచో తమ స్థితి చాల అధ్వాన్నమగునని సంస్థానాధిపతులు భయపడుచున్నట్లు స్పష్టమగు చున్నదని రాష్ట్రీయులలో పెద్దలగు మహాశయులు తలచుచున్నారు. ఇదివర కెప్పుడును ప్రకటింపని భయమును నేడు జాంసాహెబుగారు ప్రకటించిరి. ఇన్‌స్ట్రుమెంటు ఆఫ్ ఎసెషను విషయమై ఇండియా ప్రభుత్వమువారు రెండ్రాయవారములను సాగించదలచియుండి, పిబ్రవరిలో వారికి పంపబడియుండిన ఇన్‌స్ట్రుమెంటు ఆఫ్ ఎసెషను మసౌదా ప్రభుత్వమువారి తుది నిర్ణయమును, ప్రతిలఘు చున్నదనియు రాజప్రతినిధి పుష్పవ్యాసమును కర్థ అర్థైనట్లు చెప్పబడుచున్నది. 'ఇష్టమైన అంగీకరింపుడు, లేదా వదలివేయుడు' అని రాజప్రతినిధి చెప్పినమాటల యర్థమని తలంపబడుచున్నది

ఇది యిట్లుండ, నేడు జాంసాహెబు గావించిన పురవ్యాఖ్యానములో, సంస్థానాధిపతులు ఫెడరేషనుపై అభిమానము కలిగియున్నారని నూనిచుమాట ఒక్కటైనను లేదు. కనుక సంస్థానము ఆయా సంస్థానాధిపతుల యిష్టమునను సరించి యుండవలెననియు, సంస్థానాధిపతుల అధికారము త్రుంచివేయుటకు యేమియు చేరరాదనియు చెలంపవలెనని యు, సంస్థానముల స్వాతంత్ర్యము, సార్వభౌకారమునకు లోపము రానివ్వవలెననియు జాంసాహెబుగారు చెప్పినదాని సారాంశము. తమ సంస్థానములలో రాజ్యాంగసంస్కరణలు ప్రజిపెట్టు సంకల్పము గాని, బ్రిటిషు ఇండియాలో ఫెడరేషనునందు చేరుదుమన్న సంకల్పము గాని ఈమాటలలో కనబడుటలేదు. రాజకీయములలో పాల్గొనుచున్నారు ఈ ఉపన్యాసమునకు మంచిముగా అర్థములు తెచ్చుచున్నారు. 1931 క్రిందటి సంవత్సరము ఫెడరేషనులోనికి చేరుటకు ఇండియా సంస్థానములలోనికి ప్రవేశపెట్టబడెనో తెలుపవలసినదని ఇండియా ప్రభుత్వమువారు సంస్థానములవారికి ప్రకటనలేఖలు పంపి రని తెలియుచున్నది. నిన్న రాజప్రతినిధి గావించిన ఉపన్యాసమువలన నేర్పడిన స్థితిగూర్చి విచారించి తమ కోర్కెలను తెలుపుటకు చిన్నసంస్థానములవారు దీర్ఘమగు చర్చలు జరుపుచున్నారు. (రిం)

పత్రికా సంపాదకుని హత్య

ఢిల్లీ, మార్చి 14:—

[illegible] ఢిల్లీ, వాహదపు అను ఉర్దు దినపత్రిక, అలామను అను ద్వైవార పత్రికల సంపాదకుడు, యజమాని నేడు 12 గంటలకు [illegible] గావింపబడెను.

యిద్దరో యిద్దరుగు తెలియనివారు అతని ఇంటికి వచ్చి [illegible] పారిపోయిరి. పోలీసు [illegible] మైసూరులో

మైసూరులకు 20 మైళ్ళదూరమునందున్న చామరాజనగరమందు తీవ్రమగు దొమ్మిజరిగెను. అందు ఒక ముసల్మానీయుడు చనిపోయి, 13 గురు గాయపడినరని తెలుపబడెను. అధికారులేమియు తెలుపలేదు. [illegible] అచటికి పంపబడిరి, అల్లరి అణచివేయబడెను.

జాన్సిలో 6 గురు గాయపడిరి

జాన్సి, మార్చి 14:—

[illegible] ఒకరిని మతదైవమ్యపు కొట్లాట [illegible] గాయపడిరి. [illegible] కొట్లాట ప్రారంభమయ్యెను. జబల్పూరు నుండి [illegible] సంపబడిరి. [illegible] జరుపబడెను.

[illegible] (బెంగాలు) [illegible] పోలీసు దళముతోను, [illegible] నిన్న [illegible] ఆయుధాలు కొట్లాటలో [illegible]

అమృతసరులో నిరోధింపబడుట

అమృతసరు, మార్చి 14:

[illegible] ప్రాంతములందు ఒక ముహమ్మదీయుడు [illegible] నిషేధింపబడెను. [illegible] పట్టణము [illegible] పట్టణములో [illegible] జరుగలేదు. (అ. ప్రె.)

సం॥ రా॥ బడ్జెటు

విమర్శలకు ప్రధాని ప్రత్యుత్తరము

లక్నో, మార్చి 11:—

సం॥ రా॥ ఫెడరేషన్ శేషం బడ్జెటు పరిచర్చ జరిగెను. కాన్పూరు నుండి విచ్చేసిన డా॥ ఇ. రాఘవేంద్రరావుగారు [illegible] గ్యాలరీనుండి కార్యక్రమము [illegible] వీక్షించుచుండిరి. నేడు ఆయన ప్రధానిని, ప్రతిపక్షనేత వాయకులను కలిసికొని మాట్లాడెను.

వాల్‌ఫర్డ్‌గారి విమర్శ

బడ్జెటు స్థితిగతులను సరిగా తెలుపకపోయినదనియు, ప్రభుత్వమువారు జనసామాన్యమున కేమియు చేయకపోయిరనియు హెచ్. ఎల్. వాల్‌ఫర్డ్‌గారు చెప్పిరి. మోటారు పెన్సును, పెట్రోలు, ఎంప్లాయిమెంటు పన్నులను ఆయన తీవ్రముగా విమర్శించెను. దేశక్షేమమునకు గాక కాంగ్రెసు ప్రచారమునకు గాను ప్రభుత్వమువారు హెచ్చు పన్నులు విధించి ద్రవ్యము సమకూర్చుకొనుచుండిరని ఆయన చెప్పెను.

దివాలాయగు స్థితి

ప్రభుత్వము దివాలాయగు స్థితికి వచ్చుచుండెననియు, పైపూతలు పూసి స్థితిగతులు బాగుగా నున్నట్లు ప్రభుత్వమువారు చెప్పుచుండిరనియు సర్ ముహమ్మద్ యూనస్‌గారు చెప్పిరి.

తలబరువు పరిపాలనను తొలగింపుడు

నిన్నజాతుల క్షేమమునకు, పశితుల క్షేమమునకు ఈ బడ్జెటు చేసినందుకు కాంగ్రెసు సభ్యులను లక్ష్మీకాంతరావు బాజ్‌పాయిగారు ప్రధానిని అభినందించెను. తలబరువు పరిపాలనమును తొలగించవలెననియు, కొన్ని ఉద్యోగములను రద్దు చేయవలెననియు ఆయన కోరెను.

స్త్రీ విద్యకు ద్రవ్యము చాలదు

స్త్రీ విద్యకును, ముఖ్యముగా ముహమ్మదీయ స్త్రీల విద్యకును ప్రభుత్వమువారు తగినంత ద్రవ్యము యివ్వకపోయిరని బేగమ్ షాహనవాజ్‌గారు చెప్పెను.

రాబోవు సంవత్సరమున లోటు

చిన్న ఉద్యోగస్థుల జీతములు హెచ్చింపబడినందుకు ఘటూరీనవాడు ప్రభుత్వమువారి నభినందించెను. మద్యపాననిషేధము ప్రవేశపెట్టుట వలనను, నీటితీరువలు తగ్గించుట వలనను ముందుసంవత్సరము చాల లోటుకనపడునని ఆయన చెప్పెను.

ప్రధాని ప్రత్యుత్తరము

సూపర్ ఆక్సిలియరీ పోస్టులను తీర్చుటకు ఏర్పడబడిన కమిటీ సంస్థానమును పరిగణించినచో కొంతవరనిట్లు దుడిపిన ప్రభుత్వమువారు రాష్ట్రీయ ప్రభుత్వమువారు కొత్తగా ద్రవ్యము కలుగు దైవికముగా లభించినదగాని తలియగలదని చర్చకు ప్రత్యుత్తరమొసంగుచు ప్రధాని చెప్పెను. తాగు, శిక్షలు బాల తగ్గించెనని ఆయన చెప్పెను. జీతములను తగ్గించుటయనై ప్రస్తావించుచు పెద్దఉద్యోగీయుల జీతములను తాము తగ్గింప వీలులేదని ఆయన చెప్పెను. ఐనను ఈ విషయమును వదలిపెట్టక అధికారులకు తెలుపుచుండిరని ఆయన చెప్పెను. 1938-39 సం॥ లోటుగావలసియుండి, దానిని మిగులుగా తాను చేసెనని ఆయన చెప్పెను. మరియు ఋణములు తీర్చి తాను పెట్టుబడులలో ధనము విరివిగా గలిగెనని చెప్పెను.

మద్యపాననిషేధము విషయమై ప్రస్తావించుచు మద్యపానము కావలెనా వద్దా యను విషయమును సభవారు నిర్ణయింపవలెనని ప్రధాని చెప్పెను. కావలసినచో దానికి కావలసిన ద్రవ్యమును చూడవలెను. వైద్యము, ఆరోగ్యశాఖలకు సప్లిమెంటరీ గ్రాంట్లను కోరనుండెను. గ్రామములను సక్రమైన విధానమున సంపన్నమైనవిధానము చేయుటకు సభవారు తనకు తోడ్పడవలెనని కోరుచు ప్రధాని ముగించెను. (అ. ప్రె.)

మతతగవులు

కొట్లాటలు హత్యలు అరెస్టులు

లక్నో మధేసహాబా ఆందోళన

లక్నో, మార్చి 14:—

మధేసహాబా ఆందోళన ననుసరించి నేడు 48 అరెస్టులు జరిగెను. ఆందోళన ప్రారంభమయి నేటికి 21 దినములయినవి.

ప్రధాని పండిత పంతుగారు నేడు ముస్లిమ్ లీగు సభ్యులతో దీనిని గూర్చి సంప్రదించిరి. ముహమ్మదీయులలో సున్నీలు, షియాలకు మధేసహాబా వీధులలో నడుచుటను గూర్చి వివాదపడుచున్నారు. నిషేధాజ్ఞను ఉల్లంఘించినవారు 500 మంది యిప్పటికి అరెస్టయియున్నారు. (అ. ప్రె.)

మైసూరు ప్రభుత్వ ఔదార్యము

క్షమాపణకోరిన పటేళ్లకు ఉద్యోగములు సంగుట

బెంగుళూరు, మార్చి 15:—

[illegible] తాలూకాయందు నల్గురు గ్రామాధ్యక్షులు (పటేళ్లు) 1938 ఏప్రిలులో రాజకీయములందు పాల్గొనినందున ఉద్యోగముల నుండి తొలగింపబడిరి. వారిలను క్షమాపణ కోరి, పశ్చాత్తాపము చెందినందున, దివాను సర్ మిర్జా ఇస్మాయిల్‌గారిని చూడవలెను, వారు క్షమింపబడిరి. తిరిగి వారి ఉద్యోగములు వారికి కొసంగబడెను. (అ. ప్రె.)

సం. రా. కౌన్సిలు:

సర్ల ఉత్సవమును నిషేధించుట

అలిఘర్ జిల్లా మాజిస్ట్రేటుచర్య విమర్శించబడుట

లక్నో, మార్చి 14:—

"అలిఘర్ జిల్లా మేజిస్ట్రేటుగారి సర్ల ఉత్సవమును నిషేధింపలేదు. పేరు పిలిచినట్లుకంటె ఒక అంగుళము తక్కువగానుండెను. పెద్దవీధినుండ పేరును తీసుకొని జెళ్లవలెను లేదా పేరు పరిమాణము తగ్గింపవలెను అని జిల్లామేజిస్ట్రేటుకోరెను. కాని సర్లు తీసికొనివెళ్లువారికి నేదియునిష్టము లేకపోయెను. అని నేడు సం॥ రా॥ కౌన్సిలులో న్యాయశాఖామంత్రి డా॥ కె. ఎన్. కాట్జూగారు పెర్వానీగారి ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు చెప్పిరి. ఇందువిషయమై ఒక అడ్జోర్నమెంటుప్రతిపాదనకు నిన్న కోరీసీవ్వబడెను.

అలిఘర్ మహమ్మదీయులు రాజప్రతినిధికి గవర్నరుకు, ప్రధానికి, లేబరువారుకు, రెవిన్యూ మంత్రికి పంపినరింతులు అబద్ధములతో హడుకొనియుండెనను కారణమున జిల్లా మేజిస్ట్రేటువారి నాపివేసెనని ప్రభుత్వమునకు తెలియవచ్చెననియు, ఇందువిషయమై తాము పూర్తివివరములు కనుగొనుచుండిరనియు ఆయన చెప్పెను. ఎవరికైనను యిబ్బందులు కలుగుచో వారు ప్రభుత్వమువారికి చెప్పకొనవచ్చునని ఈ ఫందర్భమున మాత్రము పూర్తిగా సంగతులు తెలియనిది జిల్లా మేజిస్ట్రేటు చేసినది తప్పో ఒప్పో చెప్పలేము లేదని ఆయన చెప్పెనా.

దేశాభివృద్ధికై కొత్తఖర్చులు

రోడ్లకు 4½ లక్షలు, నీటి సప్లయి ప్రాజెక్టులకు 4½ లక్షలు, మద్యనిషేధప్రచారమునకు 46 వేలు ఆయుర్వేద, యునాని వైద్యాభివృద్ధికి 52 వేలు, పాశ్చాత్య వైద్యములో నారితేరినవారు గ్రామములో నుండి వైద్యవృత్తి నవలంబించుటకు 90 వేలు, విద్యాశాఖకు 1 లక్ష 31 వేలు, ఖర్చు చేయబడును. ప్రైమరీ పాఠశాలలో వార్ధా స్కీము ప్రవేశపెట్టు ప్రయత్నమింకను పూర్తికాలేదనియు, ప్రభుత్వమువారికి యెక్కువఖర్చు లేకుండ ఉపాధ్యాయులను తయారుచేయవచ్చునని యు ఆయన చెప్పెను. 100 విద్యామందిరముల ఖర్చుకుగాను ద్రవ్యమొసంగబడుచుండెను. ఈ సంవత్సరము 1 లక్ష 79 వేలు యివ్వబడెను. బిటిష్ గరు చక్కెర ఫాక్టరీకి 12 వేలాసంగబడెను.

బెరారుకు రెవెన్యూలో న్యాయమగుభాగము ఖర్చుపెట్టబడెనని ఆయన చెప్పెను. పరిపాలనా ఖర్చులు విపరీతముగా నుధిడెననియు, వీనిని తగ్గించుటకు ఇండియామంత్రి తోడ్పడవలెననియు ఆయన చెప్పెను. రాష్ట్రమునకు ఆదాయ వసతులు గూడ చాల తక్కువగా నుండెననియు, ప్రజాభిప్రాయమును గమనించి పెద్ద ఉద్యోగీయుల జీతములను తగ్గించి పరిపాలనాఖర్చులు తగ్గింపవలెననియు లేనిచో ఈ దుర్భరస్థితి అంతము చేయుటకు తామే బలవత్తరమైన సాధనమును అవలంబింపవలసివచ్చుననియు ఆయన చెప్పెను. (అ. ప్రె.)

భూమితనఖా బ్యాంకులు

తాలూకా కొక్కటి చొప్పున నేర్పరుచు సంకల్పము

గా॥ లాతేగారి వాగ్దానము

బొంబాయి, మార్చి 13:—

10 రోజులు శెలవులయిన తరువాత బడ్జెటును చర్చించుటకు బొంబాయి ఎసెంబ్లీ నేడు సమావేశమయ్యెను.

పరపతిసంఘముల విషయమై ప్రభుత్వమువారి పాలసీని చర్చించుటకు సభ్యులు కోత తీర్మానములను ప్రతిపాదించిరి. సభలో ప్రభుత్వసభ్యులును, ప్రతిపక్షవర్గ సభ్యులును బహు కొద్దిగా నుండిరి. ఇంత ముఖ్యవిషయము చర్చింపబడుచుండగా ప్రతిపక్షవర్గసభ్యులు 12 మంది మాత్రమే యుండుట విచారకరమని జమ్నాదాసు మెహతాగారు చెప్పగా, ప్రభుత్వపక్షమున గూడ చాల తక్కువమందియే యుండిరని ప్రతిపక్షవర్గమువారు చెప్పిరి.

ఫడక్‌గారి కోతతీర్మానము

రాష్ట్రములో యెక్కడ భూమితనఖా బ్యాంకులను స్థాపింపవలసిన ఆవశ్యకతను ఫడకుగారు స్పష్టపరిచిరి.

ప్రభుత్వమువారి ప్రత్యుత్తరము

భూమితనఖాబ్యాంకులను స్థాపించు విషయమున ప్రభుత్వమువారు సానుభూతి కలిగియుండిరనియు, ప్రతి తాలూకాలో ఒక భూమి తనఖాబ్యాంకు కుండుటకు తగు కక్షితమైనను కొన్ని యిబ్బందులవలన నట్లుచేయ వీలులేక పోయెననియు గా॥ లాతేగారు చెప్పిరి. 10 బ్యాంకులను స్థాపించిన వెనుక వ్యవసాయదారులు ఋణములతో మునిగియుండుటచేత ఈ బ్యాంకులవలన బాధపడజాలక పోయిరని స్పష్టమయ్యెనని ఆయన చెప్పెను. సెక్యూరిటీ సరియైనది లేకపోవుటచేత ఋణములకై చాలమంది పెట్టిన దరఖాస్తులు నిరాకరింపబడవలసి వచ్చెను. ఈ కారణముచే గత పంచవర్షము రుణములకై ప్రత్యేకింపబడిన సొమ్మును ఉపయోగింపలేదు. స్థితిగతులనుబట్టి ముందుగా నుండినట్లు ప్రతి తాలూకాలోను భూమి తనఖాబ్యాంకు కేర్పరుపబడునని ఆయన చెప్పెను.

మంత్రి వాగ్దానము చేసెను గనుక కోత తీర్మానము ఉపసంహరించుకొనబడెను. (అ. ప్రె.)

రాజనసభ్యులయెడల ఉద్యోగులవైఖరి

పంజాబుప్రభుత్వమువారి ప్రకటన

లాహోరు, మార్చి 14:—

పంజాబుప్రభుత్వమువారు డిపార్టుమెంటుల అధికారులందరికి ప్రకటనలేఖ లనంపుచు ప్రభుత్వోద్యోగులు శాసనసభ్యులయెడల మర్యాదగా ప్రవర్తింపవలెననియు, వారికి సహాయముచేసి, సహాయముపొందవలెననియు చెప్పుచున్నారు. అధికారులవైఖరి శాసనసభ్యులకు కష్టము కలిగించునని గా నుండగూడదు. ఉద్యోగులు అమర్యాదగా ప్రవర్తించుచో ఉద్యోగులకు అగౌరవమును, ప్రభుత్వమువారికి చిక్కు కలుగును.

శాసనసభ్యులు పార్టీలకు చెందినవారైనను అధికారులకు వారు సాయముచేయగలిగియుందురని పంపబడుచున్నారు. ఇట్టి సందర్భములో వారి సహాయమును అధికారులు నిరాకరింపరాదు.

ఇట్టి లేఖయే కొంతకాలముక్రిందట అధికారులకు పంపబడియుండెను. (అ. ప్రె.)

విమానటపా

వారానికి ఐదుసారులు ఏర్పాటు

వేసంగిసర్వీసుమార్పులు

కరాచి, మార్చి 14:—

లండనునుండి ఝూరోపునుండి ఇండియాకు మొదటితరగతి టపా వారానికి మూడురోజులు వచ్చును. ఇపుడు విదురోజులు వచ్చుచున్నది. ఇంపీరియలు ఎయిరువేసువారు సర్వీసువిధానము వేసంగిమార్పులు ఏప్రిలు 22 వ తేదీనుండి చేయనున్నారు. అప్పటికార్యక్రమమునుబట్టి వారానికి మూడురోజులలోనే విమానంటపా కరాచి చేరును.

నేటి విమానములు ప్రతి శని, సోమ, మంగళ వారములందు సాయంకాలం కరాచిలో పడమర నుండి వచ్చి చేరుచుండును. నేలపైకిని విమానములు కరాచిలో శనివారం, సోమవారం మధ్యాహ్నమందు దిగుచుండును. బుధవ సర్వీసు మంగళవారం వచ్చును.

తూర్పునుండి పడమరకుపోవు విమానములు కరాచిలో ఆది, సోమ, బుధ, గురు, శుక్రవారములందు ఉదయం బయలుదేరుచుండును. నేల విమానాలు గురువారం, ఆదివారంపోవుచుండును,

ఈ మార్పుకు తగిన ఏర్పాటులు ఏప్రిలు 14 నుండి పదిరోజులు జరుగును.

విమానాలు ఇంగ్లాండునుండి కరాచికి ఎగిలే కాలం గూడ తగ్గించబడును. నీటివిమానాలకు ఒకరోజు తగ్గించబడును. అవి మూడు రోజులలో ప్రయాణం పూర్తిచేయును. నేల విమానాలుగూడ అరదినం త్వరగా రాగలవు. విమానాలు రాత్రి మకాం కరాచిలో గాక, జోడ్పూరులో చేయుచుండును.

డచ్చివారి కె. ఎల్. ఎం. వారి వేసంగి కార్యక్రమం ఏప్రిలు 18 వ తేదీనుండి ప్రారంభమగును. వారి తూర్పు విమానములు మంగళ, గురు, శనివారములందు ఆమ్స్టరుడంలో బయలుదేరి కరాచిలో గురు, శని, సోమవారములందు సాయంకాలం 4 గం॥ చేరుచుండును. 2 రోజుల 6 గంటలలోగా ప్రయాణం ముగించును. తిరుగు ప్రయాణము కరాచిలో శుక్ర, ఆది, మంగళవారములందు ఉదయం ప్రారంభమగును. (అ. ప్రె.)

నాగపూరు ఎంప్రెస్‌మిల్లులో సమ్మె

నాగపూరు, మార్చి 15:—

నాగపూరు టెక్స్‌టైలుయూనియను ఆదేశం ప్రకారం ఎంప్రెస్‌మిల్లుపనివారు కర్మాగారమున నుండియే పనిజేయుట మానివేసిరి. మరొక మిల్లు పనివారుమాత్రముయూనియను ఆదేశమునకువ్యతిరేకముగా పనిజేయుచున్నారు. మిల్లుఅధికారులు యూనియను అంగీకరించి పని వారి యొక్క యిబ్బందులు తొలగించేవరకు సమ్మె సాగింపబడునని యూనియను అధికారులనుచున్నారు. ఈసమ్మెలో సుమారు 9000 మంది పనివారు పాల్గొనియున్నారు. మిల్లు అధికారులతో యూనియనుఅధికారులు సంధిమరతులు సరాసరిగా మాట్లాడవలెననుభావముతో కార్మికోద్యోగి మధ్యవర్తిత్వమునకు యూనియను ఒప్పుకొనలేదు. సమ్మెదార్లు నేటిమధ్యాహ్నము మధ్యరాష్ట్రపు అసెంబ్లీవద్దకువెళ్లి తమ కోర్కెలను తెలుపుకొనదలచియున్నట్లు తెలియుచున్నది. (అ. ప్రె.)

శ్రీ విమలేందుబోసుగారి నృత్యప్రదర్శనము

ఆగ్రా, మార్చి 15:—

ప్రాచ్యదేశముల నృత్యమున ఖ్యాతి గన్న శ్రీవిమలేందు బోసుగారు ఉత్తరదేశమున పర్యటనము జేయుచూ ఆగ్రాకు వచ్చి యిక్కడి కళాశాలలో నిన్న 14 వ తేదీని నృత్యప్రదర్శన మొసగిరి. నృత్యముజేయుటలో ఆయన పైపుణ్యమును అధిగమింపకపోవలను విద్యార్థులు ప్రొఫెసర్లు ప్రభుత్వోద్యోగులు ప్రముఖులు చాలా మెచ్చుకొనిరి. శ్రీవిమలేందు బోసుగారు యిక్కడి నుండి లక్నోకు వెళ్లెనట. (ఇ. వి.)

నరేంద్రమండలిలో రాజప్రతినిధి ఉపన్యాసం

మాంచెస్టరుగార్డియను వ్యాఖ్య

సంస్థానాధిపతులకు హితవు

లండన్, మార్చి 14 :—

నరేంద్రమండలిలో రాజప్రతినిధి గావించిన ఉపన్యాసమును విమర్శించుచు మాంచెస్టరుగార్డియనపత్రిక యిట్లు వ్రాయుచున్నది:—

తమ ముద్దని తామే చూచుకొనవలసిన రాజప్రతినిధి మర్యాదగా మాటాడెను. బ్రిటిషుప్రభుత్వమువారు తమ బాధ్యతలను వదలుకొందురని గాని, సైనికులు సూటిగా ఒత్తిడిచేయుదురని గాని ఆయన సూచింపలేదు. రాజప్రతినిధి నిష్పక్షపాతములను, సరళములను నను సూచనలు చేసెను. రాజప్రతినిధిచేయు సూచనలు సాధారణముగా అంగీకరింపబడుచుండును. సంస్థానములలో అసంతోషమును తొలగించుటకు సంస్థానాధిపతులు కేవలము బ్రిటిషుప్రభుత్వమువారి సేనాబలములపై నాధారపడుటవలన లాభములేదు. సంస్థానాధిపతి నిరంకుశుడుగాన అది ప్రజలకు మేలుచేయ నిరంకుశత్వముగా నుండవలెను. వారు తమ సంస్థానములలోనుండి తమఖర్చుకు విపరీతముగా పుచ్చుకొనునిచో ప్రజలకు లాభముచేసినవా రనరుదు. దేశమును తమ స్వంతఆస్తివలె వారు పరిపాలింపరాదు. ఇట్లుచెప్పవలసినదగును. ఇటీవల రాజకోటలో జరిగిన విషయములను సంస్థానాధిపతులు గమనించి మౌర్యరికతతో నుండవలెను.

(రూటర్)

మైసూరు సంస్థానం

స్టేటుకాంగ్రెసువారి రాజీనామాలు

మైసూరు, మార్చి 14:—

స్టేటు కాంగ్రెసు సభ్యులలో రెజిస్లేటివు కౌన్సిలులో సభ్యులుగా వున్నవారు ఆరుగురున్నారు. ప్రజెంటేటివు అసెంబ్లీలో సభ్యులుగా వున్నవారు ముప్పదిమందిన్నీ రాజీనామాలనిచ్చారు. వీరి రాజీనామాలను దొరతనంవారు ఆమోదించారు.



ఆసామ్ కాంగ్రెసు ప్రభుత్వ బడ్జెటు

విమర్శలకు ప్రధాని ప్రత్యుత్తరము

షిలాంగు, మార్చి 14 —

ఆసామ్ అసెంబ్లీ బడ్జెటుసమావేశము నేడు సమాప్తమయ్యెను. చర్చ చాల వేడి సాగుచుండెను. చర్చలో పాల్గొనిన 17 మందిలో ప్రభుత్వ ప్రతిపక్షనాయకుడు సాదుల్లాగారుగూడ కలరు.

క్రొత్తఋణము చేయవలదనియు, ప్రావిడెంటుఫండు మున్నగు ఆదాయములనుండి ఖర్చుకు ద్రవ్యము పొందవలెననియు సాదుల్లాగారు సలహానిచ్చిరి. పెట్రోలు, కిరసనాయిలు పన్నులు కేంద్రప్రభుత్వమువారికి పోవుచుండ వానిలో కొంతభాగము తమకు వచ్చునట్లు చేయుప్రయత్నము లేకపోవుట శోచనీయ మని ఆయన చెప్పెను.

ఆర్థికసభ్యుని ప్రత్యుత్తరము

క్రొత్తపన్నులు బీదలకు నష్టము కల్గుగజేయవని ఆర్థికసభ్యుడు ప్రత్యుత్తరమొసగుచు చెప్పెను. ప్రభుత్వమువారికి మతపక్షపాతము లేదనియు, మహమ్మదీయవిద్యకు తామ పుష్కలముగా ధనమిచ్చుటచేత తమ నిష్పక్షపాత బుద్ధి వెల్లడియయ్యెననియు ఆయన చెప్పెను. రాష్ట్రీయులకు అడ్వొకేటుజనరలుండుటవసరమని ఆయన చెప్పెను. (అ. ప్రె.)

ఈ 36 స్థానాలకు మే నెల 6 వ తేదీని ఫుల్బీ యెన్నికలు జరుగుతాయి. స్టేటు కాంగ్రెసువారు 2 మంది కౌన్సిలులోను 100 మంది అసెంబ్లీలోను సభ్యులుగా వున్నారు.

సత్యాగ్రహి

హామిల్టను బిల్డింగు సత్యాగ్రహం సందర్భంలో యీవాళ మైసూరులో యిద్దరిని అరెస్టుచేశారు వారికి జుల్మానాచేశారు. వారు జుర్మానా చెల్లించనందున జైలులో వుంచారు. (అ. ప్రె)

ఇండియాకు ప్రత్యేక విదేశాంగ విధానం

ఇంగ్లండుతో, తోడు దూకే పద్ధతి కూడదు

సైన్యం భారతీయమయం చెయ్యాలి

కాంగ్రెసు కోత ప్రతిపాదనకు విజయం

విమానదళాభివృద్ధి పౌరసైన్యం ఏర్పాట్లకు ప్రభుత్వ అననుకూల్యం

క్రొత్తఢిల్లీ, మార్చి 15:—

ఇండియా ప్రభుత్వంవారి దేశరక్షణ సద్ధతిని అభిశంసించటానికి కాంగ్రెసు పార్టీవారు తీసుకునివచ్చిన కోతప్రతిపాదన ఇవ్వాళ భారత శాసనసభలో 56-43 వోట్లతో నెగ్గింది. కోత ప్రతిపాదకులు సత్యమూర్తిగారు.

ఇండియాకు సొంత విదేశాంగ విధానం లేదు

"విదేశాలపట్ల ఇంగ్లండు ఎట్టి వైఖరిని అవలంబిస్తే అట్టి వైఖరిని ఇండియా ప్రభుత్వంవారు గూడా అవలంబిస్తున్నారుగాని ఇండియా యొక్క అవసరాలనుబట్టి దాని యొక్క విదేశాంగవిధానం నిర్ణీతం అవటంలేదు. ఆసియా ఖండంలో ఉన్న దేశాలవల్ల ఇండియాకు ఎటువంటి ఉపద్రవమూ కలుగదు. విదేశాలపట్ల ఇండియా ఎట్టివైఖరి అవలంబించాలనే విషయమై భారతీయప్రముఖుల సలహాలు తీసుకోటం లేదు

విమానబలం చాలా వృద్ధిచెయ్యాలి

నేటికాలంలో ఏదేశంయొక్క రక్షణకైనా మంచి విమానదళాలు అవసరం. ఇండియాలో విమానదళాలు చాలా తక్కువగా ఉన్నయి వీటి సంఖ్యను వృద్ధిచెయ్యటానికి వెంటనే పూనుకోవాలి.

విమానదళాలు సంపూర్ణంగా భారతీయమయం చెయ్యవచ్చు

విమానబలం అభివృద్ధి చేసుకోటానికి ఇంగ్లండుకూడా ఇటీవలనే ప్రారంభంచేసింది. కాబట్టి విమానదళాలవిషయంలో భారతీయులకూ ఆంగ్లేయులకూ ఉన్న అనుభవం ఒకటే. ఆంగ్లేయుల కెక్కువ అనుభవమున్నదనటానికి వీలులేదు, కాబట్టి ఇండియాసైన్యంయొక్క విమానదళాలను హెచ్చించి వాటిలో ఆంగ్లేయులెవ్వరూ లేకుండా సంపూర్ణంగా భారతీయమయం చెయ్యటానికి ఎట్టి అడ్డూ తెలుపటానికి వీలులేదు. నావికదళాల విషయంలోనూ భూమిసైన్యం విషయంలోనూ చెప్తున్న సాకు చెప్పటానికి అవకాశం లేదు.

సామ్రాజ్యావసరాలకే ఇంత సైనికవ్యయం

ఇంగ్లండుయొక్క శత్రువులు ఇండియానుగూడా శత్రువులనే సామ్రాజ్య రక్షణపద్ధతిని అనుసరించేనిమిత్తం! ఇండియాసైన్యంయొక్క వ్యయం ఇంత హెచ్చుగా చెయ్యవలసి వస్తున్నది. ఇటువంటిపద్ధతిని మానివేసి ఇండియాయొక్క రక్షణావసరాలనుబట్టి దాని విదేశాంగవిధానం నిర్ణయించబడ్డయితే ఏటా 25 కోట్లు చాలు. ఇండియాకు ఇతరదేశాలను జయించాలనిగాని బలవంతంగా అనుకూలమైన వర్తకపుసరకులు సంపాదించుకోవాలనిగాని ఆశలుచేపుగాని యెట్టి యుద్ధాలలోను ప్రసక్తి లేకుండా తటస్థంగా ఉంటుంది. కాబట్టి యెక్కువ సైనిక వ్యయం కేవలం అనవసరం.

సరిహద్దు వ్యయం మానివెయ్యాలి

సరిహద్దుకొండజాతులపైన దాడులకు నిరంతరం ఖర్చు పెడుతున్నారు. ఆ కొండజాతులతో సమాధానపడి ఆ ఖర్చు తగ్గించుకుంటే సైనికవ్యయము తగ్గుతుంది.

పౌర సైన్యము

సైన్యాన్ని భారతీయమయము చేస్తే ఆంగ్ల సైనికుని జీతమున్న భారతీయ సైనికుని జీతము కొన్ని రెట్లు తక్కువగనుక సైనికవ్యయము తగ్గుతుంది. సైన్యాని కుపబలముగా పౌరులకు సైనికశిక్షణ ఇచ్చి పౌరసైన్యము తయారుచేసి యుంచితే, యుద్ధసమయాన అక్కరకు వస్తుంది. సైనికులవలె వీరికి ఎల్లప్పుడూ అనగా యుద్ధము లేనప్పుడుకూడా జీతాలియ్యనక్కర లేదు. పౌరసైన్యము ఉంటే అసలు సైన్యములోని భూ సైనికదళాలను తగ్గించవచ్చు మిగిలిన భూ సైనికదళాలకు మంచి ఆయుధపరికరాలిచ్చి వాటి బలము ద్విగుణీకృతము చేస్తే చాలు. పౌరసైన్యము మూలముగా సైనికవ్యయము తగ్గుతుంది.

లోగుట్టు

సైన్యములో భారతీయ సైనికాధికారుల సంఖ్య హెచ్చిస్తే, సైన్యములోని ఆంగ్ల సైనికులుగూడా వీరి అధికారానికి లోబడవలసి వస్తుందే అనే వీరులాటవల్లనే భారతీయ సైనికాధికారుల సంఖ్యను హెచ్చించటానికి ప్రభుత్వమువారికి మనస్సు ఒప్పటంలేదు. ఇది చాలా పొరబాటుబావం. దైవానికి విరుద్ధం. ఎందుకంటే లోకానికంతా అధినాయకుడుగా వుండడానికి ఆంగ్లేయుని భగవంతుడు సృష్టిచెయ్యలేదు.

రాష్ట్రప్రభుత్వాల ధర్మం

రాష్ట్రాలలో శాంతిసెలకొల్పటంకోసం ఆంగ్లసైనికులను రాష్ట్రప్రభుత్వాలు పిలిపించరాదు. దేశంయొక్క అంతశ్శాంతిని రక్షించడానికి ఆంగ్లసైనికులు ఇండియాసైన్యంలో వుండటం అవసరమనే వాదాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు పోల్లు చెయ్యాలి అని సత్యమూర్తిగారు కోతను ప్రతిపాదిస్తూ కోతమూలంగా తమ పార్టీవారు చేసే సూచనలనూ అభిశంసించే అంశాలనూ అనుక్రమణికగా వివరించారు.

ఆంధ్రసభ్యుని ప్రాతికూల్యం

ఆంగ సభ్యులైన శ్రీ. ఈ జేమ్సుగారు కోతప్రతిపాదనకు తీవ్రమైనఅసమ్మతిని ఈవిధంగా సూచించారు:—

"జెకోస్లేవేకియా స్వాతంత్ర్యాన్ని ఇంగ్లండు యెందుకు రక్షించలేదు? ఈపని యెందుకు చెయ్యలేదు? ఆ అన్యాయాన్ని యెందుకు సవరించలేదు? అని సత్యమూర్తిగారు ప్రశ్నలు వెయ్యటం ఇంగ్లండే ప్రపంచతారకం అనే భావంతోనే కదా? జగద్రక్షత్వం ఇంగ్లండుయొక్క భారమా యేమిటని యిప్పుడు గద్దించటంలో అర్థమేమి?

ఇంగ్లండుయొక్క విదేశాంగవిధానం, ఎన్ని పోకడలైనా పోయిరుండవచ్చును గాని యూరోపులోనూ ప్రపంచంలోనూ ఇంగ్లండుయొక్క ప్రశిష్ట ప్రతిష్ఠితంగా వున్నదిగాని యేమాత్రమూ తగ్గలేదు.

యుద్ధసమయాలలో ఇండియా తటస్థంగా వుండగలుగటం కల్ల. దేశంలో పౌరసైన్యం యేర్పాటుచెయ్యడానికి ప్రభుత్వంవారు యేర్పాటు చెయ్యవలసిందే. సైనికవ్యయం ప్రస్తుతం హెచ్చుగావున్నదనేవాదం నేనొప్పుకోను. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల ఆదాయమొత్తంలో ఇండియాయొక్క సైనికవ్యయం నూటికి 28 వంతులు మాత్రమే. సైనికవ్యయంమీద అనధికార ప్రముఖుల కెట్టి అధికారమూ లేదన్నమాట వాస్తవం కాని ఫెడరల్ మంత్రివర్గం యేర్పడితే, ఫెడరల్ మంత్రులకు ప్రస్తుత భారతశాసనసభకున్న అధికారంకన్న సైనిక వ్యయ పరిశీలన విషయములో ఎక్కువ అధికారము తప్పకుండా ఉంటుంది. రాష్ట్రప్రభుత్వాలు అంతశ్శాంతి రక్షణకు సైన్యాన్ని ఉపయోగించరాదని సత్యమూర్తిగారు చెప్పిన సలహాతో నేను ఏకీభవించను. కాంగ్రెసు ప్రభుత్వాలు వచ్చిన తర్వాత రాష్ట్రాలలో పరిస్థితులు మునుపటికంటె వారలేదు. కాబట్టి సైన్యము అవశ్యకమే."

సైనికవ్యవహారాలలో అనధికారప్రముఖుల కెక్కువ జోస్తి అధికారమూ ఉండాలని తెలుపుతున్న కోరికకు మా పార్టీవారు మద్దతు.

ముస్లిము లీగు సభ్యుని ఆనుకూల్యము

ముస్లిములీగు పార్టీతరపున యామీనుఖానుగారు కోతప్రతిపాదన కానుకూల్యము తెలుపుతూ సరిహద్దు కొండజాతులమీద దాడులవల్ల చేకానికి ఎట్టి ప్రయోజనమూ చేకూర లేదన్నారు. ప్రజానుకూలముగా వర్తించాలని సంస్థానాలకిచ్చిన సలహాను వైస్రాయిగారు బ్రిటిషు ఇండియాలో అనుసరిస్తే ఎంతో బాగా ఉంటుందన్నారు.

దేశరక్షణకు ఎట్టి ఏర్పాటు చెయ్యలేదు

ఇతరచోట్ల యుద్ధం ఏర్పడటంవల్ల ఆంగ్లేయులీదేశంనుండిని అక్కడికివెళ్లి దూకవలసిన అవసరం ఏర్పడితే ఇండియారక్షణ ఎట్లాగు? ఇటువంటి ఇబ్బందికి తగిన ఏర్పాటు చెయ్యకపోవటం ప్రభుత్వంవారి దేశరక్షణపద్ధతిలో చాలా గొప్ప లోటు.

రాష్ట్రాలకు సైన్యం అవసరమని ముస్లింలీగు అభిప్రాయం

రాష్ట్రాలలో శాంతిసెలకొల్పడానికి సైన్యాన్ని పిలిపించరాదనే సలహానుమాత్రం మా పార్టీవారొప్పుకోరు. మా సంయుక్తరాష్ట్రాంతరకుతీసుకుంటే మతసంఘాలమధ్య సంఘర్షణ లిదివరకు కన్న ఇప్పుడు చాలా ఎక్కువయినయి. శాంతి సెలకొల్పడానికి రాష్ట్రప్రభుత్వాలకు సొంత సైన్యంలేనపుడు ఇండియా ప్రభుత్వంవారి సైన్యాన్ని ఉపయోగించకపోతే ఎట్లాగు? అని యామీనుఖానుగారి ప్రశ్న.

ఇండియాసైన్యం ఇంగ్లండుకోసమే

ఇండియాసైన్యం ఇండియాను రక్షించడానికి కాదనీ, ఇంగ్లండు తన అవసరాలకోసం ఉపయోగించుకునే నిమిత్తమేననీ రామనారాయణగారు ఆరోపణచేస్తూ, భారతీయులను నిరాయుధులను చేసినపద్ధతిని మార్చుకుని సైన్యాని కుపబలంగా పౌరసైన్యాన్ని ఏర్పరచటం ఏ విధాన చూసినా కర్తవ్యమని హెచ్చరించారు. ఇండియాలో కొన్ని ప్రాంతాలవారు సైన్యానికి పనికి వచ్చే జాతులనీ, మిగతవారు పనికిరానివారనీ భేదం నిర్ణయించి సైన్యంలో చేర్చుకోకపోవటం, ప్రజలలో విభేదాలుపెట్టి కొట్లాటలు కల్పించి తమ పరిపాలనను సుస్థిరంచేసుకునేపద్ధతి యొక్క అనుసరణమే నన్నారు.

జర్మనీ ఇటలీలతో సైనికవ్యయంపోల్చుటం తప్పు

జపాను జర్మనీ ఇటలీలు ఇతరదేశాలు జయించాలనే ఉద్దేశ్యంతోను, ఇంగ్లండు తన సామ్రాజ్యాన్ని రక్షించుకోవాలనే ఉద్దేశ్యంతోను యెక్కువ సైనికవ్యయం చేస్తున్నయిగాని పరులపాలనను తొలగించుకోటం మాత్రమే తన కర్తవ్యమైన ఇండియాదేశం వాటితోపాటు సైనిక వ్యయం చెయ్యటం యెందుకు అని బెనర్జీగారు సహేతుకమైన ప్రశ్నవేశారు.

ఆంగ్లో ఇండియనుసభ్యుని అనుకూల్యము

"ఇంగ్లండు యొక్క అవసరాలనుబట్టి గాకుండా ఇండియా తన సొంత విదేశాంగ విధానము నిర్ణయించుకోటం అవసరమే. అట్టి స్వాతంత్ర్యము లేకపోవటంవల్ల చెడుఫలితములు కనబడుతూనే ఉన్నయి. యుద్ధసన్నద్ధమైన ఏ దేశమైనా ఇండియాను దీవగొట్టగలదు. ఇండియా రక్షణ ఏర్పాట్లంతా బలహీనంగా ఉన్నయి. ఇండియా డబ్బుతో ఆంగ్లేయులకు సైనికశిక్షణ ఇప్పించటానికీ, ఇండియాను వారితో నింపటానికీ పెద్ద జీతాలు కల్పించటానికీ ప్రయత్నాలు జరుపుతున్న శ్రద్ధలో కొంతభాగం దేశరక్షణ ఏర్పాట్లు చెయ్యటానికి వినియోగించటం మంచిది.

సైన్యానికి తగినవారు తగనివారనే భేదము కూడదు

"కొన్నిప్రాంతాలవారు సైన్యంలో చేర్చుకోటానికి తగినవారు, మిగతప్రాంతాలవారు అర్హులు కారనే విభేదం కొలగించటం అవసరం" అని ఆంగ్లో ఇండియను సభ్యులైన గిడ్నీగారు కోతకు అనుకూలంగా మాట్లాడారు. ఇండియా సైన్యంలోనుండి ఆంగ్ల సైనికులను సైనికాధికారులనూ వెంటనే తొలగించటంమాత్రం సంభవం కాదన్నారు.

భారతీయమయం చెయ్యటంబోకాపట్యం

మంగళకేసంగారి ఆరోపణ ఇది:—

"ఇండియా సైన్యములో సైనికులూ సైనికాధికారులూ అందరూ భారతీయులయ్యేటట్లు చెయ్యటానికి క్రమచర్య తీసుకుంటున్నామని చెపుతున్నమాటను ఆచరణలో పెట్టటంలేదు. ఆచరణలో పెట్టినా దానిని వెంటనే వ్యర్థంచేస్తున్నారు. భారతీయులను సైనికాధికారులుగా తయారు చెయ్యటానికి శిక్షణ ఇచ్చేనిమిత్తం సైనిక కళాశాలను ఏర్పరిచి ప్రతి ఏడూ కొందరిని చేర్చుకుంటున్నామన్నారు. సైన్యంలో భారతీయ సైనికాధికారుల సంఖ్య హెచ్చించటంకోసమే ఈ కళాశాలను స్థాపించినది. కాని ఈ ప్రయోజనం నెరవేరిందని చెప్పటానికి వీలులేదు."

కోతప్రతిపాదనకు ముస్లింలీగుసభ్యులైన నౌమెను గారు సమ్మతిస్తూ సైనికవ్యయం తగ్గాలనే వాదానికీ, సైన్యాన్ని రాష్ట్రప్రభుత్వాలు పనికి గించరాదనే వాదానికీ, మాత్రం ప్రాతికూల్యం తెలియపరిచారు. సరిహద్దు కొండజాతులట్ల అనుసరిస్తున్న విధానానికీ, సైనికవ్యవహారాలలో అనధికారప్రముఖులకు జోక్యం ఇయ్యనందుకూ, సైన్యానికి పనికివచ్చేవారు పనికిరానివారు అని స్థిరంగా ఒక విభాగం చేసినందుకూ, కాంగ్రెసు సభ్యులతోకలిసి అసమ్మతి తెలిపారు.

కేవలం అస్వతంత్రమైన ఇండియా విదేశాంగవిధానం

జోషీగారు చాలా ముఖ్యమైన ఉపన్యాసం చేశారు. వారు నొక్కిచెప్పిన విషయాలు రెండు.

ఇండియా తనసొంత అవసరాలనుబట్టి విదేశాలపట్ల తన వైఖరిని నిర్ణయించుకోటానికి ఏమాత్రమూ వీలులేదు. ఇంగ్లండు యొక్క శత్రువు ఇండియా యొక్క శత్రువుకూడా అవుతున్నాడు ఇంగ్లండు మిత్రులు మాత్రం ఇండియా మిత్రులు కావటంలేదు ఇంగ్లండుకు నిత్రమయిన దేశాలు భారతీయులపట్ల నిర్లక్ష్యంతో ప్రవర్తిస్తున్నయి. ఇంతకన్న శోచనీయమైన పరిస్థితి ఇంకొకటియుండదు.

జనరక్షణకు ఎట్టి సదుపాయాలు లేవు

నేటికాలంలో యుద్ధం సైన్యాల మధ్య మాత్రమేకాదు. బాంబులువేసి జనసామాన్యాన్ని చంపటం ప్రత్యక్షంగా చూస్తున్నాము. ఇండియాలో వారి రక్షణకు చేసినదేమి?

కేవలం సామ్రాజ్య రక్షణకే

ఇండియాదేశం తమ సామ్రాజ్యంలో నుండి జారిపోకుండా ఇంకొకరిచేతిలో పడకుండా సరిహద్దులను రక్షించటానికి కొంతవరకు అవసరమో అంతవరకుప్రభుత్వంవారు జాగ్రత్తతీసుకుంటారు. భారతీయజనం చావకుండా ఎట్టి జాగ్రత్తలూ తీసుకోటంలేదు. కాబట్టి ఇంగ్లండు యొక్క ప్రయోజనాన్నిబట్టి అనగా సామ్రాజ్య రక్షణావసరాలనుబట్టి ఇండియాయొక్క విదేశాంగవిధానం నిశ్చితమవుతున్నది అనేమాట నిశ్చయం.

పౌరసైన్యం ఏర్పాటు చెయ్యటంవల్ల ఖర్చు తగ్గుతుంది. అసలుసైన్యంలో భారతీయులకిస్తున్న జీతమే, ఆంగ్లేయులకుగూడా ఇయ్యటంవల్ల ఖర్చుతగ్గుతుంది. ఆంగ్లసైనికునికి భారతీయసైనికునికన్న ఎక్కువజీతం అవసరమనేటట్లయితే ఆ ఎక్కువను ఇంగ్లండుభరించటం యుక్తం.

"భారతీయమయం చెయ్యనిఅంతరంగిక కారణం"

ఇండియామీద తనపట్టువీడకుండా రక్షించడానికి ఇండియాలో ఇంగ్లండు ఏర్పాటుచేసిన సైన్యాన్ని సంపూర్ణంగా భారతీయమయం చెయ్యాలంటే అందుకొప్పుకోనంటుదని అబ్దుల్ క్యూంగారు అపహాస్యంచేస్తూ సైన్యంలో అందరూ భారతీయులయ్యేటట్లు చెయ్యడానికి, తగినంతమంది భారతీయులుదొరకకపోవడమే కారణమని చెప్పటం తప్పు సాకు అనీ భారతీయులకు అవమానకరమనీ ఒప్పి చెప్పారు. సైన్యంలో తమవంతు తగ్గుతుందేమోనని ఆంగ్లో ఇండియనులు భయపడనక్కరలేదనీ, ఆంగ్లశబ్దం విసర్జించి ఇండియనులుగా (భారతీయులుగా) ప్రవర్తించేటట్లయితే సైన్యంలో అందరూ ఆంగ్లోఇండియనులనుతే ఏనా తమకు ఫరవాలేదనీ చాటారు.

సరిహద్దువిధానం-ప్రభుత్వ సమర్థనం

సరిహద్దు కొండజాతులు సరిహద్దు రాష్ట్రవాసులమీద దాడిజరపటంవల్ల, దేశంలో భాగమైన సరిహద్దురాష్ట్రంయొక్క రక్షణకోసమూ, తమ సరిహద్దు గీటులోనున్న కొండజాతులు సరిహద్దుగీటుకు అవతల ఉన్న ఆప్ఘనిస్థానానికి కుపద్రవకరంగా పరిణమించకుండా ఆప్ఘనిస్థానంతో చేసుకున్న ఒడంబడికను పాటించటంకోసమూ ఆ కొండజాతులపైన ఇండియా ప్రభుత్వంవారు దాడులు చేస్తున్నట్లు విదేశాంగ కార్యదర్శి మెట్కాఫ్‌గారు సమర్థించారు. అంతేకాని ఆకొండజాతుల ప్రదేశాలను జయించి వశపరుచుకునేవుద్దేశ్యం యెంతమాత్రమూ లేదన్నారు. ఏమీ పండని ఆకొండ ప్రదేశాలకేనా పోయి పోయి ఆశపడేది? అని అడిగారు.

"1930 లో మొహ్మందులు ఆఫ్రిడీలు అనే కొండజాతులవారిబృందం దులకలిగించారు. కగ్యూనికి కౌలుదున్నివది ఆజాతులవారే గాని ఇండియాప్రభుత్వం కాదు. ఇక వజీరుస్థానువిషయం. వజీరుస్థానంలోని కొండజాతులవారు 1919 తరువాత చాలా చెలరేగారు. అంతకుముందు వారు దాడిచేస్తే వారిని మదలించటం మాత్రమే పద్ధతిగాపెట్టుకున్నా 1919 తరువాత ఆజాతులను అణచడానికి తగిన స్థలాలలో సైనికులను వుంచవలసివచ్చింది. 1923 నుండి 1936 వరకు యిట్టి పద్ధతి మార్చువల్ల మంచిప్రయోజనం కలిగింది. 1936 లో వజీరుస్థానంలో ఇఫీఫకీరు మతంపేరిట అల్లరి లేవతీశాడు. ఆజాతులమతానికి ఇండియా ప్రభుత్వంవారు ప్రతికూలురుగారని చేసిన ప్రచారం ప్రయోజనకారి కాకపోవటంవల్ల యుద్ధచర్యలకు దిగవలసి వచ్చింది. ఈ చర్యలమూలంగా అనుకున్నంత ఫలితం కలుగలేదని ఒప్పుకుంటాను.

ఈ ప్రదేశాలను ఇండియా ప్రభుత్వంవారు తమ పరిపాలనక్రిందికి తీసుకు రారాదా, ఏ చేటాబోలేదంత డబ్బుపెట్టి దండయాత్రలు ఎందుకు సాగించటం అని కొందరడిగారు. కాని పరిపాలనక్రింద తీసుకురావటానికి ఆర్థికమైనట్టి అడ్డంకులున్నయి అని మెట్కాఫ్‌గారివాదం.

ఆప్ఘనిస్థానంపాటి లేదు

చిన్నదేశమైన ఆప్ఘనిస్థానానికి నూరు విమానాలున్నాయనీ, మనదేశంలో 120 విమానాలు మాత్రమే ఉన్నయి, మనదేశం ఎంత వైశాల్యం కలదో విచారించి శత్రువిమానదాడులను ఎదుర్కోటానికి విమానదళాలను హెచ్చించటానికుపయోగించాలనీ కోనాజ్జీగారి సలహా. మంచి విద్యావంతులను సైన్యానికి పనికిరాని జాతుల క్రింద కట్టిపేస్తుండటంవల్ల చాలానష్టం కలుగుతుందని హెచ్చరించారు. రాష్ట్రప్రభుత్వాలు సైన్యాన్ని ఉపయోగించక తప్పదని వీరి అభిప్రాయం.

సైన్యంలో మంచివారిని చేర్చుకోకపోవటంవల్ల నష్టం

తమను సైన్యంలో బ్రాహ్మణుడనేకారణంచేత చేర్చుకోలేదనీ అనంతరం గాంధిగారి సైన్యంలో చేరామనీ పాండేగారు చెపుతూ భగత్సింగునూ బెంగాలు డెటినియ్యులనూ సైన్యంలో చేర్చుకుని ఉంటే అద్భుతమైన సైనికాధికారులుగా తయారయ్యేవారని హెచ్చరించారు. సరిహద్దుకొండజాతులను శాంతపరిచేపనిని సరిహద్దు ప్రధానికి ఒప్పగించవలసిందన్నారు.

సైనికకార్యదర్శి సమాధానం

సైనికకార్యదర్శి ఆజిలివ్ గారి సమాధానం ఈ క్రిందివిధంగా ఉన్నది.

"ఇండియా జనసంఖ్య 36 కోట్లు. ఇంతమందికి యుద్ధరక్షణ సదుపాయం కల్పించటానికి చేతిలో ఉన్నడబ్బు చిన్నదేశమైన భాల్కన్‌స్టేట్సు తన సైనికవ్యయంక్రింద వెచ్చించే టంతలేదు.

ఈ దేశంలో మంచిసైన్యం అసంభవం డబ్బులేకపోవటంవల్ల ఈదేశానికి నేటికాలపు అవసరాలనుబట్టి సరిపొయ్యేభూమి సైన్యాన్నీ నావికదళాలనూ విమానదళాలనూ సృష్టించటం అసంభవం. నేటికాలపు నూతనాయుధాలను ఎదుర్కోనే సైన్యాన్ని సృష్టించటాని కవసరమైన డబ్బు ఇండియాకులేదు అని మనం ఒప్పుకోవలసిన విషయం. ఐతే యుద్ధసమయంలో మనకు కావలసినంత సైనికసహాయం బయటినుంచి రాగలదు.

పౌరసైన్యం నిష్ప్రయోజనం

పౌరులకు సైనికశిక్షణ ఇయ్యటానికి డబ్బు కావాలి. అసలు సైన్యానికే డబ్బు చాలనపుడు ఇంకుకు డబ్బెక్కడినుంచి వస్తుంది? అదిగాకుండా కొద్ది శిక్షణ ఇచ్చి తయారుచేసే పౌరసైన్యం నేటి కాలపు యుద్ధాలలో మరణించటానికి తప్ప ఎందుకూ పనికిరాదు, అని సైన్యాలో పనిసిగులు మనకు స్పష్టంచేస్తూనే ఉన్నయి.

సైనికశాఖవారు అనధికార ప్రముఖులకు అడిగిన వివరాలన్నీ తెలిపి ఎంతో సహకారం చెస్తున్నారు."

ప్రతిపాదన నెగ్గుట

కోత ప్రతిపాదన 56-43 వోట్లతో నెగ్గింది.

(అ. ప్రె)

* * * *

భారత శాసనసభలో ప్రశ్నోత్తరాలు.

మద్యనిషేధం సాగించడానికుద్యోగుల సాయం

బొంబాయిప్రభుత్వంకోరినదా?

క్రొత్తఢిల్లీ, మార్చి 15:—

మద్యనిషేధ విధానాన్ని బొంబాయి నగరంలో అమలు పరచటానికి ఇండియాప్రభుత్వంవారికష్టమ్ము ఉద్యోగులసహాయం బొంబాయి ప్రభుత్వం కోరిందా అని భారతశాసనసభలో వజేంద్ర నారాయణ చౌదరిగారడిగినప్రశ్నకు గ్రిగ్గుగారు బదులు చెపుతూ ఇంతవరకూ కోరలేదన్నారు.

సైన్యంలో 11 మంది భారతీయులు మేజరు పదవులలో ఉన్నారనీ గత పదిహేళ్లలో ఈపదవులకు 13 మంది భారతీయులు పొందారనీ అజిలివ్‌గారొక ప్రశ్నకు బదులు చెప్పారు.

స్టెర్లింగు నిలువలు

గ్రిగ్గుగా రొకప్రశ్నకు చెప్పినప్రత్యుత్తరము:—

1938 జనవరి 1 తేదీ వదకు రిజర్వుబ్యాంకు 184 లక్షల పౌనుల నిలువగ స్టెర్లింగులనుకొన్నది.

1939 మార్చి 3వ తేదీన చేసిన ప్రకటనబట్టి రిజర్వుబ్యాంకు ఇన్యూడిసార్టుమెంటువారిద్వారా నిలువలో నున్న స్టెర్లింగు సెక్యూరిటీల విలువ 1939 జనవరికంటేకన్న 1939 మార్చి 3వ తేదీకి కొంచెం హెచ్చినట్లు తేలుచున్నది.

(అ. ప్రె.)

సుభాషచంద్రబోసుగారి ఆరోగ్యము

డాక్టర్ల ప్రకటన

జ్వరముతగ్గలేదు పొడిదగ్గు వదలడములేదు

కలకత్తా, మార్చి 15:—

నేడుసాయంకాలము బోసుగారికి టెంపరేచరు 101.6 ఈవాళమధ్యాహ్నము బోసుగారికి చాలాఅస్థిమితత (రెస్టులెసు) కలిగింది. పొడిదగ్గు వదలడంలేదు. శరీరస్థితిలో గమనింపదగిన మార్పు లేదు. బోసుగారినిచూడడానికి యెవరినీ రానియ్యడములేదు.

మహాత్ముని తంతివార్త

బోసుగారి ఆరోగ్యాభివృద్ధిని తెలుపవలసిందని ఢిల్లీనుంచిమహాత్ముడు తంతివార్త నంపాడు.

బోసుగారిసోదరుడు సురేశబోసుగారిరాక

నవగరసంస్థానం మేనేజరుగావున్న బోసుగారిసోదరుడు సురేశబోసుగారు బోసుగారిని చూడడానికి యీవాళ వచ్చాడు.

(అ. ప్రె.)

బోసుగారికి రెండుతిత్తులలోను బ్రోంకికలు న్యుమోనియా యేర్పడుట

డా॥ సునీలబోసుగారి ప్రకటన

కలకత్తా, మార్చి 15:—

బోసుగారితోకూడా త్రిపురివెళ్లివచ్చి ఆయన వద్దనే జమదోబాలోవుంటున్న డా॥ సునీలబోసుగారు యీవాళరాత్రి జమదోబానుంచి కలకత్తా వచ్చారు.

"బోసుగారికి రెండుతిత్తులలోను బ్రోంకికలు న్యుమోనియ విస్తారంగా యేర్పడ్డది. ఈ వాళ సాయంకాలం టెంపరేచరు 1.1.6 టెంపరేచరు పగటివేళకంటే రాత్రివేళ హెచ్చుతూవుంటుంది. బోసుగారు త్రిపురీలో వున్నప్పుడు కలకత్తా డాక్టరు ఎస్. రాయిగారు ప్రతిరోజూ బోసుగారి రక్తనాళాలలో 75 సి. సి. గూకోసును ఇంజెక్టుచేసూవుండేవారు. దీనివల్ల రోగికి బలహీనతలగదు. ఇది బోసుగారికి బాగానే పనిచేసింది. బోసుగారు జమదోబాదువచ్చినతరువాత డాక్టరు ఆర్. బాసూగారు రోజువిడిచి రోజు గ్లూకోసును కాల్షియంనుకలిపి యింజక్టు చేస్తూవున్నారు. జమదోబా చాలా ఆరోగ్యకరమైన ప్రదేశము. అక్కడ బోసుగారికి విశ్రాంతి పూర్తిగా లభిస్తుంది. కాబట్టి త్వరలోనే ఆరోగ్యం కలుగుతుంది." అని సునీలబోసుగారు చెప్పారు.

త్రిపురీ తీర్మానాలనుగురించి ఆందోళన

"నిన్నరాత్రి బోసుగారికి నిద్రపట్టనేలేదు. కొంత అస్థిమితతకూడా కలిగింది. తలనొప్పికూడా వుంది. త్రిపురీకాంగ్రెసుమహాసభ తీర్మానాలనుగురించి బోసుగారికి మనసులో ఆందోళనంగా వుండడంవల్లనే రాత్రి అస్థిమితత కలుగుతోంది." అని యీవాళ మధ్యాహ్నం 2 గంటలకు జమదోబానుంచి బోసుగారిసోదరుడు సుధీరబోసుగారు టెలిఫోనులోచెప్పారు. జమదోబాలో సుధీరబోసుగారి యింటిలోనే సుభాషబోసుగారిప్పుడున్నారు.

(యు. ప్రె.)

నిన్నరాత్రి ఈవాళప్రొద్దున్న ఉన్నస్థితి

నిన్నరాత్రి 9 గంటలకు టెంపరేచరు 101.6 ఈవాళ ప్రొద్దున్నచాకా 101.6 డిగ్రీలే ఉంది గొంతుకను పసులగొట్టే పొడిదగ్గు తణికమైన వదలడంలేదు. రొమ్ముబిగుసుకుంది. అందువలనిన్నరాత్రి నిద్రపట్టలేదు. రెండుతిత్తులలో, న్యుమోనియా యేమీతగ్గలేదు. ఈవాళ ప్రొద్దున్న టెంపరేచరు 101.6 నాడిపడి ఒకనిముషానికి 102, శ్వాస 32. బోసుగారి ఆరోగ్యమును తెలియగోరి చాలామంది తంతివార్తలను పంపుతున్నారు.

ఈజిప్టు ప్రతినిధులకు స్వాగతం

ఈజిప్టు ప్రతినిధులు కలకత్తా వచ్చినపుడు వారికి ఘనమైనస్వాగతం యివ్వవలసిందని బోసుగారు కలకత్తా మేయరుకున్నూ బెంగాలు రాష్ట్రీయకాంగ్రెసు సంఘంవారికిన్నీ వ్రాశారు.

అని ఈవాళ వుదయం 11 గంటలకు డాక్టరు ప్రకటించారు.

(అ ప్రె.)

నేడుమధ్యాహ్నం మూడుగంటలకు వెలువడిన ప్రకటన

ఈవాళ (మార్చి 15) మధ్యాహ్నం 3 గంటలకు డా॥ సునీలబోసుగారు సుభాషబోసుగారిని మళ్ళీపరీక్షచేశారు. త్రిపురీలోవుండగానే అనగా యీనెల 10వతేదీ శుక్రవారంనాడు బోసుగారి కుడిచేవు వూసిరితిత్తిఅంత టాన్యూమోనియా విస్తారంగా వ్యాపించి అది యిప్పటికి దళపడిలోగాని, కొలతిలోగాని యేమీతగ్గలేదు ఎడమ తిత్తి అడుగుభాగంలోమాత్రమే న్యూమోనియా కలిగింది. అదికూడా యేమీ తగ్గలేదు. కాని దీనివల్ల దుష్ఫలితాలు అంతప్రమాదకరంగా కనపడటంలేదు.

ఇదివరకు నాడిపడి వక నిమిషానికి 140 వుండేది. ఇప్పుడు 120 వుంది. వక నిమిషానికి శ్వాస యిదివరకు త్రిపురీలో 40 వుండేది. యిప్పుడు 32 వుంది. ఈవాళమధ్యాహ్నం 3 గంటలకు టెంపరేచరు 101 6 వుంది. రాత్రి యింకా హెచ్చుతుంది" అని డా॥ సునీలబోసుగారు ప్రకటించారు.

(అ ప్రె)

హృదయదౌర్బల్యము కొద్దిగాతగ్గింది రక్తపుపోటు యిదివరకు చాలా తక్కువగావుండేది ఇప్పుడు కొంచెం హెచ్చింది.

వ్యాధివుద్రేకం త్వరగా తగ్గడంలేదు కాబట్టి ఆరోగ్యంకలగడానికింకా చాలాకాలంపటుతుంది అని ఈవాళ మధ్యాహ్నం 3 గంటలకు డాక్టరు సునీలబోసుగారు ప్రకటించారు.

(అ ప్రె

మౌలానా అబ్దులుకలాం అజదుగారి శరీరస్థితి

డాక్టర్ల ప్రకటన

నిన్నరాత్రి సరిగా నిద్రపట్టలేదు

అలహాబాదు, మార్చి 15 —

మౌలానా అబ్దులుకలాం అజదుగారు నిన్న అలహాబాదు రయిలు స్టేషనులో ట్రైయినులో నుంచి దిగి నడిచివస్తువుండగా అరటిపండు తొక్కమీదకాలుపడినందునకాలుజారిందిమౌలానాగారు క్రిందపడిపోయినారు. ఆయనను ఆనంద భవనమునకు తీసుకొనివచ్చారు. నిన్నరాత్రిసరిగా నిద్రపట్టలేదు. ఈవాళప్రొద్దున్న ఎక్సరేపరీక్ష జరిగింది ఎడమకాలులో రెండు ఎముకల కొసలు పొడిపొడిగా విరిగిపోయాయి. ఎడమ మోకాలు వాచింది. నిన్నరాత్రి బాగానేహెచ్చుగావుంది కాని యీవాళసాయంకాలంనాపునొప్పికొంతతగ్గాయి మౌలానాగారికి ఆరోగ్యం బాగానేవుంది కాని 5 రోజులదాకా లేచి తిరగడానికి వీలులేదు అని డాక్టర్లు బి. కే. ముఖర్జీ, జయరాజు, బెహారీలాలు, జె. యన్. కలేగార్లు యీవాళ సాయంకాలం ప్రకటించారు.

(యు. ప్రె)

గాంధిజీ ఆరోగ్యము

ధర్మవరం చందాదారుల కొకమనవి

మా ఆంధ్రదైనిక, సచిత్రవారపత్రిక వరి భారతి మాసపత్రికలను పైస్థలమున వారిస్వంత పూచీపై ప్రచురించుటకు మా అనంతపురం న్యూస్-వెండరుగారగు మిసర్స్: హెచ్. యస్. బ్రదర్సు వారినే మా న్యూస్ వెండరుగ 1-2-1939 నుండి నియమించినారనుని తెలియకోరెదము.

మేనేజరు.



ఆంధ్రపత్రిక

1939-వ సం॥ మార్చి నెల 16-వ తేది

గురువారము

దేశరక్షణ

భారతప్రభుత్వ మవలంబించుచున్న దేశరక్షణ విధానము నిన్న భారత శాసనసభయందు శ్రీ సత్యమూర్తి గారి కోత-ఉపపాదనమీద తీవ్రవిమర్శకు గురియయ్యెను. అన్నిపక్షములవారును యీ అభిశంసనమునం దేకమైరి. శ్రీ సత్యమూర్తిగా రడిగినటుల భారతప్రభుత్వము అనుసరించుచున్న రక్షణ విధాన మెట్టిది, యీ దేశరక్షణ కన్ని కోట్ల ఖర్చుయేల, అంతఖర్చుచేసినను సైన్యమునందు భారతీయుల నెక్కువ మందిని చేర్చుచుండిరా, సైనిక శిక్షణము నొసంగుచుండిరా యను ప్రశ్నలకు సంతృప్తికరమగు సమాధానము గాన్పించదు. ఏ టేటను భారతశాసనసభయందు బడ్జెటు సాధారణచర్చయందను, కోతప్రతిపాదనల సమయమునను సభ్యులు తమలోనున్న భావములను ప్రకటించుటయు, ప్రభుత్వపక్షమున సమాధానము జెప్పుటయు నగుచున్నది. అయినను ప్రభుత్వమువారు తా మవలంబించుచున్న విధానమున కెంతప్రాతికూల్య మున్నదో తెలుసుకొనిరాయన్న అదియు సందేహమే. వారెప్పటనుదామనుసరించుచున్న విధానమే యీ దేశమునకు మంచిదని తలంచెదరు. ఇంతఖర్చు రక్షణకై చేయకున్న, సైన్యమునందు బ్రిటిషుపటాలములన్ని లేకున్న, అన్నితరగతి భేదములు లేకున్న పటుత్వము లేక పోయెడిదనియు, బైటినుండి ఉపద్రవము లెక్కువయ్యెడి వనియు జెప్పెదరు. కాని భారతీయులు తమరక్షణ విధానమును దాము నిర్ణయించుకొనెదరన్న నొప్పుకొనరు.

సరిహద్దు రాష్ట్రమున ననుసరించుచున్న విధానమునుగూర్చి నగ్ ఆబెకీ వెట్ కాపుగారు సమర్థించుకొనజూచిరిగాని అది యే మాత్రమును తృప్తికరముగ లేదు. వజీర్ స్థానమునందును, ఆఫ్గనిస్థానము సరిహద్దులందును యిపు డనుసరించుచున్న విధానము తప్ప మరియొకటి యేదియు పటుతరముగ నుండదనియే వారి యుద్దేశము. కాని సరిహద్దురాష్ట్ర ప్రభుత్వమున కారక్షణము వదలరాదా, యింత ఖర్చు లేకుండ శాంతముగ నుండునటుల జూచెదరన్న అందుకొప్పుకొనరు. ఎంతకాలమిన్ని కోట్లు ఖర్చుచేయుచు నా సరిహద్దును కాపాడుట యని భారతీయులైన వారందరును విచారించెదరు. దౌర్జన్యముతో, బాంబులతో, ఫిరంగులతో గాకుండ శాంతమార్గములనా ప్రదేశములను భద్రము చేసుకొనవచ్చునని భారతీయులు నమ్మినపుడు ఆ విధముగ వదలివేయరాదా? ఆ ప్రాంతములు గల మహాత్మ్యమును పోగొట్టి దేశమును నాగరకము జేయుటకు ప్రయత్నములు జేయవచ్చును. మతకారణములచేత కలహము లేర్పడుచున్నను వానిని సర్దుటకు నాయకులు సిద్ధముగనున్నారు. భారతప్రభుత్వమువారీ విషయమున నాలోచింపవలసియుండును.

ఆగిల్వీగారు మామూలుగనే మన దేశమునకు రక్షణకై చేయు ఖర్చు చాల తక్కువయనియు, యితర దేశములీకాలపు పద్ధతులజేయు నాయుధ నిర్మాణమును భారతదేశము చేయలేదనియు, భారతదేశమును బ్రిటను కాకున్న మరియొక దేశ మేదైనను రక్షించవలసినదే యనియు పెద్దభయము పెట్టిరి. జర్మనీ యిపుడు బయలుదేరిన వైఖరిలో నిజముగా భయపడవలసినదే. కాని ఆయుధబలముతో దేశరక్షణము చేసుకొనుట కెంతైనను చాలని మాట నిజము. ఒకరిని మించి యొకరు ఆయుధనిర్మాణమును నూతన పద్ధతుల జేయుచునే యుందురు. పరదేశాక్రమణోద్దేశమున్నపుడు యెంతైనను జాలదు. వైనర్గికముగ దేశమున్న స్థితివిబట్టియు రక్షణమునకై వ్యయము నెక్కువచేయుచునే యుందురు. భారతదేశమున కన్యదేశాక్రమణ కాంక్షయు లేదు, అన్యదేశభయమును లేదు. ఉన్నను దానిని భారతదేశము సర్దుకొనుటకు సిద్ధముగనే యున్నది. దేశరక్షణ విధానము నింకొకదేశము తన ప్రమాణమునుబట్టి నిర్ణయింపవద్దని మాత్రము కోరుచున్నది. రక్షణ కెంత వ్యయము చేసినను ప్రజాప్రతినిధుల యిష్టప్రకారము జరుగవలెనని కోరుచున్నది. అటుల జేయనంతకాలమును యీవిమర్శలు తప్పవు. సర్ హెన్రి గిడ్నీగారు చెప్పినటుల యీ దేశమును బ్రిటిషుసైనికులకు శిక్షణనొసంగు స్థానముగ జేయక యీ దేశపు యువకులకే శిక్షణ నొసంగినయెడల యీదేశపు ప్రజలకు రక్షణ విధానమున విశ్వాసము కలుగగలదు.

ఎల్లకాలమునుబ్రిటను,బ్రిటిషుసైన్యము లేకపోయినయెడల భారతదేశమునకు రక్షణయుండదను భావము వ్యక్తమగుచున్నది గాని అందుమార్పు మేమియును గావించదు. ఇండియను సాంఘర్షను కమిటీవిషయమున నీప్రభుత్వము సంచరించిన విధమును క్రిదటిరోజు భారతశాసనసభలో అభిశంసింపబడినది. భారతదేశమున సైనికవిద్యను నేర్చుకొనుటకు యువకులు సిద్ధముగానున్నారా లేరా యను విచారణలో లేరను సమాధానమువచ్చునటుల కేయు విచారణసంఘములో భారతశాసనసభ్యులు పాల్గొనకపోయిరి. భారతీయుల కేవిధముగ సైనిక శిక్షణమున ప్రోత్సాహమీయవలెను నాలోచనయే కాన్పించదు. ఇందుకు ప్రత్యామ్నాయ మొక్కటియే గలదు. విశ్వవిద్యాలయ విద్యయందు సైనిక శిక్షణమునకు ప్రోత్సాహము నొసంగవలెను. మద్రాసు విశ్వవిద్యాలయమునందు శరీరపరిశ్రమవిద్యయందు పట్టమునిచ్చుటను గూర్చి యొక తీర్మాన ముపపాదించబడునని తెలియుచున్నది. అది యువకుల నాకర్షించునని యు, వారిలో సైనికోత్సాహమును గలుగజేయునని యు నమ్మెదము. అప్పుడు ప్రభుత్వమువారు తగినయువకులు లేరని చెప్పలేరు. బ్రాహ్మణాది భేదముచేత నిషేధము లుండజాలవు. రాష్ట్రప్రభుత్వములు పాఠశాలలందును కళాశాలలందును చదువుతో బాటు శరీరపరిశ్రమకు వ్యాయామమునకెక్కువ యవకాశముల గల్పించి ధైర్యసాహసములను విద్యార్థులలో గలుగజేయుట కనినధర్మమని యెంచి పని చేసినపుడు దేశీయరక్షణసైన్యము ఏర్పడ గలదు. భారత ప్రభుత్వమును యిపు డనుసరించుచున్న మార్గమును విడనాడి భారతీయుల నెక్కువమందిని సైన్యములో చేర్చుకొనకతప్పదు

భూమిసిస్తువిధానము

నిన్న మద్రాసు అసెంబ్లీలో అప్పారావుపిళ్లెగారి కోత ఉపపాదనమీద మద్రాసు ప్రభుత్వ మవలంబించుచున్న భూమిసిస్తు విధానమునుగూర్చి విమర్శలుచేయబడినవి. కొన్ని సూచనలును జేయబడినవి. రైతు నుద్ధరించుట కీప్రభుత్వము పూనియున్నదని ప్రతిపక్షమువారికి దెలిసియుండుటచేత విమర్శల కెక్కువ యవకాశము లేకపోయెను. రెవిన్యూమంత్రిగారు సమాధానము చెప్పినపిదప కోత ఉపపాదన ముపసంహరించుకొనబడెను.

ఎస్టేట్సులాండు విచారణసంఘ నివేదికను జదివినవారికి జమీందారైనను, యీనాంరైతైనను, రైత్వారీరైతైనను బాగుపడుట యెట్లు అనే యంశమే యీ ప్రభుత్వముయొక్క ప్రధానాశయముగ నుండెనని తెలియగలదు. జమీందారు రైతునుండి అక్రమముగ సిస్తు వసూలుచేయుచున్న పద్ధతిని, సిస్తు నెక్కువచేయు పద్ధతిని, సహింపజాలని ప్రభుత్వము రైత్వారీరైతుల విషయమున దామవలంబించుచున్న విధానమున నేమైన లోపమున్న యెడల సహించి యూరకొనునని తలంపరాదు. ఆ విషయముల నాలోచించుచున్నట్లును మార్పుబొంక్సునివేదికను పరిశీలించుచున్నట్లును రెవెన్యూమంత్రి తెలిపియుండిరి. ఆపరిశీలన పూర్తియై యెపుడు నూతనవిధాన మాచరణలోనికి వచ్చుననునదియే ప్రశ్న. త్వరలోనే అంతయును ముగింపబడునని మాత్రము ఆశించెదము.

భూమి సిస్తువిధానమున నెట్టిసంస్కరణము చేసినను ప్రభుత్వమునకు భూమిసిస్తే ప్రధానాదాయమూల మను నంశమును విమర్శకులు జ్ఞాపకముంచుకొనవలెను. ఏ సంస్కరణమార్గము నవలంబించినను ప్రభుత్వము ఆదాయము తక్కువగాకుండ చూచుకొనవలసియుండుననుటకు సందియములేదు. ప్రస్తుతమున్న పద్ధతిని తరగతివారీగా భూవిభజన చేయబడినను లోపములుగలవు. సిస్తుచెల్లించుటకు మాత్రమే ఆదాయము వచ్చేభూములే చాలవరకు గలవు. అదికూడ రాకపోయినను సిస్తు చెల్లింపక తప్పటలేదు. అందుచేతభూములనుబట్టి ఆదాయమునుబట్టి సిస్తు విధానమున మార్పు రావలసియుండును. కిస్తీలలోను మార్పు చేయవలెను. భూములమీద ఆదాయము రెండు మూడువేలు పైగా వచ్చేటప్పుడు దానిమీద ఇంకంటాక్సును విధించి కొద్దిపాటి ఆదాయము వచ్చేవారికి సిస్తుబాధ లేకుండ చేయవచ్చును.

భూమిసిస్తు విధానముతో బాటు వ్యవసాయాభివృద్ధియు, అమ్మకము ధరలును, మారకము రేటునుముఖ్యములైనవి. భూమి కొద్దిగా నుండుటయు, ఆదాయము కొలదిగవచ్చుటయు, పంటలు పండకపోవుటయు, ధరలు లేకపోవుటయు నన్నియు సిస్తువిధానమున మార్పు రావలెనను నాందోళనకు దోడైనవి. అందువలన నా విధానమున లోపములేదని చెప్పటలేదు. ఆలోపము ఆర్థిక మాంద్యముతో బైటపడినది. అది యెటుల తొలగగలదు- అనే విషయము నాలోచింపక యీ మార్పుచేసినను ప్రయోజనముండదు. రైతు నూతన వ్యవసాయపద్ధతుల నుపయోగించి యెక్కువపంట పండునటుల జేసుకొనుటకు ప్రభుత్వము దారి చూపించవలెను. జలాధారము లేని పంటలు యేవిధముగ వృద్ధిగాగలవో తెలుపవలెను. ధరలు లేనపుడు పంట ధాన్యమును నిలవయుంచి ధరయున్నపుడమ్ముకొనుటకు వీలుచేయవలెను. ఈ విషయముల సహకార సంఘములు తోడ్పడవచ్చును. గౌ॥ రెవిన్యూమంత్రిగారు తలపెట్టినటుల, వస్తురూపముననే యీ సిస్తును వసూలుచేయనారంభించిన గాని నిజముగా రైతు బాగుపడడు. అదియు పంటనుబట్టి యుండవలెను. పంట పండిన ధాన్యము నే వ్యవసాయమున పనిచేసినవారికి కొలుచునపుడు, ప్రభుత్వమువారు మాత్రమావిధముగనే సిస్తుక్రింద దానినే యెందుకు దీసుకొనరాదు? ఆ ధాన్యమును ప్రభుత్వమువారే సహకార సంఘముల ద్వారా అమ్మించవచ్చును. గ్రామపునర్నిర్మాణ మార్గములందు పంచాయతీ విధానమును స్థాపించి గ్రామప్రభుత్వమును నూత్న మార్గములనడుపవలెనని రెవిన్యూమంత్రిగారు సంకల్పించినందువలన, దానితోబాటు వస్తురూపమున సిస్తు చెల్లించు విధానము ప్రవేశపెట్టబడుననియు నమ్మెదము.

భూమిశిస్తుచట్టము తయారగుచున్నది

శిస్తుభారమును తేలికపరచుటకు మంత్రివర్గమువారి ప్రయత్నము

గౌ॥ ప్రకాశంపంతులుగారు ప్రభుత్వమువారి ప్రయత్నముల వెల్లడిచుట

అసెంబ్లీలో ల్యాండురెవిన్యూ డిమాండుపై చర్చ

మదరాసు, మార్చి 16:—

మదరాసుప్రభుత్వ రెవిన్యూమంత్రియగు గౌ॥ టి. ప్రకాశంపంతులుగారు నిన్నసాయంత్రము మదరాసు అసెంబ్లీలో, రెవిన్యూశాఖ గ్రాంటును సంబంధించినచర్చకు సమాధానమొసగుచు ప్రభుత్వమువారు భూమిశిస్తు విధానమును సంస్కరించుటకుగా నొకచట్టమును తయారుచేయుచున్నారనియు, అదిముగియవచ్చినదనియు, త్వరలోనే ప్రకటింపబడుననియు, భూమిశిస్తు భారమును సాధ్యమైనంత తేలికపరచుటకుగాను ఆ చట్టము సందేర్పాటు లొనర్పబడుననియును ప్రకటించిరి.

యధారీతిని నిన్నగూడ ప్రశ్నోత్తరములతో సభాకార్యక్రమము ప్రారంభమయ్యెను. తరువాత రెవిన్యూశాఖగ్రాంటు ప్రతివాదనపై చర్చ ప్రారంభమయ్యెను.

గౌ॥ టి. ప్రకాశంపంతులుగారు, (రెవిన్యూ మంత్రి) రు 2445600 ల నొసగవలెనని ప్రతిపాదించును, ప్రభుత్వమువారి రెవిన్యూవిధానమును గతవత్సరము వివరించియుంటిమనియు, భూమిశిస్తులను శాస్త్రీయమగు సిద్ధాంతములపై నుంచుటకుగాను ప్రభుత్వమువారొకచట్టమును తయారుచేయుచున్నామనియు, అది పూర్తిగావచ్చినదనియు, త్వరలోనే ప్రకటింపబడుననియు నుడివిరి. సభ్యులా విషయమేమైన సూచనల గావించుచో వినవలసుమనిరి.

సవరణ

డి॥ బి॥ అప్పారావుపిళ్లెగారు ప్రతిపాదన మొత్తమున రు 100 ల తగ్గింపవలెనని ప్రతిపాదించుచు ప్రభుత్వమువారవలంబించుచున్న భూమిశిస్తు విధానమును విమర్శించిరి. ఇప్పటికీ, భూమిశిస్తే ప్రధానాదాయంగా వున్నది. గత వత్సరం 904 లక్షల డిమాండు.అందులో ఇంచుమించు అంతా వసూలు చేయబడినదనియే చెప్పవచ్చును. 98.4 వంతులు వసూలయ్యెను. రాష్ట్రీయార్థిక జీవితంలో ఇంత ప్రధానమైన ఆదాయమైనటువంటిన్నీ ఈ పన్నును వసూలు చేయుటకు శాసనపూర్వకమగు అధికారమును పొందవలెనని చిరకాలముగా శాసనసభవారును, ప్రజలును ప్రభుత్వమువారును గోరుచున్నారు. భూమిశిస్తువిధానమును సిద్ధాంతములను నిర్వచించు చట్టమును ప్రవేశపెట్టు సమయమై ఆలోచించుచున్నామని మంత్రిగారు 1938 ఆగస్టులో దెలిపిరి. ఎనిమిదినెలలు గడచినను, మంత్రిగారింకను చట్టమును ప్రకటించలేదు. ప్రభుత్వమువారు భూమిశిస్తు రిమిషనులతో కాలయాపన మొనర్చుచున్నారే గాని, ఈ సమస్యను పరిష్కరించుటకు గట్టి ప్రయత్న మొనర్చియుండలేదు. ప్రభుత్వమువారు ల్యాండు రెవిన్యూరిపోర్టులో, సాగుయోగ్యమగు బంజరు భూములింకను 871 వేల యకరములున్నట్రమే గలవనిదెలిపి, ఇతరనివేదికలో 110 లక్షల యకరములుగలవని ఇరువురకు దెలుపబడెను. అంతమొత్తమింత తక్కువమొత్తమున కెటులతగ్గెనో దురూహ్యముగనున్నది. రెవిన్యూనివేదికలోని సంఖ్యలు తప్పయియుండవలెను. వానిని దరఖాస్తులైన భూమిలేని వ్యవసాయకుల కొసగుటకు ప్రభుత్వమువారొక నిశ్చితమగువిధానము నేర్పరుచుకొనవలెను. విద్యావంతులగు యువకులు వలసిపోయి వ్యవసాయవృత్తిని ప్రవేశించుటకు కాలనైజేషను స్కీములనుగూడ ప్రభుత్వమువారు ప్రోత్సహింపవలెను. ఈ సందర్భమున, కాలనైజేషను స్కీములవలన నిద్యావంతుల నిరుద్యోగసమస్య ఎంతవరకుతగ్గును నిద్యావంతులకు వ్యవసాయ మాకర్షకమాయను, విషయమునందు భిన్నాభిప్రాయములున్నను ఈ పద్ధతి పరీక్షించి చూడదగియున్నది. అని అప్పారురైగారు నుడివిరి.

అబ్దుల్ హమీద్ ఖాన్ గారు సవరణను బలపరచుచు, ప్రభుత్వమువారు భూమిపన్ను చట్టమునింకను ప్రవేశపెట్టనందుకు తీవ్రముగ నాక్షేపించిరి. జమీందారీ రైతుసమస్యయెడల మంత్రిగారు గన్పరచిన శ్రద్ధనే, రైతువారీ భూమిశిస్తు విధానమును సంస్కరించు విషయమునగూడ గన్పరచుట అవసరము. గత వత్సరమీవిషయమై చర్చవచ్చినపుడు ప్రధానమంత్రి ప్రసంగించుచు భూమిశిస్తువిధానము చాల క్లిష్టమైనదనియు, దానినిసవరించుటకు తమ కింకను అనుభవజ్ఞానము లేదనియు,కొంచెమువ్యవధిని వదలవలెననియు దెలిపిరి. ఇప్పటికీమంత్రివర్గమునకు తగినంత అనుభవజ్ఞానములభించెనని ఆశించుచుంటిమనియు, ఇంకను మరికొంతవ్యవధినిగోరక, త్వరలోనే చట్టమును ప్రవేశపెట్టెదరని నమ్ముచుంటిననియునుడివిరి. రైతువారీ రైతును నేటివలె నింతభారమసశిస్తునువిధించుట చాల అక్రమమని ఆక్షేపించిరి. ప్రభుత్వవారిపుడొసగుచున్న రెవిన్యూరిమిషనులవలన చిన్న రైతులకేవిధమగు లాభమునుగలగజాలదు. భూమిశిస్తును పర్మెంటుగా తగ్గించినచోగాని వారికి లాభముగలుగజాలదనిరి.

శ్రీ. వి. కృష్ణరావుగారు సవరణను బలపరచుచు, జమీందారీ సమస్యలను పరిష్కరించుటకు అడ్డుతగలని, "అనుభవరాహిత్యము" రైతువారీ భూమిపన్నువిధానమును సవరించువిషయమున నెటులఅడ్డుతగిలెనని ఆశ్చర్యమును గన్పరచిరి. నేడు రైతులస్థితి చాలక్లిష్టముగనున్నది. రిజర్వుబ్యాంకువారు రైతులకుఋణములనొసగరాదని నిరాకరించిరి. సహకారపరపతిసంఘములు విఫలమైనవి. రైతులకిపుడా సంఘములను ఋణములనొసగుటలేదు. రైతులు తిమబాకీలనెల్లించజాలక పోవుటకు కారణము పేదరికమును, శిస్తుభారమును కారణముగానిదు రుద్దేశముగాదు. ఇట్టిస్థితిలో ప్రభుత్వమువారేమైన సహాయమొనర్పవలెనని, భూమిశిస్తువిధానమును వెంటనే సంస్కరించుట అవసరము. రైతుయొక్క పేదరికమునకు, లోపభూయిష్ట మగు నీ భూమిశిస్తువిధానమే ముఖ్యకారణము, ప్రస్తుత శిస్తురేటు లున్నయింపబడినాటి ధరలకును నేటి ధరలకును చాల భేదము గలదు. అప్పటి ధరల ప్రకారము నిర్ణయింపబడిన శిస్తుల నిపుడిచ్చుకొనుమన్నచో, రైతుల కదిదుస్సాధ్యమగును. వ్యవసాయమునుగూడ లాభకరమగు నొక పరిశ్రమగ నొనర్పనియెడల వ్యవసాయ మభివృద్ధిపొందజాలదు. అని కృష్ణరావుగారు నుడివిరి డా॥ సామ్యుయేలుగారు ప్రసంగించుచు ప్రభుత్వమువారు తమ రైతువారీ భూమిశిస్తుల విధానమును సవరించుకొనకుండ, జమీందారీ విధానమును సంస్కరింపబూనుట నాక్షేపించిరి. శిస్తురిమిషనుల నొసగినంతమాత్రమున తమ బాధ్యత నెరవేర్చబడెనని భావింపరాదనియు, భూమిశిస్తువిధానమును సంస్కరించి శాస్త్రీయమగు పద్ధతి యందుంచనిది రైతులస్థితి ఏమాత్రము సభివృద్ధి పొందజాలదనిరి. రైతుస్థితి యభివృద్ధిపొందుచో ప్రజ లింకను చాల ఇతర పన్నుల చెల్లింపగల్గుదురు. వ్యవసాయక కూలీల స్థితిగూడ బాగుపడును. నేడు నెల 1-కి రు. 1000 వరకును నెలజీతములు గల ఉద్యోగులందరు డిక్రీ బాకీలనుండి మినహాయించుచున్నారు. అంతకు పైబడిన జీతములు గలవారికిగూడ పైమొత్తములో సగభాగము మాత్రమే జప్తు చేయబడవచ్చును. కాని వ్యవసాయకుల కేవిధమగు మినహాయింపును లేదు. చిన్నరైతులకు జీవనాధారమగు ఒకటి రెండు యకరముల భూమిని గూడ జప్తుచేసి వ్యవసాయకుని నిరాశ్రయు నొనర్పవచ్చును. ఇది అన్యాయము. రైతులకుగూడ కనీసము కొంతభూమిని జప్తునుండి మినహాయింపవలెను.

సామ్యుయేలుగారింకను ప్రసంగించును, విధ జనలవలన సట్టాలి విస్తీర్ణము చాల తగ్గిపోవున్నదని నుడువుచు, అటుల తగ్గిపోనుండ చేయుటకు ప్రభుత్వమువారు ప్రయత్నింపవలెనిరి. కోర్టుఆఫ్ వార్డులో అసిస్టెంటు సెక్రటరీపదవి అవసరమని దెలుపుచు దానిని తొలగింపవలెనని గోరిరి.

అక్రంఆలీగారు ప్రసంగించుచు, ఖాళీస్థలములను దరఖాస్తుమీద మంజూరుచేయుటలో కేవలము హరిజనులకే గాక, మతవిచక్షణ లేకుండ మహమ్మదీయ క్రైస్తవ మతస్థులలో నున్న పేదజనులకు గూడ మంజూరుచేయవలెనని గోరిరి.

హుస్సేన్ ఆలీగారు ప్రసంగించుచు, భూమిశిస్తుసంస్కరణచట్టము తయారగుచున్నదనియు, త్వరలోనే ప్రకటింపబడుననియు మంత్రిగారు దెలిపినందుకు కృతజ్ఞతను దెలిపిరి. భూమిశిస్తును విధించుటలో వ్యవసాయకులను మూడు తరగతులుగ రు 200 లకు తక్కువ ఆదాయము వచ్చువారు, రు 200-2000 ల ఆదాయము గలవారు, రు 2000 లు పై ఆదాయముగలవారు - అని విభజింపవలెననియు రు 200 లకు తక్కువ ఆదాయముగలవారిని పూర్తిగ శిస్తునుండి మినహాయింపవలెననియు నుడివిరి. మధ్యతరగతివారికి న్యాయమగు శిస్తురేటులు విధింపవలెననిరి. మూడవతరగతివారిపై వారి శక్తినిబట్టి, హెచ్చుశిస్తును విధింపవలెననిరి. విదేశములనుండి ఈదేశమునకు వచ్చు బియ్యపునిల్వయులపై ప్రభుత్వమువారు సుంకముల విధింపవలెనని సూచించుచు ఇంగువలన ప్రభుత్వాదాయము అధికమగుటయే గాక, పంటసరకులధరలు గూడ హెచ్చునని పల్కిరి.

శ్రీ కృష్ణవత్సలంనాయుడుగారు (ఉత్తరాంధ్రాంధ్రుడు) మెరకప్రాంతములలోగూడ పైరు లివత్సరము చెడిపోయెనని దెలుపుచు, మెరకప్రాంతములకు శిస్తురిమిషనుల నొసగలేదని ఆక్షేపించిరి. సుముఖిబిజనులస్థితిని మరుగుచేయు పద్ధతిని ఖండించి అసలే పన్నుల భారముచే క్రుంగిపోవుచున్న రైతులపై నీ రుసుముల భారము మరుగుగూడ విధించుట క్రూరమనిరి. ఉత్తరాంధ్రాంధ్రుడు జిల్లాలో చెరువులు మెట్టచేని నీరు సస్యములుగూడ తగ్గిపోయినపిదపగూడ మునుకటితీరులనే అమలు జరుపుటకును నిరసించుచ, భూమితీరులు తిరిగి సంస్కరింపవలెనని కోరిరి

బసీరు అహమ్మదుగారు ప్రసంగించుచు జమీందారీవిచారణసంఘ నివేదికానంతరము, జమీందారులలోకంటె రైతువారీ ప్రాంతములందు భూమిస్తురేటులను వెంటనే సంస్కరింపవలసిన యావశ్యకత మరింత యధికముగ నిరూపింపబడెననిరి. శిస్తు బాకీలకు వేలంవేయుటలో అధికారులు నిబంధనల పరిగ నడుచుకొనుట లేదని దెలుపుచు, వేలముల నిప్పటికంటె సక్రమముగ జరిపించుట కేర్పాటు లొనర్పవలెననిరి. శిస్తురిమిషనులను ఫసలీచివరివాయిదా కొసగుటకు మరు మెదటివాయిదా కొసగవలెనని కోరిరి. చివరివాయిదా కొసగుటవలన రైతుల కెక్కువ ఉపకరించుట లేదనిరి.

శ్రీ అబ్దుల్ రహమాన్ ఖాన్ గారు ల్యాండు రెవిన్యూవిధానమును విమర్శించుచు భూమి పరివర్తనము చేయుటలో ఒకసంఘమునకు వేరొక సంఘమునకు భేదము పాటించరాదని పల్కిరి హరిజనులకు భూము లివ్వవలసిన ఆవశ్యకతను స్తుతించుచు, పేదవారైన మహమ్మదీయులకు కూడ అదేతీగన భూము లివ్వవలసినదిగ ప్రభుత్వమువారిని కోరిరి. కర్నూలులో నిరుపేదలగు మహమ్మదీయు లెందరో యున్నారనియు, ఒకప్పుడు వారాజిల్లాకంతటికిని ప్రభువులుగ నుండెడివారనియు, వారికి భూము లొసంగి సహాయము చేయవలసినదిగా కోరిరి. రాయలసీమప్రజలందరును తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణముపై గంపెడాసా పెట్టుకొనియున్నారనియు, ప్రభుత్వమువారా ప్రాజెక్టు నింకను ఉపేక్షించుట విచారకరమనియును పల్కిరి.

జమీందారీవిచారణసంఘమువారి నిర్ణయానుసారముగ భూమిఖామందు రైతే యనువయము శాసనంగీకరించినప్పటికిని, జమీందారులు కేవలము దరిద్రులుగా మారుటట్లుగ వారికి అన్యాయము కలుగనీయరాదనిరి.

నిమ్నజాతులకు దరఖాస్తుభూముల నిచ్చువిషయములో ప్రభుత్వమువారు ఉదారభావముతో మెలగుటలేదని రావు॥ యం. సి. రాజాగారు పల్కిరి. ప్రభుత్వమువారు దరఖాస్తునిబంధనలను మార్చబోవుచున్నారని చెప్పుటచేత జిల్లాకలెక్టరులవద్దకు అంపబడిన దరఖాస్తులు ఆధిక్యముగనే మురిగిపోవుచున్నవి. 18 నెలలుగ ప్రభుత్వమువారీదరఖాస్తురూల్సును మార్చుట కుద్దేశించుచున్నప్పటికిని ఇంతవరకు ఫలితము కానరాదు దరఖాస్తులను పరిష్కారము చేయుటలో నింతకంటె నెక్కుడు విశాలభావమును చూపవలసినదిగ ప్రభుత్వమువారిని ప్రార్థించిరి.

శ్రీ. వెంకటపతినాయుడుగారు మాట్లాడుచు ప్రభుత్వమునకు రయితు లెంత కిస్తు బాకీపడియున్నారో, ఆబాకీ మొత్తమును సూచించుడిమాండు నోటీసులు పంపవలసినది గ్రభుత్వమువారిని కోరిరి. చాలాసందర్భములలో చిదువురానిరయితులనుంచి ప్రభుత్వమువారికి రావలసిన పన్నుకంటె ఎక్కువగా వసూలుచేయబడుచున్నదనియు, పెన్నారునది దాని ఉపనదుల క్రింద సాగగు భూములపైని నీటితీరువ నిబంధనలను మార్చవలసినదని కోరిరి.

శ్రీ ఆర్. యం. పాలటుగారు మాట్లాడుచు పన్నులను విధించుటలో ప్రభుత్వమువారు న్యాయసమ్మతమగు పద్ధతినవలంబింపవలెనని ప్రస్తుతముండెడి విధానముప్రకారము రు 10 లు ఆదాయమువచ్చు భూఖామందుపై పన్నువిధింపబడుచున్నది. రు 2000 ల ఆదాయము వచ్చుచున్నను భూఖామందు కానివానిపై పన్నువిధింపబడుటలేదు. ఈ విపర్యాసమును తొలగించవలసినదనియు, విద్యావంతులలో నిరుద్యోగసమస్యను పోగొట్టుట కుపాయమార యవలసినదనియు నుడివిరి

శ్రీ మటాంసు అహమ్మద్ బాచాగారు మాట్లాడుచు నూరకపువిధానమునూర్పుచేయుటకు కేంద్రప్రభుత్వమువారిని రాష్ట్రప్రభుత్వమువారు కోరవలెననిరి.

రెవెన్యూమంత్రి సమాధానము

రెవెన్యూమంత్రి గౌ॥ ప్రకాశంపంతులుగారు విమర్శనలకు జవాబుచెప్పుటకు లేచిరి ఇంతలో అన్యక్షులు కొద్దిసేపు బయటకువెళ్ళగా శ్రీ కొండా వెంకటప్పయ్యపంతులుగారిని అధ్యక్షతవహించవలసినదిగా గౌ॥ సాంబమూర్తిగారు కోరిరి. కొద్దికాలము వెంకటప్పయ్యగారు అధ్యక్షస్థానమందుండిరి. గౌ॥ ప్రకాశంగారిట్లు సమాధాన మిడిరి.

సభ్యులందరు విమర్శనచేయుటలో హద్దుమీరకుండ తమభావములను సుగముగ నెల్లజించినందులకును, ప్రభుత్వమువకు కొన్ని సూచనలు చేసినందులకు వారి నభినందించుచున్నాను. ప్రప్రథమమునే ప్రభుత్వమువారు ప్రస్తుత భూమిశిస్తు విధానమందు మార్పునకు సంబంధించిన బిల్లు ఒకటి అవతికాలములోనే సభ్యుల ఎదుట ప్రభుత్వమువారుంచబోవుదురని చెప్పియుంటిని

(౮ వేజి చూడుడు)

మ్యూనిచ్ ఒడంబడిక రద్దయినట్లు పరిగణింపవలెను

వర్తకపు బోర్డు అధ్యక్షుని బర్లిను ప్రయాణము వాయిదా వేయబడుట

కామన్సుసభలో జెకోస్లోవేకియాపై ప్రధానిప్రకటన

అన్నిపక్షములప్రతినిధులతో ప్రభుత్వవర్గ మేర్పరుపవలయునని ఈడెనుసూచన

లేబరు లిబరలుపక్షములు, ప్రతినిధుల ప్రకటనలు

లండను, మార్చి 15:—

నేటిదినము కామన్సుసభలో ప్రధానమంత్రి, చేంబర్లేను గారు జెకోస్లోవేకియాపరిస్థితులనుగురించి ఒకప్రకటన గానించుచు, జర్మనిసేనలు జెకోస్లోవేకియాలో ప్రవేశించుటచే మ్యూనిచ్ ఒడంబడిక రద్దు ఐనట్లు పరిగణింపవలెననియు, ఇకమీద ఈ ఒడంబడికను సాటింపవలసినబాధ్యత బ్రిటనుకు లేదనియు చెప్పిరి. ఈడెనుగారు ఈవిషయమై మాట్లాడుచు, నీళ్లునములుట కిది సమయము కానియు, శాంతిని కోరు ఇతర రాజ్యములతో సంప్రదించి, సైనికబలాబలములను గమనించి, భావివిధానమునుగురించి నిర్ణయము గావించుకొనుట అవసరమనిరి. ఈ సమయమున అన్నిపక్షములప్రతినిధులతో కూడిన మంత్రివర్గ మేర్పడుట భావ్యమని సూచించిరి.

ప్రధాని ప్రకటన

లండను, మార్చి 15:—

నేటిదినము కామన్సుసభలో ప్రశ్నోత్తరముల కాలము ముగియగనే, జెకోస్లోవేకియాపై ఒక ప్రకటన గావింప ప్రధాని చేంబర్లినుగారు కామన్సుసభా భవనము ప్రవేశింపగనే, మంత్రివర్గమునకు చేరినవారు హర్షధ్వనులును, ఆహోజిపను వర్గమునకు చేరినవారు నిరసనధ్వనులను గావించిరి.

ప్రధానిగారు క్రింది ప్రకటన గావించిరి:—

మ్యూనిచ్ ఒడంబడికయందు సంతకములు చేసిన ఇతరరాజ్యములు, ఆ ఒడంబడికయందలి మరతులను పాటించునట్లుచేయ, బ్రిటిష్ ప్రభుత్వమువారు గావించిన ప్రయత్నము లన్నియు వ్యర్థమైనవి. ఈ కారణమువల్ల ఈ ఒడంబడిక భగ్నమైనదినియు, ఈ ఒడంబడిక మరతులను పాటింపవలసిన బాధ్యత, బ్రిటనుకు లేదనియు పరిగణింపవలెను. ఈ ఒడంబడికయందు సంతకము చేసిన రాజ్యములలో, ఏ రాజ్యమైనను, ప్రస్తుతము జర్మని ప్రవర్తించినవిధమున ప్రవర్తింపగలదని, ఒడంబడికయందు సంతకములు చేయబడు కాలమున ఎవరును తలచియుండలేదు. ప్రస్తుతము జెకోస్లోవేకియా యందు జరిగిన సంఘటనములు ఈ ఒడంబడిక సూత్రములకు విరుద్ధముగనున్నవి. జెకోస్లోవేకియాలో జర్మని ప్రజలసంఖ్య అల్పముగనున్నను, జర్మని సేనలు జెకోస్లోవేకియా రాజ్యము నాక్రమించుకొనినవి.

విశ్వాసము నశించుట

ఈ సంఘటనములవల్ల వివిధ రాజ్యముల ఆందోళన అధికమైనది. వివిధ రాజ్యముల ప్రతినిధుల సంప్రదింపులఫలితముగ అంతర్జాతీయ శాంతిని స్థాపించుట సాధ్యమని మ్యూనిచ్ ఒడంబడిక అనంతరము పెక్కు రాజ్యములు విశ్వసించి, శాంతికై మార్గముల నన్వేషింప ప్రారంభించినవి. కాని జెకోస్లోవేకియా సంఘటనములవల్ల ఈవిశ్వాసము అంతరించగలదు.

బ్రిటను విధానము

సౌమ్యమగువిధమున అంతర్జాతీయ శాంతిని స్థాపించువిషయమై నేను ఎక్కువ విశ్వాసము గలవాడనగుటచే, ఈ సంఘటనములు నాకు గొప్ప ఆందోళన, విచారము కలుగజేసినవి. కాని ఇంతమాత్రమునకే మనము ఈవిధానమును మానకూడదు. (కరతాళధ్వనులు) ప్రపంచమున అన్నిజాతులవారు శాంతిని కోరుచున్నారనియు, సౌమ్యమగువిధమున శాంతి ఏర్పడవలయుననను అభిలాషగలవారై యున్నారను విషయమును మనము మరువకూడదు. వివిధరాజ్యములకు తగాదా లేర్పడినప్పుడు, ఆయుధబలముతో ఈ తగాదాలను పరిష్కరించుకొనుపద్ధతిని అంతమొందించి, పరస్పర సంప్రదింపులతో సౌమ్యమగు విధమునే తగాదాలను పరిష్కారమొనర్ప ప్రయత్నించుట బ్రిటను ఆశయమైయున్నది. ఈ ఆశయము సఫలమగుటకు ఎన్నియో అవాంతరము లేర్పడవచ్చును. కొన్ని సమయములందు ఈ ప్రయత్నములు నిరర్థకమైనవని నిరాశ జనింపవచ్చును. కాని ప్రపంచక్షేమమును కోరువారు ఈ ప్రయత్నములను మానుకొనజాలరు (కరతాళధ్వనులు).

బ్రిటనుకు దుర్దినము - కార్మికసభ్యుని విమర్శ

కార్మికపక్షమునకు చేరిన గ్రహ్యామ్ గారు మాట్లాడుచు ఇటు చెప్పిరి:—

నేను బ్రిటనుకు దుర్దినమని చెప్పవలసియున్నది. బ్రిటనుకు పరాభవముకలిగి తలవంచుకొనవలసినస్థితి వచ్చినది. ఇంతకాలము మనము సత్యమును పరిపాలించి దౌర్జన్యము విజృంభించుటను సహించితిమి. నేడు న్యాయము ధర్మము అడలిపోవైనవి. దౌర్జన్యమునకే విజయము కలిగినది. చేంబర్లినుగారు అమాయకులగుటచే, మ్యూనిచ్ ఒడంబడికయందు సంతకములుచేసిన రాజ్యములు, ఒడంబడిక మరతులను పాటించునని సమ్మిరి. మ్యూనిచ్ ఒడంబడిక జరగనిచో సెప్టెంబరు నెలలోనే జర్మనిసేనలు జెకోస్లోవేకియాను స్వాధీనపరచుకొనియుండెడివి. మ్యూనిచ్ ఒడంబడిక అనంతరమునుండ అట్లే జరిగినది. ఐరోపాఖండమున శాంతి స్థాపింపబడునను సూచనలు కనుపడుటలేదు. పరిస్థితులు నానాటికి విషమరూపము దాల్చుచున్నవి. త్వరలోనే ఐరోపా శాంతికి గొప్ప అపాయము సంభవించునని తోచుచున్నది. నేడు జెకోస్లోవేకియాకు ఈగతి పట్టినది. రేపు పోలాండు ఈ అపాయమునకు గురికావచ్చును. కొన్నిగంటలకాలములో హంగేరి స్వాతంత్ర్యము నశింపవచ్చును.

మెమేలులోని జర్మనులకోర్కెలు

జర్మను నాయకుని హెచ్చరిక

కౌనాసు, మార్చి 15:—

మేమేలులోని జర్మనులనాయకుడుగ న్యూమానుగారు మేమేల పార్లమెంటును హెచ్చరించుచు యిట్లు చెప్పిరి.

మ్యూనిచ్ యుద్ధములోపులోని పరిస్థితులనుబట్టి పార్లమెంటుతో సంప్రతించకుండా ఇచటి జర్మనుల స్వాతంత్ర్యముకొరకై నేనే కార్యరంగమునకు ఉపక్రమించెదను.

జనవరిమాసములో ఒకమారు ఉపన్యసించుచు న్యూమానుగారిట్లు చెప్పియుండిరి.

మేమేలులోని జర్మనులు కట్టుదిట్టముగా ఏకీభవించియున్నారు. వారి స్వాతంత్ర్యమును వారు సాధించుట కెట్టి ఆటంకమును కలుగజాలదు.

(రూటరు.)

సర్ ఆర్చిబాల్డు సింక్లరుగారు

లిబరలుపక్షమునకు చేరిన సర్ ఆర్చిబాల్డు సింక్లరుగారు మాట్లాడుచు ఇట్లు చెప్పిరి:—

స్లోవేకియా రాజ్యము స్వాతంత్ర్య రాజ్యమైనదని ప్రకటన గావింపబడినది.

ఇది నిజమగు స్వాతంత్ర్య ప్రకటన గాదనియు, జర్మని ఆధీనత ప్రకటన యనియు చెప్పవలసియున్నది.

ఈడెనుగారు

ఈడెనుగారు మాట్లాడుచు ఇట్లు చెప్పిరి:—

ప్రస్తుత పరిస్థితులలో అన్నిపక్షముల ప్రతినిధులతోకూడిన మంత్రివర్గ మేర్పడుట భావ్యమని నేను సూచించుచున్నాను. ఐరోపాఖండము నందలి అన్నిప్రజాయత్త రాజ్యములలో గొప్పదైన బ్రిటను, ఈ విషమస్థితియందు సంపూర్ణ ఐకమత్యంతో ప్రవర్తింప సంకల్పించుకొనుటవల్ల గొప్పఉత్సాహ మేర్పడగలదు. ఇట్టి ప్రభుత్వ మేర్పడినపిమ్మట, శాంతిని కోరు ఇతర రాజ్యములతో సంప్రదించి భావివిధానమును స్పష్టమగు విధమున నిర్ణయించుకొనవలెను. సైనికబలాబలములను సరిచేసి, సైనికబలసహాయముతో ఈ విధానమును అమలు జరుపుకొనవలెను. ఒకగొప్ప జాతియొక్క జీవితమున గొప్పనిర్ణయములను గావించుకొన సమయము అరుదుగ వచ్చుచుండును. ఇది అట్టి సమయమని సరిచెరుగవలెను. ఈ సమయమున మనము స్థిరసంకల్పముతో తగు నిర్ణయము గావించుకొనకుండిన మనదేశపు ప్రజలలో వ్యాపించుచున్న భీతిని నిరుత్సాహమును తొలగింపజాలము

సర్ జాన్ సైమనుగారి ప్రసంగం

సర్ జాన్ సైమను గారిట్లు చెప్పిరి:—

జెకోస్లోవేకియా పూర్తిగా అంతరించినది ఇది చాలాఘోరమైనది. మ్యూనిచ్ ఒడంబడికలో మరతులకు విరుద్ధముగా జెకోస్లోవేకియా ఆక్రమింపబడినది. సమానాభిమతములుగలవారందరు కలసి సంప్రదించుట మంచిదని ఈడెన్ గారు ఉద్దేశించిరి. కాని ఆ పద్ధతివల్ల యుద్ధములోనికి దిగవలసివచ్చును. ఈవిధంగా నియంతాధికార రాజ్యములవారు, ఇతరరాజ్యములను ఆక్రమించుకొన్నంతమాత్రమున వారికి బలము చేకూరజాలదు జెకోస్లోవేకియాను, ఆస్ట్రియాను ఆక్రమించినంతమాత్రమున జర్మనికి బలముచేకూరదు. ఇతర రాజ్యాలపై జులుముచేసి అధికారంసాగించుటను ఇంగ్లండు ఆమోదింపజాలదు. (రూటరు)

ప్రభువులసభలో విదేశాంగమంత్రి ప్రకటన

కామన్సుసభలో ప్రధాని గావించిన ప్రకటన ధోరణి ననుసరించి ప్రభువుల సభలో హాలిఫాక్సు ప్రభువుగారు నేడొక ప్రకటన గావించుచు ఇట్లు చెప్పిరి:—

ఇటీవల జరిగిన సంఘటనలవల్ల బ్రిటను వాణిజ్యపుబోర్డు అధ్యక్షుడు బర్లిను ప్రయాణము జరుపుట కిది సమయము కాదని బ్రిటిషుప్రభుత్వమువారు తీర్మానించుకొనిరి. కావున ఈ ప్రయాణము వాయిదా వేయబడినది. జర్మని ప్రభుత్వమువారికి ఈ నిర్ణయము తెలుపబడెను. కాని మార్చి హాల్సు ప్రయాణములు నిశ్చిత కార్యక్రమము ననుసరించి జరుగగలవు.

జెకోస్లోవేకియాకు ఋణము

జెకోస్లోవేకియాకు బ్రిటిషువా రొసగినఋణం గురించి ఒకప్రభువు అడిగిన ప్రశ్నకు ప్రత్యుత్తర మిచ్చుచు హాలిఫాక్సుప్రభువుగా రీక్రింది ప్రకటన గావించిరి:— ఒకకోటిపౌనులు జెకోస్లోవేకియాకు ఋణమిచ్చుటకు బ్రిటిషువారు తీర్మానించుకొనియుండిరి.

ఈ మొత్తములో 67 లక్షల పౌనులు జెకోస్లోవేకియాప్రభుత్వమున కివ్వబడినది. మిగతామొత్తము ఇంగ్లండుబాంకియందు నిలవయున్నది. ఐరోపాలో సౌమ్యపరిస్థితు లేర్పడునంతవరకు నిలవమొత్తములను జెకోస్లోవేకియాకు పంపకూడదని ఇంగ్లండు బాంకి అధికారులకు ఉత్తరువు లివ్వబడినవి.

జర్మనికి బ్రిటను ఆక్షేపణ

లండను, మార్చి 15:—

జర్మని సేనలు జెకోస్లోవేకియా ప్రవేశించినందులకు ఆక్షేపణ తెలుపుచు బ్రిటిష్ప్రభుత్వమువా రొకసందేశము పంపిరి.

రష్యా సైనికబలము రెట్టింపబడెను

కమ్యూనిస్టుసభలో రష్యను సేనాపతి యుపన్యాసము

మాస్కో, మార్చి 15:—

కమ్యూనిస్టుపార్టి కాంగ్రెసుయొక్క 18 వ సమావేశమునందు మార్షలు వొరోషిలోవుగారిట్లు చెప్పిరి:—

గత 5 సంవత్సరముల ప్రణాళిక మూలమున సైన్యము రెట్టింపబడినది. విమానదళము మూటికి నూటముప్పది వంతున వృద్ధిచేయబడెను. రష్యాయొక్క నౌకాదళము బ్రహ్మాండముగా నిర్మింపబడుచున్నది. బాంబులువేసేవిమానము గంటకు 300 మైళ్లు పోగలవైయున్నవి, రష్యాయొక్క సరిహద్దులలో స్పెషలు పటాలములు ఉంచబడినది. కోటలు కట్టుదిట్టముచేయబడినవి.(రూటరు)

యుద్ధంవస్తే ఫ్రాన్సు-ఇంగ్లండుల మైత్రి

నౌకాదళముల సంప్రతింపులు

లండను, మార్చి 15:—

కామన్సుసభలో అడిగిన ప్రశ్నకు సమాధానంగా ప్రధానియగు రిట్లు చెప్పిరి. రాబోవు యుద్ధంలో ఫ్రాన్సు-ఇంగ్లండుతో ఏకమైపోరాడవలసి యున్నయెడల, రెండురాజ్యాల నౌకాదళములను కలిసి పనిచేయవలెను. అందుకొరకై ఉభయదేశాల నౌకాదళాధికారులకు కలిగిన సంప్రతింపులు సాగించుచున్నారు. (రూటరు)

అమెరికను పాఠశాలపై జపాను బాంబులు

200 మంది నష్టపడిరి

లండను, మార్చి 15:—

ఇచాంగులోనున్న అమెరికను మిషను స్కూలు మీద జపాను విమానములు బాంబులు వేసెను. 200 మంది జనులు నష్టమైరి.

(రూటరు)

సర్ జేమ్సుగ్రిగ్గుగారి క్రొత్త ఉద్యోగము

లండను, మార్చి 15:—

ఇంగ్లాండులోని యుద్ధకార్యాలయములో సహాయకార్యదర్శిగా ఖాయంగ సర్ జేమ్సుగ్రిగ్గుగారు నియమింపబడిరి. వారు అక్టోబరు మాసములో ఆ పదవిని స్వీకరించెదరు.

(రూటరు)

రూథేనియాలో పోరాటము

హంగేరియనుల సేనలు ప్రవేశించుచున్నవి

బర్లిను, మార్చి 15:—

రూథేనియా ప్రభుత్వము మూడు రకములవారిని పటాలములలోనికి చేర్చినది.

జెకుకులకును యూక్రేనియనులకును ఒకవైపున పోరాటము జరిగెను. మరొకవైపున హంగేరియనులకు యూక్రేనియనులతోను పోరాటం జరిగెను.

బుడాపెస్టు, మార్చి 15:—

హంగరీసేనలు రూథేనియాలోనికి ప్రవేశించుచున్నది.

బ్రాటిస్లావా, మార్చి 15:—

రూథేనియా వైపునకు పంపబడిన జర్మను సేనలను ముందుకు పోవలదనియు. రూథేనియాలోనికి పోవలదనియు వుత్తరువు చేయబడి వెనుకకు రప్పింపబడెను. స్లోవేకియా మొరేవియా సరిహద్దులను ఆక్రమించుటకు జర్మను సేనలు వుత్తరువుల కొరకు చూడకుండా ఆప్రాంతమును ఆక్రమించెను. (రూటరు)

జెకోస్లోవేకియసంరక్షణబాధ్యతను జర్మనివహించును

రాజ్యములో శాంతిని ఏర్పరచువిషయమై హిట్లరు ప్రకటన

జర్మని నిర్ణయమును డాక్టరు గోబెల్సు సమర్థించుట

ప్రేగ నగరమున జర్మని సేనలు

హిట్లరు ప్రేగ్ చేరుట - జెక్ మంత్రివర్గపు రాజీనామా - ఫాసిస్టునాయకుడు ప్రధానాధికారిగ నియమింపబడుట

ప్రేగ్, మార్చి 15:—

నేటిదినము సాయంకాలము 7-15 గంటలకు జర్మన్ హిట్లరుగారు ప్రేగ్ నగరము ప్రవేశించిరి. 7-45 గంటలకు కోటలోనికి ప్రవేశించిరి. హిట్లరుపతాకము కోటపై ఎగురవేయబడెను. బొహీమియా, మొరేవియరాష్ట్రములకు ప్రధానపరిపాలనాధికారిగ జెనరలువాన్ ఫ్రాంకుగారిని హిట్లరు నియమించిరి.

జెకోస్లోవేకియామంత్రివర్గము రాజీనామా ఇచ్చినది. ఫాసిస్టుపక్షపునాయకుడు జెనరలు గజడాగారు జెక్ ప్రజలనాయకుడుగను ప్రధానాధికారిగను నియమింపబడిరి.

జర్మనిప్రభుత్వప్రకటన

బర్లిను, మార్చి 15:—

జర్మనిప్రభుత్వమువా రీక్రింది ప్రకటన గావించిరి:—జెకోస్లోవేకియా అధ్యక్షుడు డాక్టరు హచగారు విదేశాంగమంత్రి డాక్టరు చెవలుకోస్కీగారు బర్లినుకువచ్చి 45 నిమిషములకాలము హిట్లరుగారితో సంప్రదించిరి. పిమ్మట మార్షలు గోరింగగారితోను రిబ్బన్‌ట్రాపుగారితోను వీరు సంభాషించిరి. ఈ సంభాషణలఫలితముగ మధ్యాహ్నము 2-55 గంటలకు ఈక్రింది ఒడంబడికయందు ఉభయపక్షములవారు సంతకములు చేసిరి:—

హిట్లరుతో సంప్రదింప జెకోస్లోవేకియా అధ్యక్షుడు డాక్టరు హాచ్ గారు విదేశాంగమంత్రి డాక్టరు చవలకోస్కీ గారు అనుమతి కోరియుండిరి. నేటిదినము వీరిరువురు హిట్లరుగారిని చూచిరి. ఈ సంభాషణలుజరుగు సమయమున రిబ్బన్‌ట్రాపుగారు కూడ యుండిరి. జెకోస్లోవేకియాయం దేర్పడిన విషమపరిస్థితులు గురించి సంభాషణలు జరిగినవి. వెంటనే జెకోస్లోవేకియాలో శాంతిని స్థాపించుట అవసరమని ఉభయపక్షములవారు అంగీకరించిరి. శాంతి ఏర్పడుటకై తన ప్రజలను స్వదేశమున హిట్లరుగారి చేతియందుంచుటకు సంపూర్ణమగు విశ్వాసముతో జెకోస్లోవేకియా అధ్యక్షుడు అంగీకరించెను. హిట్లరుగారు జెకోస్లోవేకియా అధ్యక్షునిప్రకటనను అంగీకరించి, జెక్ ప్రజలను జర్మని సంరక్షణయందు చేర్చుకొనుటకు అంగీకరించినట్లు తన నిర్ణయమును ప్రకటించిరి. జెక్ రాజ్యపు స్వాతంత్ర్యమునకు జెక్ జాతీయజీవితాభివృద్ధికిని జర్మనిప్రభుత్వము వారు పూచి ఇచ్చెదరు.

ఈ ఒడంబడికయందు హిట్లరుగారు డాక్టరు హాచ్ గారు, రిబ్బన్‌ట్రాపుగారు చవలకోస్కీ గారు సంతకములు జేసిరి.

డాక్టరు గోబెల్సుప్రకటన

బర్లిను మార్చి 15:—

డాక్టరు గోబెల్సుగారు బ్రాడ్‌కాస్టుద్వారా ఈ క్రింది సందేశమును ప్రకటించిరి:—

జెకోస్లోవేకియా అంగీరించినది. జెకోస్లోవేకియా యందలి పెక్కు రాష్ట్రములు జర్మని ప్రజల పరానిబాధల ననుభవించుచుండిరి. తనవిధమున సహాయపడవలయునని వారి ఆర్తధ్వనులు నిమిషనిమిషమునకు అధికమగుచుండెను. జర్మని భాష మాట్లాడు ప్రజలున్న రాజ్యభాగములను జర్మని ప్రభుత్వమువారు దయతలచి ఇంతకాలము జెకోస్లోవేకియారాజ్యమునం దుంచనిచ్చిరి. ప్రభుత్వమువారు పెట్టుచున్న బాధలవల్ల ఈరాజ్యమునందున్న జర్మని ప్రజలు వేలకొలదిమంది దేశము వదలి జర్మని చేరవలసివచ్చెను. ఈ విధమున నెయ్యి సంవత్సరములనుండి జర్మని ప్రజలతో నిండియున్న ప్రదేశమునందు అరాజకము వ్యాపింపసాగెను. ఈ పరిస్థితులను జర్మనివారు సహింపలేకపోయిరి. కావున జెకోస్లోవేకియాలో శాంతిని స్థాపించు బాధ్యతను జర్మని అంగీకరింపవలసివచ్చెను. జర్మనిసేనలు జర్మని పైమానికులు జెకోస్లోవేకియా ప్రవేశించి, జర్మనిప్రజల ప్రాణములను ఆస్తిని సంరక్షించెదరు. కావున ప్రజలు జర్మని సైనికులు జెక్కు-ప్రజలను శత్రువులుగ పరిగణింపకూడదనియు తాము శాంతిని స్థాపింపవచ్చునన్న మాతలుగ ప్రవర్తింపవలయుననియు కోరుచున్నాను. జర్మనిసేనలకు ఎంతమాత్రము అడ్డు తగలకూడదని ప్రేగ్ ప్రభుత్వమువారు తమసేనలకు ఉత్తరువుల నిచ్చియున్నారు. కాని జర్మనిసేనలకు ఎవరైనను అడ్డుతగిలినచో, జర్మనివారు ఈ ప్రతిఘటనమును అణచివేయుదురు.

హిట్లరు ప్రేగ్ చేరుట

ప్రేగ్, మార్చి 15:—

హిట్లరు నేటిదినము ఉదయము బర్లినునుండి ప్రయాణమై మధ్యాహ్నమునకు బోమిస్ చెలిపా నగరముచేరెను. ఈ నగరము బొహేమియ రాజ్యమునందున్నది. జర్మనినుండి పంపబడినసేనలతో హిట్లరుగారు నగరము ప్రవేశించిరి.

సాయంకాల మనుకునకి జర్మనిసేనలు ప్రేగ్, పిల్సెను, ఆలుమ్ట్జునగరములను ప్రవేశించినవి. సాయంకాలమునకి హిట్లరు ప్రేగ్ ప్రవేశించిరి.

రుతేనియాకు హంగేరి తుదిసందేశము

బుడాపెస్టు, మార్చి 15:—

శాంతిని స్థాపించుటకై రుతేనియా రాజ్యమునందున్న ప్రజలు హంగేరిప్రభుత్వమువారిని కోరినయు, జెంటమేతనపదవిని వదలుకొని రాజ్యాధికారమును హంగేరిపరమొనర్పవలయునని హంగేరి ప్రభుత్వమువారు రుతేనియా ప్రధాని వోలోసిను గారికి తుది సందేశము పంపిరి. నేటిదినము రాత్రి 8 గంటలలోపుగ ప్రత్యుత్తరము పంపవలయునని కూడ కాలనిర్ణయము గావింపబడినది. పరిహద్దులకు హంగేరిసేనలు పంపబడుచున్నవని కూడ వార్త వచ్చినది.

పాలస్తీనా రాజ్యాంగ నిర్ణయములు

అరబ్బులకు బ్రిటిష్ గవర్నమెంటువారు నివేదించిరి

లండను, మార్చి 15:—

పాలస్తీనా విషయములో బ్రిటిష్ గవర్నమెంటువారు ఏర్పాటు చేయదలంచిన రాజ్యాంగ విధాన నిర్ణయమును బ్రిటిష్ మంత్రివర్గము ఆమోదించెను. ఆ నిర్ణయములను అరబ్బుల ప్రతినిధులకు అందజేసిరి. బ్రిటిష్ గవర్నమెంటువారు అరబ్బుల ప్రతినిధులకు ఇదివరలో సూచించిన పద్ధతులప్రకారమే యీ నిర్ణయములు చాలవరకు కలవు.

బ్రిటిష్ ప్రతినిధులు యూదీయ ప్రతినిధులను కలిసికొని రాత్రి 9 గంటలనుండి 9-30 గంటల వరకు మాట్లాడిరి.

నూత్న రాజ్యాంగవిధానము పూర్తిగా అమలులోనికి తెచ్చుటకు పూర్వం తాత్కాలిక అంతర్దశలో ఉండవలసిన ఏర్పాట్లు సూచింపబడెను. నడుమంతరపు కాలముయొక్క గడువుపరిమితి నిర్ణయింపబడలేదు. అరబ్బులు యూదులు సామరస్యంగా కలిసి మెలిసి వ్యవహరించేటంతవరకును యీఅంతర్దశావస్థ యుండును.

పాలస్తీనాపరిపాలకకార్యనిర్వాహకవర్గంలో యూదులు అరబ్బులు ఉందురు. వారు నామినేషను చేయబడుదురు. ఒక సలహాసంఘముచే నామినేషను చేయబడుదురు. జనాభాప్రమాణమునుబట్టి ఉభయసంఘముల ప్రతినిధులసంఖ్యా ప్రమాణముండును. బ్రిటిష్ హైకమీషనరు యొక్క అధికారమునకు లోబడి వారు వ్యవహరించెదరు. అరబ్బులు యూదులు కలిసి మెలిసి యుంటూ ఉండేయెడల, నూత్నరాజ్యాంగాధికారము లొసంగబడును. పాలస్తీనా ఏరేబు 15 లేలమంది యూదులకంటె ఎక్కువమందిని పోనీయకుండ నిబంధింపబడును. 5 సం॥ లైనతర్వాత యీ విషయం తిరిగి ఆలోచింపబడును. పాలస్తీనా 3 భాగములు చేయబడును. ఒకభాగంలో భూములను ఇష్టమైనవారికి అమ్ముకోవచ్చును. రెండవభాగంలో అట్టి అమ్మకములు అనుమతింపబడును. కాని, మితంగా జరుగును. మూడవభాగంలో అవి నిషేధింపబడును. (రూటరు)

ఇటలీ - ఇంగ్లాండు వర్తకపు రవాణాలు

రోము, మార్చి 15:—

ఇటలీ - ఇంగ్లాండు వర్తక వ్యాపారముయొక్క ప్రస్తుత వ్యవహారపరిస్థితులను పరిశీలించుటకు ఇటలీ విదేశాంగమంత్రియగు కవుంటు సియానోగారు, ఇటలీలోని బ్రిటిష్‌రాయబారియగు సెర్డు ప్రభువున్ను నేడు మాట్లాడుకొనిరి. ఇంగ్లాండుకు ఇటలీనుండి కావలసిన సరకులను, ఇటలీకి ఇంగ్లాండునుండి కావలసిన సరకులకును క్రొత్తజాబితాలు తయారుచేయబడెను.

(రూటరు)

ఇంగ్లాండు ఆత్మసంరక్షణ

లండను, మార్చి 15:—

కామన్సుసభలో చాట్స్‌ఫీల్డుగారిట్లు చెప్పిరి:- శత్రువినానములు బాంబులువేస్తే బ్రిటిషువారు అసహాయులై యుందురని తలంపరాదు. విమానదండయాత్రలు శత్రువులకు సులభసాధ్యమనియు, మనకు ఆత్మసంరక్షణ దుష్కరమనియు తలంచుటకు అవకాశములేదు. బందోబస్తులు పూర్తిగా చేయబడెను. (రూటరు)

సింహళములోని భారతీయులు

ఎక్కువ ప్రాతినిధ్యము కావలెను

కొలంబో, మార్చి 18 —

సింహళములోని అల్పసంఖ్యాక సంఘములకు ఎక్కువ ప్రాతినిధ్యము కావలెనని పాన్నంబలంగారు మాట్లాడిరి. సభలోని భారతీయసభ్యులు ఇద్దరు సహస్యంచిరి. యూరోపియను నామినేషను మెంబరుకూడ మాట్లాడెను. సింహళీయులైన సభ్యులు అనుసరించిరీతిగారు యిట్లు చెప్పిరి: —

సింహళంలో సాంఘికకలహములు లేవు. అల్పసంఖ్యాక సంఘంవారు అల్పసంఖ్యాక సంఘంవారికి చేసినహాని ఏమీలేదు. సింహళములోని నూత్న రాజ్యాంగ సంస్కరణముల విషయములో సింహళం గవర్నరు చేసిన నిఘంటువులు పుక్కోడివృద్ధికరముగా లేవు. అందువల్ల ద్వంద్వప్రభుత్వం ఏర్పడును. మంత్రులకు బదులుగా ప్రభుత్వోద్యోగులే నియమింపబడవలెను. అక్షరాస్యులకే వోటింగు హక్కు ఉండవలెను లేదా వృత్తిబట్టి లేదా, ఆస్తిబట్టి నిర్ణయించవలెను.

వైద్యలింగంగారు (భారతీయుడు) ఇట్లు చెప్పిరి.—

సింహళంలో పుట్టి పెరిగిన వారికి సింహళదేశీయులతో సమానమయిన హక్కులుండవలెను సింహళంలో స్థిరనివాసులయినవారికే వోటింగు హక్కువుండవలెనని డన్మూరు కమిటీ నిఘాన్సు చేసెను. కాని విద్యార్హతనుబట్టి వోటింగు హక్కును నిర్ణయించవలెను. ఎవడయినను ఇతర దేశానికి వెళ్లి అయిదేండ్లు అచటనే కాపురమున్న యెడల వోటింగు హక్కును గోల్పోవును.

సింహళంలోని భారతీయులకు 8 సభ్యత్వ స్థానమైనను ఉండవలెను. సభలో మొత్తం స్థానములు 68.

నటేశయ్యరుగారు:—సింహళంలో నూటికి 80 వంతులు భారతీయ కార్మికులు సింహళంలో పుట్టి పెరిగినవారై యున్నారు. ఇతర అల్పసంఖ్యాకసంఘములకు హక్కురక్షణ లుండవలెనంటే భారతీయులకుకూడా ఉండవలెను. ఇప్పుడు అమలులోనున్న కమిటీపద్ధతి మంచిది. మంత్రివర్గపద్ధతి బాగుగాలేదు. కమిటీపద్ధతిలోనే లోపములను సవరింపవచ్చును.

సింహళములోని జేష్ఠేతర సంఘములకు సాంఘిక ప్రాతినిధ్యముండవలెనని పాన్నంబలంగారు కోరిరి. సింహళంలో అన్నిరకములవారును నవరత్నములు పొసగినట్లుగానున్నారు. ఈ వివిధ సంఘములన్నియును యీ లంకకు అమూల్యమైనది. ఈ సంఘముల కన్నింటికిని ప్రాతినిధ్యము నొసంగవలెను. క్రొత్త రాజ్యాంగములవల్ల ప్రజ ప్రజలందరికిని మేలుచేకూరవలెను.

ఈ విషయమై చర్చ రేపుకూడ జరుగును.

(ఆ. ప్రె.)

స్వర్గీయ వి. జే. పటేలుగారి విల్లుదావా తీర్పు

పటేలుగారి వారసులు త్వరలోనే ఒక స్కీమును ప్రకటింపదలచుట

ఈఆస్తిని వారసులు పంచుకోరని వల్లభాయిపటేలుగారు ప్రకటించుట

ఢిల్లీ, మార్చి 15:—

నాసోదరుడు స్వర్గీయ వి. జె. పటేలుగారికు సంబంధించిన హైకోర్టువ్యాజ్యమూర్తి బి. జె. వాడియాగారి రిచ్చిన తీర్పుసంగ్రహమును యీ వాశ్రద్ధున్న పత్రికలలో నేను చదివాను. వీలు ఎజ్జిక్యూటరును యీఆస్తిని నాసోదరునివారసులకు పంచిపెట్టవలెనని తీర్పులోవుంది. ఈఆస్తిని పంచుకోవలసినవేరుద్దేశం నాసోదరునివారసులలో యెవరికీకూడా లేదు. నాసోదరుడు వీలులోగ్రాసినప్రకారం దీనిని భారతదేశాభివృద్ధినిమిత్తం వ్యయపరచవలెననే మొదటినుంచీ మేమంతా కోరుచున్నాము. యిప్పుడు యీదావాఫలితం తేలిందినుక దానినిగురించి మేము త్వరలోనే వక స్కీమును తయారుచేసి ప్రకటిస్తాము. వారసు లందరినుఅనుమతితోను నే నీప్రకటనచేశాను అని వల్లభాయిపటేలుగారు ప్రకటించారు.

(అ. ప్రె.)

మహాదేవ దేశాయి

హోంమెంబరుతో సంభాషణ

న్యూఢిల్లీ, మార్చి 16:—

ఇవ్వాళ మధ్యాహ్నం మహాదేవ దేశాయి అసెంబ్లీ చేంబరులో హోంమెంబరుతో మాట్లాడిరి. ఢిల్లీ జిల్లా జెయిలులో నున్న స్టేటు ఖైదీలను సరిచేసే అయివుంటుందనుకొనుచున్నారు

(అ. ప్రె.)

నవనగరు మహారాజు దానం

ఢిల్లీ, మార్చి 16 —

నవనగరు మహారాజాగారు బాల్టీస్తాను నిరాశ్రయస్థులకొరకు రూ 5000 ఒసంగినట్లు తెలియుచున్నది. (అ. ప్రె.)

మదరాసు అసెంబ్లీ

(6 పేజి తరువాయి)

పంజాబు స్లయిడింగ్ స్కేలు విధానము

ఈ సందర్భమున కొందరుసభ్యులు పద్ధతిని గూర్చి తమ అభిప్రాయముల వెల్లడించిరి. ఈ రాష్ట్రమునందు ప్రభుత్వమువారికే ఈ పంజాబు పద్ధతి అవలంబించుటలోనే ఆలోచించుటకు ఇదియే ఆరంభముకాదు. ఇదివరకు ప్రభుత్వము వారిచే ఆలోచింపబడి ఏలకో విరమించుకొనబడెను. ఆదినములలో ఆ పద్ధతి అంతగా అభివృద్ధిగాంచలేదు. గత సంవత్సరములలో ఈ పద్ధతి అభివృద్ధికాబడి అచ్చట రెండు జిల్లాలలో అమలునందుంచబడెను. ఈ రాష్ట్రమునందుగూడా అటువంటిపద్ధతి లాభకరమునని తలంపబడెను. కాని ఈ సందర్భములో ప్రభుత్వమువారు తొందరపడి ఏకార్యము చేయజాలరు. నేనును నాపార్లమెంటరీ కార్యదర్శియు పంజాబు వెళ్లి అచ్చటిపద్ధతి నంతయు, రెవెన్యూ మంత్రి యొక్కయు, ఇతర ఉద్యోగులయొక్కయు సహాయముచే పరిశీలించితిమి. ప్రభుత్వమువారు చెప్పినదేగాక ఈపద్ధతికి ప్రతికూలులు చెప్పు విమర్శలుగూడా తెలుసుకొంటిమి. ఇచ్చటకు

వచ్చి పరిస్థితులన్నిటిని విచారింపగా పంజాబు పద్ధతికి, మనపద్ధతికి ప్రాథమిక సిద్ధాంతములందే భేదమున్నట్లు తేలినది. అందువలన మద్రాసునందు ఆపద్ధతి పూర్తిగా గాని కొంతవరకుగాని అమలులోనుంచుట యుక్తముగాదు. మేము కొన్ని నిర్బాధాభిప్రాయములకు వచ్చియుంటిమి. ఈ స్లైడింగ్ స్కేలుపద్ధతిని మేము అనుసరింపబోవుట లేదు దీనికి కారణములు రాబోవు బిల్లునందు పేర్కొనెదము.

భూమిశిస్తు మినహాయింపులు, తగ్గింపులు

ఇంతవరకు ఇవ్వబడిన భూమిశిస్తు మినహాయింపులు, తగ్గింపులు తాత్కాలికమైనవని కొందరాక్షేపించి యుండిరి.

ఈ విషయమై ప్రజల సందిగ్ధావస్థలో నుంచరాదనియూ వీటిని ఎల్లకాలమునకు వర్తించునట్లు చేయవలెననిరి. అవి శాశ్వతము కాగలవు కాని పర్మనెంటు సెటిల్‌మెంటు సందర్భమునందువలె మార్చుటకు వీలులేనివిగా గాని అట్టి శాశ్వతపదముయొక్క అర్థముగాని ఇచ్చుట వర్తింపదు. ఇచ్చట ఒకపక్షము ప్రభుత్వము, రెండవవారు రైతులు. మధ్య అడ్డు ఎవరునులేరు. ప్రభుత్వము కట్టుపడియుండవలసిన ఒక శాశ్వతి నిర్ణయపద్ధతిగాని, మార్చబడరాని అగ్రిమెంటుగాని ఇచ్చుటలేదు. ఒకవేళ పెర్మనెంటుసెటిల్‌మెంటువంటిది వుండినప్పటికి పరిస్థితులకు తగినట్లుగా ప్రభుత్వము మార్చుటకు హక్కు గలిగియున్నారు. అందువలన ఈ సమిషన్లు కొంతకాలమునకు రిసెటిల్‌మెంటు అను పేరుగాని మరే ఇతర పేరుగాని కొన్నికొన్ని సంవత్సరములకు (పీరియాడికల్) మార్చబడవు అను అర్థములో ఇది శాశ్వతము అనునని చెప్పుచున్నాము. ఈ పరిస్థితులలో ఇంతకన్న నేకొక్కటుగ చెప్పజాలను. ఇంకను పరిశీలించిన కొలదియు, సరియైనటువంటి ఆధారమును, పద్ధతిని కనుగొనుటకు నూతనమైన విషయము లేన్నియో గాంచుచున్నాము.

భూమిశిస్తులో చేయబోవుమార్పులు ప్రభుత్వమువారు వారికోశ్యనిర్వాహక హోదాలో చేయుచు వాటి అనుమతికై ఈసభవారిఎదుట నుంచెదరు.

మార్జరీ బ్యాంకుకమిటీని వేదిక

మార్జరీబ్యాంకు కమిటీవారినివేదికననుసరించి ఇంతవరకు మార్పులు ఏలచేయలేదని కొందరు సభ్యులు ప్రశ్నించిరి. దీనికిపరిపాలకసంబంధమైన హేతువులుగాక ఇతరములుగలవు. కమిటీవారు వారికున్న కొద్దికాలమునందేరిపోర్టుతయారుచేసిరి. 1914 సంవత్సరము యుద్ధమువలన ధరలు హెచ్చినవిగాన అంతకుముందు అంతకన్న తక్కువగాగాని సమానముగాని యున్నవనియు దానిని ధరలకు ప్రమాణసంవత్సరముగా పెట్టుకొనవలెనని వారు సిఫార్సుచేసిరి. అది అట్లు అయినచో అదిప్రమాణముగా తీసుకోవచ్చును. అది అట్లుకానిచో, అనగా 1914 సంవత్సరమునకుపూర్వమే యుద్ధ సంరంభములకుప్రయత్నముచేయుకాలమందే ఇది ఆరంభమైనచో కమిటీవారు నిర్ణయించినసిద్ధాంతము నిలువజాలదు. ఈవిషయముల పరిశీలించి ఒకనిర్ణయమునకు రాగలిగితిమి. కాని ఇంకను తిరిగి వాటిని ఆలోచించి సరియైననిర్ణయమునకు రావలసియుంటి తిమి

సభ్యులయెదుట నుంచినపుడు ఇంతకాలము మేము వృథాగా చేయలేదనియూ, రైతువారీ రైతుకు గూడా శ్రేయస్కరమైనటువంటివన్నీ వారిమేలు మనస్సునందుంచుకొని రైతున కనుకూలముగ చేసినటుల సభ్యులు తెలియుగలరు.

జమీందారీరైతులు- రైతువారీరైతులు

ఎస్టేట్సు ల్యాండుకమిటీ నివేదిక సందర్భమున కొందరుసభ్యులు మాట్లాడుచూ ఎస్టేటులలోని రైతులందునే మీ ఆవ్యాజకరుణ చూపిరి. రైతువారీరైతులమాట యేమియని యడిగిరి. ఈ ప్రభుత్వము అధికారములోనికి వచ్చినప్పటినుండియూ, రైతువారీరైతుకు జమీందారీరైతుకు, ఇంకా ఇతర మలబారుకాంటి ఇతర టెనెన్యూర్ క్రిందవున్న రైతులకు సమానన్యాయము జరుగునటుల చూచుటకు ప్రయత్నించుచున్నారు. గత సంవత్సరము దేమిషన్లక్రింద 71 లక్షలే పంచిపెట్టబడెననియూ ఈసంవత్సరముగూడా అట్లే చేయుచున్నారనియు అనిరి. అది తాత్కాలికము చేయబడినది. కన్సెషన్లు, ఒకటి నిర్ణయింపబడిన సిద్ధాంతముపైగాని పద్ధతిపైగాని ఇవ్వబడలేదు. అట్టి ఒక నిర్ణయపద్ధతికి సిద్ధాంతమునకు వచ్చుటకు ప్రభుత్వము ప్రయత్నించుచున్నారు. మేము న్యాయపూరితమైనటువంటిని సహేతుకమైన నిర్ణయమునకు వచ్చియుంటిమనియు తలచుచున్నాము. అట్టి యెడ ఇప్పుడు ఏ నిర్ణయమునుగూర్చి చెప్పవలదు కొనలేదు. బషీరు అహమ్మదుగారు మొత్తం ఆదాయంలో సగము పన్నుగా వసూలుచేయు పద్ధతిగూర్చి ముచ్చటించిరి. ఇటువంటి రకపు వసూళ్ళుగాని ఇతరవిధమైన వసూళ్ళపద్ధతిగాని, రెవెన్యూబిల్లులో మారగలదని తెల్పుకున్నాను. క్రుంగి కృశించిపోవుచున్న రైతునుద్ధరించి వానికి తగు న్యాయముచేయుటకు ఈ ప్రభుత్వమువారు ప్రయత్నించుచున్నారు.

భూమినుండి పన్ను వసూలు చేయుచూ ప్రభుత్వము నడుపుటకు డబ్బు లేకుండా పోకుండునట్లునూ చూడవలసి యున్నది. జమీందారు ప్రాంతములలోని రైతు కెట్టి న్యాయము జరిగెనో రైతు వారి రైతునకు అట్టి న్యాయము జరుగునట్లు ప్రయత్నించుచున్నారు.

అనుభవజ్ఞులు కారా?

క్రింటటి సంవత్సరము ప్రధాని ఇచ్చిన ఉపన్యాసము పట్టుకొని మేము అనుభవజ్ఞులు కాపనికొందురనిరి. ప్రభుత్వము ఏర్పరచినపుడు అనుభవము లేక పోయినప్పటికి నేడు ప్రధాని అనుభవజ్ఞులను మించిన ప్రతిభను ప్రదర్శించుచున్నట్లు పరిపాలనవలన తెలుసుకొనవచ్చును. కనుక ఆప్రకటనకిప్పుడు ప్రాధాన్య మొసంగుట గౌరవ సభ్యులకి యుక్తముగాజాలదు. పన్ను విధానమునందు ఒక (గైడెడుసిస్టం) వుండవలెననిరి. ఇక్కంటాక్టు పద్ధతివలెనే కొంత హద్దుఏర్పరచవలెననిరి. పన్ను ఇవ్వగలవాడు కష్టములేకుండా పన్నులు చెల్లించి ప్రభుత్వము సాగుటకు తగు ధనము చేకూరినచో పరిస్థితులు కోరినపుడు, అవసరము కలిగినపుడు ప్రభుత్వము ఇంకా పన్ను తగ్గించుటకు వెనుదీయరు. ఇంతవరకు భూమి పన్ను సందర్భమున తప్పనుమార్గము లవలంబింపబడి రైతుపై భారమైన పన్నులు వేయబడినవి. రైత్వారీ ప్రదేశమునందుగానిజమీందారీప్రదేశమునందుగాని ఈబాధ సమానముగనే యున్నది. రెమిషన్లుయిచ్చియూ, భూమిశిస్తు విధానమును ఒక్కమారుగా మార్చివేసి ప్రభుత్వము పరిస్థితులకు సరిపడుట సులభసాధ్యంగాసేరదు. ముఖ్యముగా ప్రభుత్వ మద్యనిషేధ విధానమునకు కొందరుసభ్యులింకనూ వ్యతిరేకముగ నున్నపుడు ఇది మరి కష్టమగును. ప్రపంచమునందు ఏ దేశమునందైనను, ఏప్రభుత్వముచేనైననూ మద్యనిషేధ మమలులో నుంచుటకన్నవేరు గొప్ప శ్రేయస్సు వుండబోదు.

బంజరుభూములు వ్రాసి ఇచ్చుట

ప్రభుత్వము అధికారములోనికి వచ్చిన వెంటనే బంజరుభూముల వ్రాసియిచ్చుట బీదల శ్రేయమునకుగావని తెలిసి అట్టి కృత్యమును ఆపుజేసిరి. కాని, ముస్లింలకుగాని, హరిజనులకుగాని, తదితరులకుగాని ప్రత్యేకము ఆపు చేయుచున్నామని అప్పుడు తెలిపియుండలేదు. భూముల చిన్నాభిన్నములుగా విభజించుటలో సభ్యులు కొందరు దురభిప్రాయపడుచున్నారు. కొన్ని ఇతరరాష్ట్రములందును ఈ రాష్ట్రమందును గూడా భూమి మరి చిన్నచిన్న భాగములుగా విభజింపబడకుండ ప్రభుత్వములు ప్రయత్నమొనరించుచున్నవి. మాగూలు బీద కుటుంబమున కెన్ని ఎకరము లుండవలెనను విషయముగూర్చి ప్రసంగించిరి. ఒక కుటుంబమునకు 30, 40 ఎకరములైన యుండవలెననిరి.

ఇది సరియైన సూచనగాదు. నేను పర్యటనమునకై వెళ్లినపుడు నెలకు ఒకరూపాయి రెండు రూపాయిలన ఊడిగము చేయుచున్నవారిని చూచితిని. ఒకటి రెండు ఎకరములు కౌలుకర్డుకొని వ్యవసాయము చేయుటకు సిద్ధముగా నున్నామన్న వారికెందరినో చూచితిని. ఈ భూముల వ్రాసి ఇచ్చుటలో ఇప్పుడున్న నిషేధమును తొలగించినపుడు ఆ వ్రాసిఇచ్చిన భూమి ఆతడు తోలుచుటకు వలసిన ప్రభుత్వము శ్రద్ధవహించెదరు. భూములు వారికి వ్రాసి ఇచ్చుటతోడనే అవతల పెట్టుబడి ఇచ్చి భూమిని ఎప్పుడు వశపరచుకొందమా యని మార్చున్నటువంటి ఋణదాతలు గలరు. అవి భాగ్యవంతుల చేతులలోనికి వచ్చుచున్నవి. అందుచేతనే అటుల జరుగకుండనుండుటకు ప్రభుత్వమానిషేధము సమలునందుంచిరి. భూములు బీదలకువ్రాసి ఇవ్వనందువలన భాగ్యలు గూడా మాకు తెలుసును. కాని భూమి వ్రాసి పుచ్చుకొని తరువాత ఋణదాతకు బాకీక్రింద కట్టివేయునప్పటికన్న పడుకష్టముతో పోల్చిచూచిన భూమి ఇవ్వక పోవుటవలన పడు కష్టము తక్కువ యని చెప్పదనును. బీదప్రజలకు వ్యవసాయమునకు భూములివ్వవలెనని ప్రభుత్వము బాంధించుచున్నారు. కాని అందు కొంత హద్దు అవసరము. వేలకొలది ఎకరములు వ్యవసాయము చేయదగ్గవి ప్రభుత్వ లెక్కలలో లేనివి నేను మాచి యుంటిని. వీటినిగూర్చి ప్రతిజిల్లాలోనూ ఎంతభూమి ఇటుల వున్నదో తెలుపవలసినదని జిల్లాఅధికారులకు వ్రాసియుంటిమి. ఇంకనూ సమాధానములు మాకు చేరలేదు. అవిచేరినపిదప ఇందు చేయవలసిన దేదియో నిర్ణయించెదము.

భూముల కాలనైజేషనుపద్ధతి

భూముల కాలనైజేషనుపద్ధతిగూర్చి కొంతమందిసభ్యులు ప్రసంగించిరి. ఈ పద్ధతి త్వరలో ఆచరణయందుంచుటకు ప్రభుత్వము ప్రయత్నించుచున్నారు.

సహకారసంఘములచట్టము-మార్పు

అప్పుఇచ్చు ఋణపద్ధతులగూర్చి ఒకరు తెల్పిరి. ఈవిషయమై ప్రభుత్వము అశ్రద్ధవహించలేదు. ప్రస్తుత సహకారసంఘముల చట్టమును పూర్తిగా సరియైన పద్ధతులపై పునరుద్ధరించుటకు రైతునకు పరపతికలిగి ఆతడు భూమిపన్ను చెల్లించుటకునూ, భూమిని కోల్పోకుండుటకునూ, తగు ప్రయత్నములుచేసి మార్పులుచేయుటకు ప్రభుత్వమువారొక సంఘమును ఏర్పరచిరి. ఈ సంఘమువారు త్వరలోనే తమపని ప్రారంభింపనున్నారు.

పోరంబోకులు అమ్మివేయుట

పోరంబోకులు అమ్మివేయబడుచున్నవని కొంద రాక్షేపించిరి. వ్యవసాయమునకు పనికి వచ్చు భూములు వ్రాసియిచ్చుట ఆపుచేయుటతో ఈ పోరంబోకులుగూడా ఆపుచేయబడినవి. ఏ పోరంబోకునూ అమ్మబడుటలేదు. అదివరకు కలుపుకొనబడిన పోరంబోకులు, అమ్మివేయబడిన చెరువుగట్టులు, చెరువులు స్వంతఆస్తిగాచేసుకోబడ్డవే. అన్నియూ గూడా పబ్లికు ప్రాపర్టీగా రాబోవు బిల్లునందు చేయబడగలవు. అటుల పోరంబోకుల స్వాధీనపరచుకొన్నభూమి తిరిగి స్వాధీనము చేసుకోబడును. ఎవరైన వశపరచుకొనుచున్నారని తెలిసినచో అట్లు చేయకుండ ఉత్తరువులు ఒసగబడెను.

నిరుద్యోగనివారణ

చదువుకొన్న నిరుద్యోగులు ప్రభుత్వమునకు వర్తకసంస్థలకు, సర్విస్ చేయుటకు ఉదయాస్తమానములు దరఖాస్తులు పెట్టుకొనుటతో సరిపెట్టుకొనుటగాని దూరప్రదేశములకు ధైర్యముతో పోయి సుక్షేత్రమువంటిభూముల వ్యవసాయమొనర్చి జీవించుటకు వెనుదీయుదురు. నేను ఈ మధ్యను ఏజన్సీ ప్రాంతములకు పోయినపుడు బంగారమువంటి భూముల చూచితిని. అచ్చట మలేరియాభయమేతప్ప మరి ఇతరబాధ ఏమియు లేదు. అచ్చట వుండుట కలవాటు చేసికొనిన ఎట్టిబాధలను బాధింపజాలవు. నాతో కూడా ఒక శాసనసభ్యుడు వచ్చుచుండగా ఒక పురపాలక సంఘాధ్యక్షుడాతనిని మలేరియాప్రాంతములకు పోవుచున్నాడవియా మళ్లి తిరిగి రాదలచుకొనలేదా యనియు అడిగెను. చదువుకొన్న పెద్దపెద్దవారే ఇటువంటి అభిప్రాయములతోనున్న, నిరుద్యోగసమస్య యెట్లు బాసిపోగలదు? ఇంగ్లీషువారు ధైర్యముతో దూరదేశముల పోయి అడవులకు మనుష్యసంచారము లేని భూముల నాక్రమించిరి. అట్లే యువకులు ధైర్యమువహించి సుక్షేత్రముల వ్యవసాయము చేసి జీవించవలెను. మైలాపూరులో ఉన్న దోమలకన్న అచ్చటిదోమలు పెద్దవి గావు. చదువుకొన్నవారను నిరుద్యోగులకు పని కల్పించుటకు ప్రభుత్వమువారు సహాయముచేయగలరు. ఇట్లనుచున్నానని మిగిలినవోట్లు ఉద్యోగమునకు ప్రయత్నము చేయరాదనుటలేదు. వారికి ధైర్యము ఉండవలెననియు సర్విస్ చేయవలెను బుద్ధిమాన వలెననియు, గ్రామములకు పోవుటకు వెనుదీయరాదనియు తెలుపుచున్నాను.

నీటి వసతులు

చిన్న నీటివసతులు వ్యవసాయ ఆధారములు నిర్లక్ష్యము చేయబడెననియూ కొంద రాక్షేపించిరి. దీనిని ఈప్రభుత్వమువారొక్కరే లెక్కచేయకపోలేదు. 150 సంll లుగ అవి నిర్లక్ష్యము చేయబడుచున్నవి. ప్రభుత్వము బాగుచేయించుచు గదా యని అశ్రద్ధచేసిన అవి అట్లే యుండగలవు.

వీటిని బాగుచేసినచో ఎక్కువపంట పండిన పన్ను ఎక్కువవు నను ఉద్దేశముతో నిర్లక్ష్యము చేయుటహేతువు కలదు. చేతనైనంతవరకు ప్రభుత్వము ఈ విషయమున చేయగలదు. ప్రజలు గూడా ఎక్కువశ్రద్ధ వహించి వాటిని బాగుచేయవలెను. భూములుబీడుఏయేతరగతికి చెందినవాటియందున్న లోటులతొలగించుటకు సర్వవిధముల ప్రయత్నమొనరింపబడుచున్నది. కుడిమరమ్మతుచట్టము విఫలమైనది. దీనికి వెనుకటి ప్రభుత్వమువారి విధానమే కారణము. చిన్నజలాశయముల బాగుపరచవలెను ఆఉద్దేశము వారియందు ఉద్భవింపజేసి వారివిధిని గుర్తించుటకు ప్రభుత్వమువారు ప్రయత్నించుచున్నారు. భారత ప్రభుత్వ ఎక్స్చేంజి పద్ధతి ఎంతనష్టదాయకముగ నున్నదో రిజర్వుబ్యాంకు వ్యవహారముగూడ నట్లేయున్నది. ఎక్స్చేంజి పద్ధతివలన గలుగు నష్టము నిర్లక్ష్యము చేయదగినది గాదు. ఈప్రభుత్వము అధికారమునందున్నచో భారతప్రభుత్వచట్టములోని ఒక కన్యులేమనుప్రకారము పంటల ఉత్పత్తి, విభజన, అమ్మకము సక్రమమార్గములందుండుటకు సర్వవిధముల ప్రయత్నించుచుండు

నేటి దినచర్య

అబ్కారీశాఖపరిపాలనను గురించి చర్చ

ప్రశ్నోత్తరములు

మదరాసు, మార్చి 16:—

మదరాసు లెజిస్లేటివు ఎస్సెంబ్లీ నేడు మధ్యాహ్నము 3 గంటలకు తిరిగి సమావేశమైనపుడు అబ్కారి శాఖ గ్రాంటును గురించి చర్చ జరిగెను.

యథాశక్తిని నేడు గూడ ఆసభా కార్యక్రమము ప్రశ్నోత్తరములతో ప్రారంభమయ్యెను. ఆసందర్భమున నీ క్రింది ప్రశ్నోత్తరములు జరిగెను.

వెల్లూరు జెయిలులో ఖయిదీ

ప్రధానమంత్రి ఎం. సి. రాజాగారిప్రశ్నకు సమాధానమొసగుచు, వెల్లూరుజెయిలులో నొక (బి) తరగతి స్త్రీఖయిదీయొక్క మంగళసూత్రమును, జెయిలు అధికారులు తీసివేసిరను ఆరోపణ పూర్తిగ అసత్యమని ప్రకటించిరి.

మినిస్టీరియలుసర్విసులు - రిటైరింగు వయస్సు

అక్రం ఆలీసాహెబుగారి ప్రశ్నకు మంత్రిగారు సమాధానమొసగుచు, ఇంతవరకును మినిస్టీరియలు ఉద్యోగులకుమాత్రమే వర్తించునట్టి 55 వత్సరముల వయస్సున రిటైరుకావలెనను నిబంధనను, మినిస్టీరియలు సర్విసులకుగూడ ఇటీవల వర్తింపజేయుము ఉత్తరువులగావించిరని తెలిపిరి.

కాపీస్టులకు ప్రావిడెంటుఫండు

కె. పి. యజ్ఞేశ్వర శర్మగారి ప్రశ్నకు లాశాఖమంత్రిగారు సమాధానమొసగుచు, కోర్టు కాపీయిస్టులకు ప్రావిడెంటుఫండు నేర్పరుప ప్రభుత్వమువారు తుత్తరువులు గావించిరని తెలిపిరి.

హిందీప్రతికూలఖయిదీ బి- తరగతి

బి. భక్తవత్సలం నాయుడుగారి ప్రశ్నకు లాశాఖమంత్రి సమాధానమొసగుచు, శ్రీరిరుత్తం అను పత్రికసంపాదకుడగు ఎం. ఎస్. ముత్తుకుమారస్వామి పావలూరుగారు హిందీ ప్రతికూలోద్యమము సందర్భరమున చెన్నపురి మేజ్రీటుచే శిక్షింపబడి తాత్కాలికముగ జెయిలులో బి- తరగతియందుంచుటకు వుత్తరువు చేయబడెననియు దరిమిలాను ప్రభుత్వమువారు ముద్దాయియొక్క స్థితిగతులను అధికారులద్వారా తెలిసికొని, నిబంధనలప్రకార మాతనిని సి- క్లాసునందుంచుటకు వుత్తరువుగావించిరనియు, దానికట్టి అసమ్మతియును రాలేదనియు దెలిపిరి.

బర్మా - మదరాసు వర్తకపు ఒడంబడిక

పరిశ్రమలశాఖమంత్రిగారు, ఎ. వేదరత్నం పిళ్లెగారి ప్రశ్నకు సమాధానమొసగుచు, మదరాసు - బర్మా వర్తకపు ఒడంబడికలను తిరిగి మరికొంతకాలమునకు వర్తించువట్లు "రిన్యూ" చేయుటమయమై రాష్ట్రీయ ప్రభుత్వమువారు కేంద్రప్రభుత్వమువారికి వ్రాసిరనియు, వారా విషయము నిపుణులచురుకుగ నాలోచించుచున్నట్లు వార్తాపత్రికల వార్తలవలన తెలియుచున్నదనియు, ఈలోగా ఈరాష్ట్రములోని వ్యవసాయక పదార్థముల ధరల కాపాడువిషయమును గురించి రాష్ట్రీయ ప్రభుత్వమువారాలోచించుచున్నారనియు దెలిపిరి.

స్వామిగారు:— రాష్ట్రీయప్రభుత్వము వారేమని కేంద్రప్రభుత్వమువారికి తెలిపిరి?

బి. ఎస్. మూర్తిగారు (పార్లమెంటరీ కార్యదర్శి):— చెన్నరాష్ట్రీయ పదార్థములకు తగిన రక్షణమొసగవలెననిరి.

వర్షములులేకపోవుట వరదలు

వర్షములు లేకపోవుటమూలమున కలిగిననష్టములకు ప్రభుత్వమేమి యొనరించిరని ఒకరనిరి. ఇచ్చట ఆయాజిల్లాలయందు ఒసగబడినశిస్తు మినహాయింపులు, తగ్గింపులు, ఇతర సౌకర్యములగూర్చి పట్టానిచనిరి. పంటపూర్తిగా పండికోతకుసిద్ధముగానున్నపంటను వరద కొట్టుకుపోయినచో ఆనష్టమును ప్రభుత్వమువారు పూడ్చగలరా? పొందినసష్టముతేను ప్రభుత్వము తిరిగి ఇవ్వవలెననుట సమంజసముగాదు అటుల ఇవ్వలేగు. ఎంతసహాయముచేసినను ఆనష్టపోయినవారల ప్రభుత్వము సంతృప్తిపరచలేదు. అయినను చేతనైనంతవరకు సహాయమొనర్చితిమి కరవువచ్చినప్రదేశములందు చరకాఅభివృద్ధిచేయమని కొందరను ప్రభుత్వమువారు చరకాఅభివృద్ధికి నేతపరిశ్రమ అభివృద్ధికి సహాయమొనరించుచున్నారు. వర్షములుపోయిన జిల్లాలయందు రెవెన్యూబోర్డు మెంబర్లు సందర్శించివచ్చిరి. ఈ సందర్భమున కొన్నిచోట్ల శిస్తులు మినహాయించారు. తగ్గించియు పనుల కల్పించియు అనేకవిధముల తగు సౌకర్యము లొనరించితిమి. ఇంతకన్న ఏ ప్రభుత్వము చేయజాలదు. ఇదివర కేప్రభుత్వమువేసి యుండలేదు. అనిరి.

రెవెన్యూమంత్రిగా కొనసాగిన సమాధానమును విన్నతరువాత తాము కోలతీర్మానము నుపసంహరించుకొనుచున్నామని అప్పారురైపిళ్లగారనిరి.

ల్యాండు రెవెన్యూ క్రిందఉన్నదు 24,45,600 గ్రాంటుకు సభవారియెదుట అధ్యక్షునిచే ఓటుకు పెట్టబడి అంగీకరింపబడెను. సభ పూర్తియగునప్పటికి గం 7-15 అయెను. తిరిగి నేడు 8 గll లకు సభ సమావేశమగును

అమ్మకపుపన్నుకు ప్రాతికూల్యము

గుంటూరువర్తకుల తీర్మానము

పట్టణములో సంపూర్ణముగా హరతాళము

గుంటూరు, మార్చి 16:—

నిన్న సాయంత్రము వర్తకులందరును ఏలూరు బజారులో సమావేశమై ప్రస్తుత అమ్మకపుబిల్లు ఉపసంహరించుకొనబడవలెననియు, బడ్జెటు నందు లోటున్నచో దానిని పూడ్చుటకు ప్రభుత్వోద్యోగుల జీతముల నింకను తగ్గింపవచ్చునని యు తీర్మానించిరి. అమ్మకపుపన్నుకు అసమ్మతి తెలుపుటకుగాను వర్తకులందరు హరతాళము చేయుచున్నారు. ఈ సందర్భమున జరిగిన సభకు డి. నరసింహంగారు అధ్యక్షత వహించిరి.

(స్వ. వి.)

ఇండియా - ఇంగ్లాండు ఒడంబడిక

22 వ తేదీన ప్రకటింపబడును

ఢిల్లీ, మార్చి 16:—

ఇండియా ఇంగ్లాండు వర్తకపు ఒడంబడిక రెండు దేశములలోను మార్చి 22 వ తేదీన ప్రకటింపబడునని యు, అసెంబ్లీలో దానిపై చర్చ మార్చి 27 వ తేదీన జరుగునని యు తెలియుచున్నది. లేదా ఆర్థిక చట్టము చర్చ ముగియగనే దీనిపై చర్చ జరుగవచ్చును. కొనిటారిఫులేటు మార్పులు క్రొత్త ఆర్థికవత్సరం ప్రారంభమునుండి అమలు జరుగుటకై అసెంబ్లీలో ఓటింగు యీనెలాఖరులోగా ముగియును. ప్రత్తి, కాగితం, మెగ్నీషియం, క్లోరైడు, నక్కెం, ప్రత్తివస్త్రముల గూర్చిన ఐదు టారిఫుచట్టములు మార్చి 31 వ తేదిలోగా అసెంబ్లీలో ప్రవేశపెట్టబడును. (అ. ప్రె.)

గాంధి మహాత్ముని పత్రికలు

అహమ్మదాబాదునుండి ప్రకటింపబడును

అహమ్మదాబాదు, మార్చి 16:—

మహాత్ముని ఆంగ్లవార పత్రికయగు హరిజనబంధు అహమ్మదాబాదులో నవజీవన ముద్రణాలయమున ముద్రింపబడి అహమ్మదాబాదునందు ప్రకటింపబడునని తెలియుచున్నది. ఢిల్లినుండి మహాత్ముడు రాజకోట తిరిగి వచ్చిన తరువాత ఈ రెండుపత్రికలను కలిపి యొప్పటినుండి ప్రకటింపవలెనను విషయము నిర్ణయింపబడును. (యు. ప్రె)

జయపూరు సంస్థానంలో అరెస్టులు

26 మంది వలంటీరులను అరెస్టుచేయుట

జయపూరు, మార్చి 15:—

వారినారాయణరథి జయసింగర్లనాయకత్వంక్రింద రెండుజతల వలంటీర్లు 26 మంయీవాళ్ల మధ్యాహ్నం జోరబబూరులో సత్యాగ్రహం చేశారు. పోలీసువారు వారినందరిని అరెస్టుచేశారు. వీరు 11 మంది రయితులు. వీరు షేకావతిజిల్లా నుంచి వచ్చారు. తక్కిన 15 మంది జయపూరునగరవాసులు. సత్యాగ్రహం జరిగినపుడు చాలామంది ప్రజ లక్కడచేరి హర్షధ్వనులు చేశారు. (యు. ప్రె.)

బొంబాయి కాంగ్రెసు సోషలిస్టుల రాజీనామా

బొంబాయి, మార్చి 15:—

భారత కాంగ్రెసు సోషలిస్టుపార్టీ సభ్యులు చాలామంది రాజీనామాల నిచ్చారన్న వార్త నిజంకాదు. ఆరుసురుమాత్రమే రాజీనామాలు నిచ్చారు. వారుకూడా రాజీనామాలను రద్దుచేసుకుంటారని నేను నమ్ముతున్నాను అని కార్యదర్శి ఎం. ఆర్. మాసానీగారు ప్రకటించారు (అ. ప్రె.)

బ్రిటిషు-జర్మను పారిశ్రామిక సమితుల సంప్రతింపు

కలోన్, మార్చి 15:—

బ్రిటిష్ పారిశ్రామికసమితి ప్రతినిధులు జర్మను పారిశ్రామికసమితి ప్రతినిధులతో నేటి ఉదయం సంప్రతింపులు ప్రారంభించిరి: (రూటరు)

ఈజిప్టు ప్రతినిధుల రాకపై విందులు

మహాత్మునితో సంభాషించుట

అబ్దుల్ గఫూరుఖానుగారి పయనము

ఢిల్లీ, మార్చి 15:—

ఈజిప్టు ప్రతినిధులు లక్నోనుంచి ఎల్లుండి 17 వ తేదీని ఢిల్లీ వస్తారు. ఆనాడు భూలాభాయి దేశాయిగారున్నూ 19 వ తేదీని పౌరులున్నూ వారికి విందుచేస్తారు. 18 వ తేదీని జవహర్‌లాలుగారు ఢిల్లీవస్తారు. ఈజిప్టు ప్రతినిధులు ఆనాడే మహాత్మునితో సంభాషిస్తారు.

సరిహద్దుగాంధి ఖాను అబ్దులుగఫూరుఖానుగారు యీవాళ్ల సాయంకాలం పెషావరు వెళతారు. (అ. ప్రె)

స్థానికవార్తలు

బైనాను నూతనరెట్టివాడటిను:— 1939 సంll మార్చి నెల 17 వేదీ శుక్రవారము సాయంకాలము 6-15 గంటలకు బదరికాశ్రమమునుండి వచ్చేనీయున్న శ్రీ ఉభయవేదాంతిస్వాములవారు ఢగర్లతాకాలక్షేపము ఆంధ్రమున వైదికధర్మప్రచారమును (148-5 మింటుస్ట్రీటు) జరుపుదురు.

మద్రాసు కార్మికసంఘము:— పై సంఘమువారి యాజమాన్యమున రేపు 17 వ తేది సాయంకాలము 5 గంll లకు వాకింగుపార్కునందు శ్రీయుతులు టి. వి. కల్యాణసుందరమొదలియార్ గారి అధ్యక్షతను బహిరంగసభ జరుగును వి. షక్కరయ్యచెట్టియార్ గారు మరిపెక్కమంది చూళైమిల్లు సమ్మెగురించి ఉపన్యసించెదరు.

త్యాగరాయనగర్ సోషల్ క్లబ్బు:- త్యాగరాయనగరు సోషల్ క్లబ్బు సహాయార్థము త్యాగరాయ సోషల్ క్లబ్బు ఆవరణ యందు రేపు (17 వ తేది) సాయంకాలము 6 గంటలకు సంగీత రత్నాకర అరియకూడి రామానుజ అయ్యంగారు, వారి బృందము యొక్క గాన సభ జరుగును, మరియు బుధవారము (22 వ తేది) శ్రీమతి బాలసరస్వతి ఆమె బృందము యొక్క భరతనాట్యము జరుగును.

రాకపోకలు

మదరాసు, మార్చి 16:—

గౌll బి. గోపాలరెడ్డిగారు (స్థానికపరిపాలనా మంత్రి) త్రిపురినుండి నిన్న సాయంకాలము మదరాసు వచ్చిరి.

సర్ యం. వెంకటసుబ్బారావుగారు నిన్న రాత్రి వాల్తేరు వెళ్లిరి.

విద్యాశాఖ డైరెక్టరు ఆర్. యం. ప్ర్యాథమ్ గారు నిన్నరాత్రి మంగళూరు వెళ్లిరి.

పర్లాకిమిడి మహారాజుగారు బొంబాయి నుండి యీ దినము ఉదయము మదరాసు వచ్చిరి.

ఆరోగ్యప్రచారము:— రేపు (17 వ తేది) సాయంకాలము 6-30 గంllలకు దక్షిణ ప్రాంతమందు ఓల్డుబరియుల్ గ్రౌండ్సు ఐస్ హౌస్ రోడ్డునందు "కీటిసరఫరా" గురించియు, ప్లవర్సురోడ్డు, స్వామినాయకన్ చేరియందు "మసూచికము" గురించియు, తిరువల్లిక్కేణి కార్పొరేషన్ విద్యాలయమందు చలనచిత్ర ప్రదర్శనము ఉపన్యాసములు గావింపబడును ఉత్తరప్రాంతమందు పులియంతోప్ వెనీరియల్ క్లినిక్‌నందు, "క్షయ" గురించియు, రాయపురం వైద్యాలయమందిరమందు "దేహపారిశుద్ధ్యము" గురించియు ఉపన్యాసములు గావింపబడును 4 గంllలకు వామర్కెట్‌పేట, మోడల్ లైనునందు "శిశురక్షణ" గురించి ఉపన్యాసమును 6 గంటలకు జార్జిటౌన్ శిశుఆరోగ్యకేంద్రము నెం. 44 అమ్మన్ కోయిల్ వీధియందు "దేహపారిశుద్ధ్యము" గురించి మాజికులాంతరు ప్రదర్శనము గావింపబడును.

శాసనసభ్యులహక్కులు

ముస్లిముఇండిపెండెంటు పార్టీనాయకుడు భంగపరిచెననుట

బీహారుఎసెంబ్లీవారినిన్నయము

పాట్నా, మార్చి 15:—

గతహోలీపండుగలలో ముజఫర్‌పూరుజిల్లాయందుజరిగిన హిందూమహమ్మదీయులకలహములలోఒకడు మరణించెను. చాలమంది గాయపడిరి ఇందువిషయమై సభ్యులు అడ్జోర్నమెంటు ప్రతిపాదనము గావింపదలచిరి. అధ్యక్షుడు ప్రతిపాదనము నంగీకరించెను. చర్చ రేపుజరుగును.

శాసనసభవారిహక్కులు

ప్రతిపక్షవర్గ నాయకత్వమును గూర్చి గవర్నరుకును

మహాత్ముని నాయకత్వము

కాంగ్రెసు ఐకమత్యము

త్రిపురి గుణపాఠములు

శ్రీ కాశేశ్వరరావుగారి అభిప్రాయములు

చెన్నరాష్ట్ర ప్రభుత్వ ప్రధాన పార్లమెంటరీ కార్యదర్శి శ్రీఅయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారు త్రిపురి కాంగ్రెసు మహాసభను గూర్చి ఈక్రింది విధముగ మా ప్రతినిధితో చెప్పిరి.

త్రిపురి కాంగ్రెసువల్ల మహాత్మగాంధియొక్క ప్రతిష్ఠ, నాయకత్వము అనేకరెట్లు ఇనుమడించినది. రాజకోట సంస్థాన ప్రజలయొక్క జన్మస్వత్వములకై ఆయన పలికిన ఉపవాసదీక్ష ఫలించి, రాజప్రతినిధి జోక్యముకలుగజేసుకొని రాజకోట స్థానాధీశునిచేత మహాత్మగాంధికి లోబడునట్లు చేసిన వ్యవహారమువలన బ్రిటిషు సామ్రాజ్యవాదులకు, భారతజాతియొక్క నాయకుడగు మహాత్మ గాంధియందు ఎంతభయముకలదో నిరూపణమైనది. గాంధిమహాత్మునియొక్క ప్రాణములయందు భయముతో మేము త్రిపురికాంగ్రెసుకు వెళ్లితిమి. 8 రాష్ట్రములలో కాంగ్రెసు మంత్రిపదవులను త్యజించి నిశ్చయముతో జెళ్లితిమి. అట్టి ఆపత్తు తొలగి మన నాయకుని ప్రాణము దక్కుటయే గాక, ఆయన తలపెట్టిన సంకల్పము సిద్ధించి మన కాంగ్రెసుయొక్కయు, మన నాయకునియొక్కయు, మన భారతజాతియొక్కయు గౌరవము చాల వృద్ధిచెందినది.

రెండవ విషయము మహాత్మ గాంధియొక్క ఇష్టమునకు వ్యతిరేకముగ సుభాషు బాబు అధ్యక్షుడుగ ఎన్నుకొనబడినప్పటికిని కాంగ్రెసు మహాసభకు పోయినమ్మట ప్రతినిధులందరును ఆ పొరపాటును గ్రహించి మహాత్మ గాంధి నాయకత్వమే తమకు కావలెనని గట్టిగ నిరూపించిరి. బోసుగారు కాంగ్రెసు అధ్యక్షుడైనప్పటికిని, ఆయనయందు దేశమునకు చాల గౌరవమున్నప్పటికిని, ఆయన ఆరోగ్యవంతుడు కావలెనని దేశ మెదురు చూచుచున్నప్పటికిని, కాంగ్రెసుమహాసంస్థను సక్రమముగా నడపి, దేశమును గమ్యస్థానమునకు గొనిపోవు మహానాయకుడు గాంధి యొక్కడే యని త్రిపురి కాంగ్రెసులో నిశ్చయింపబడినది.

సామ్యవాదుల యొక్కయు, ఇతరుల యువకులయొక్కయు ఉత్సాహమునకు నా కెట్టి ఆక్షేపణయు లేదు. కాని, గాంధియొక్క సత్య, అహింసలపైనజరుగుచున్న స్వాతంత్ర్య విప్లవ మేమన, దేశమున కవుసరమైన మార్గమని త్రిపురి, కాంగ్రెసులో తీర్మానింపబడినది.

త్రిపురి కాంగ్రెసులో జరిగిన తీర్మానమునకు సుభాషుచంద్రబోసుగారికి వ్యతిరేక అభిప్రాయమున్నను వర్కింగు కమిటీని నిర్ణయించుటకు తనకు గల అధికారము సంకుచితపరుపబడినప్పటికిని బోసుగారు ఆ తీర్మానమును మనఃపూర్వకముగ అంగీకరించి తమ అధ్యక్షపదవికి రాజీనామా యివ్వకుండుట వలన బోసుగారు దేశమునకుఉత్కృష్టమైనసేవజేసినవారయినారు.

అందువలన కాంగ్రెసు యొక్క అన్ని పక్షములలో ఐక్యత ఏర్పడుచున్నది.

కాంగ్రెసు వారులలో నెట్టి భేదాభిప్రాయము కల్గినను ఉపయము వచ్చినప్పుడు ఏకోభిప్రాయముగ వాని నన్నిటిని సమన్వయము చేసికొని మనము ఐక్యత బొందగల మను పాఠమును త్రిపురి కాంగ్రెసు మన దేశమునకే గాక మన శత్రువర్గమునకు కూడ స్పష్టపరచినది.

వాయవ్య సంవత్సరము మన స్వాతంత్ర్య పోరాటమందు మిగుల జయప్రదము కాగలదని ఆశించు చున్నాను ముఖ్యముగ స్వదేశ సంస్థానములందలి ప్రజల యొక్క జన్మ స్వత్వములు సంరక్షింపబడి, వారి యాశయములు సఫలము కాగలవని నమ్ముచున్నాను. బహుశః, ఇదే చేపను మనమీదబడకుండుటకు బ్రిటిషు సామ్రాజ్యవాదులు జంకవలసియే నా యభిప్రాయము. ఈజప్పుదేశమునుండి జాతీయస్వతంత్రపక్ష మగు పార్టియొక్క నాయకవర్గమువారు మన కాంగ్రెసు మహాసభకు రాయబారముగవచ్చుట కదు ముద్యోగమైనవిషయము. వారిదేశములో మహమ్మదీయులకును క్రైస్తవులకును సామరస్యము కుదిర్చి, ఐకమత్యములో పోరాడి బ్రిటిషు సామ్రాజ్యవాదులమంచి చాలావరకు స్వతంత్రము లాగుకొన్నారు. మనముకూడ మతభేదములనువదలి ఐకమత్యముతో పోరాడి మనజాతీయ స్వాతంత్ర్యమును సంపాదించుకొనవలెనన్న వారి చ్చినసలహా మిక్కిలి అమూల్యమైనది. తోడి ముస్లిము లైన జిన్నాగారిచే నడుపబడుచున్న ముస్లింలీగుకు పోకుండా గాంధిమహాత్ముచిచే నడుపబడుచున్న కాంగ్రెసుమహాసభకేవచ్చి మన జాతీయ మహాసభకు కాందు పులకును, ముస్లిములకును, తక్కిన అన్ని మతములవారికిని నిజమైన ప్రతినిధిసభ యని ఈ పట్ల రాయబారులు తమ నమ్మకమును వెల్లడి చేసియున్నారు. మహాత్మగాంధి ఒక్క భారత దేశముయొక్క స్వాతంత్ర్యోద్యమ నాయకుడే గాక యావత్తు ఆసియాఖండముయొక్క స్వాతంత్ర్యోద్యమమునకుసాయపడుగపరిగణింపబడుచున్నాడు. మన దేశీయమహాసభ మానవస్వాతంత్ర్యమునకై పోరాడుచున్న మహాసంస్థగ పరిగణింపబడుచున్నది. దేశీయమహాసభ పర్ధిల్లుగాక!"

అచరణయందున్న విషయము తీర్మానరూపమున స్థిరపడినది

సుభాషచంద్రనిసంకల్పబలమే వారిని కావాడినది

గౌ. ప్రకాశంపంతులుగారి అభిప్రాయములు

చెన్నపురి, మార్చి 15:—

చెన్నరాష్ట్రప్రభుత్వపు రెవిన్యూమంత్రి గౌ॥ టి. ప్రకాశంపంతులుగారు త్రిపురికాంగ్రెసు మహాసభావిశేషములనుగురించి మా ప్రతినిధితో నిట్లు చెప్పిరి:—

"కాంగ్రెసుమహాసభయందు ఆమోదింపబడిన ప్రధానతీర్మానము (గోవిందవల్లభపంతుగారి తీర్మానము)ను గురించిహవ చెప్పదగిన అపార్థగ్రహణవిషయ మేమీన్నీ లేదు. గాంధిమహాత్ముడు కాంగ్రెసువారాయకర్తవ్యమువహించిన దా ప్రతి కాంగ్రెసుఅధ్యక్షు డేవిధముగ వాచరించుచుండెనో దానినే వ్రాతమూలకముగ అతీర్మానమందు స్థిరపరచిరి. పక్షభేదములు, వాదోపవాదములు ఎప్పుడూ ఉండనేయున్నవి. నేడువిక్రోత్తరారు. రుదినిర్ణయములు జరిగినంతనే వానియందలి వా విభేదములు సమయుచుండెడివి. త్రిపురియందు నిర్ణయములవరకు రాకుండగనే అభిభేదములంతరించెనని చెప్పవచ్చును.

గాంధిమహాత్మునియొక్క ఉపదేశమును వారు కాంగ్రెసుకు రాజాలకపోవుటయును నీకును విషయములను చాలవరకు పెద్దపెద్ద సమస్యలను పయితము సులభముగ చిక్కుబడినవి. రాష్ట్రపతిసుభాషుబాబు తాను జీవలేని స్థితియందుండిన్నీ తనశరీరమును, మనస్సును మిక్కిలి శ్రమింపచేసికొనెను. అంశిపరశైనను వారు సభాకార్యక్రమమునుసర్వర్తించి, ప్రమాదమునుండెబయల్పడు లెంతయో మెచ్చదగినవిషయము ఆయనసంకల్పబలమే ఆతనిప్రాణముల రక్షించెనని చెప్పవలెను. ఈశ్రమను, ఈభావమును వహించవలదని వారిని వారించి విభేదములయినవాయకులంచరకును వారి దేహస్థితి ఎంతకూడా ఆందోళనను కలుగజేసెను. అట్లయ్యును వారు నిరుత్సాహముగ బయలు దేరి భగవంతుని ఫు న్న ము తి ఫు రొనియ్యా చిన విషయము."అనిరి.

పంజాబుఆదాయవ్యయ పట్టిక

ఎసెంబ్లీలోవిమర్శలు

బెగమ్‌షాహనవాజ్‌కు సలి ప్రత్యుత్తరము

లాహోరు, మార్చి 14:—

నేడు పంజాబుఎసెంబ్లీలో బడ్జెటుపైచర్చ ప్రారంభమయ్యెను. కార్యనిర్వాహకశాఖనుండి న్యాయశాఖనుదేరుచేయవలెననిచౌదరీ మహమ్మద్ హుసేనుగారు కోరిరి. ప్రభుత్వశాఖలలో లంచగొండితనము ప్రబలియుండ్రనియు, ముఖ్యముగా పోలీసుశాఖ చాల అధ్వాన్నముగ నుండెననియు, పూర్వప్రభుత్వము లెట్లు నిరంకుశముగా ప్రవర్తించుచుండెనో యిప్పుడుగూడ ప్రభుత్వము వారట్లే ప్రవర్తించుచుండి రనియు ఆయన చేప్పెను.

బెగమ్‌షాహనవాజ్‌కు సతి

హర్లమెంటరీ కార్యదర్శియగు బెగమ్‌షాహనవాజుగారివిమర్శలకు ప్రత్యుత్తరముగనెను. ఇతరరాష్ట్రములకంటెపంజాబుఆదాయము చాల తక్కువ. అట్టిస్థితిలో దేశాభివృద్ధికరమగు శాఖలకు వారు 3 కోట్ల 44 లక్షలు ఖర్చుపెట్టిరి. ఈవిషయము అభినందనీయముకాదాయని ఆమె యడిగెను. ఆర్థికవిషయములు మనోహరలాల్ గారిచేతిలో నుండుటవలన రాష్ట్రము సురక్షితముగా నుండగలదనియు, మనోహరలాల్‌గారిని కాంగ్రెసుసభ్యుడగు కృష్ణగోపాలదత్తుగారుగూడ ప్రశంసించియుండిరనియు ఆమెచెప్పెను. ఖర్చు 12 కోట్లనుండి 10 కోట్లకుతగ్గించవలెనని విమర్శకులు అడుగుచున్నారు గాని ఏశాఖనైనా తీసివేసినచో ఖర్చుతగ్గింపవీలులేదని ఆమె చెప్పెను. సభ్యుల సలహాలను ప్రభుత్వమువారు జాగ్రత్తగా వాటిలో చింతురని ఆమె చెప్పెను. (అ. ప్రె.)

పాలస్తీనా సభ

అరబ్బులప్రతినిధులతో బ్రిటిష్‌ప్రతినిధులు మాట్లాడిరి

బ్రిటిష్‌వారి తీర్పునిర్ణయములు తయారగుచున్నది

లండను, మార్చి 14:—

పాలస్తీనా అరబ్బులతరపున యీరాష్ట్రమునుండియు, సౌదీ అరాబియానుండియు, ఇరాకునుండియు వచ్చిన ప్రతినిధులతో బ్రిటిషుప్రతినిధులు నేడు మాట్లాడిరి. ఇవాళే కట్టకడపటి సంప్రతింపు సమావేశం. బ్రిటిషువారు తమకులోచిన వ్యవహార పరిష్కార నిర్ణయములను తయారుచేయుచున్నారు. (యూటరు)

చెన్నరాష్ట్రీయఅనధికార సహకారోద్యోగులసంఘం

పారిశ్రామికశాఖామంత్రి గౌ॥ వి.వి. గిరిగారివద్దకు రాయబారము

నెల్లూరు, మార్చి 15:—

చెన్నరాష్ట్రీయ అనధికార సహకారోద్యోగుల సంఘముతరపున శ్రీయుతులు కే. కృష్ణరావు, యస్. ఆదినారాణరావు, కే. వేంకటేశ్వరరావు, వి. వి. వెంకటాచలం, వి. శ్రీనివాసరావు, కే. శేషాచార్లు గలరాయబారము నేడు పారిశ్రామిక కార్మికశాఖలమంత్రి గౌ॥ వి. వి. గిరిగారికవెళ్లి యీక్రిందివిధముగ విన్నవించుకొనిరి.

సహకారోద్యమవిషయములను విచారించుటకు నియమింపబడిన కమిటీవారు సహకార సంఘముల ఉద్యోగుల సర్వీసు స్థితిగతులను, అట్టి ఉద్యోగములు అస్థిరములై యుండుటవల్ల ఉద్యోగులనుభవించుచున్న కష్టములను, ఉద్యోగులపై పలు యజమానులకు అధికారములుండుటవల్ల యుండే యిబ్బందులను వారికి విధింపబడుచున్న భీ ప్రమైన శిక్షలు, జీతాలజాప్యతనున్నగవాటివిషయమై పై కమిటీవారు విచారించవలెనని యీ సంఘమువారు ముందే కోరియుండిరి. పై విషయములను విచారించి ఉద్యోగుల యిబ్బందులను తొలగించుటకు తగునిబంధనలను గావించవలెనని యిప్పుడు మరల మేముకోరుచున్నాము. సహకారోద్యోగుల సర్వీసుకు సంబంధించిన నిబంధనలను ప్రత్యేకసంఘములు వేర్వేరుగా నిర్ణయించు అధికారమువలన ఉద్యోగులకు చాలా యిబ్బందులు కలుగుచున్నవి. ప్రతి యూనియను తమ నిబంధనలను తను యిష్టానుసారము వ్యాఖ్యానము జేయుటవలన చిక్కులు కలుగుచున్నవి. గనుక రాష్ట్రమునంతట ఒకేవిధమగు నిబంధనలను ఉద్యోగులందరికి సమానముగ వర్తింపజేయునట్లు అట్టి నిబంధనలను చట్టములో క్రోడీకరించవలెనని కోరుచున్నాము. ఈ ఉద్యోగములకు వర్తించు నిబంధనలు చేయునపుడు అనధికార సహకారోద్యోగుల సంఘమువారి అభిప్రాయము సహకారము బుజయవలెను. ఉద్యోగులు ప్రస్తుతము అనుభవించుచున్న యిబ్బందులు తొలగుటకు యీ క్రిందిచర్యలు గైకొనవలెనని సూచించుచున్నాము. సహకార యూనియనులు తనిఖీఅధికారులుగా నియమింపబడువారిని ప్రస్తుత పద్ధతిప్రకారము డిపార్టుమెంటు ఉద్యోగులనుగాక యూనియనులలో పనిజేయువారినే నియమించవలెను. సహకారసంఘములలో ఎంతమంది ఉద్యోగులను నియమించవలెనో, వారియొక్క జీతములు పనివేళలు మొదలగు వివరములను నిర్ణయించు అధికారము ఉద్యోగుల జాయింటుబోర్డుకు యుండవలెను. సహకారఉద్యోగుల సర్వీసు రాష్ట్రమంతటికి చెందునట్లు ఒకేసర్వీసుగా నొనర్చి ఉద్యోగుల స్థితిని అభివృద్ధిజేయవలెను. జీతాలకోతలు జరుపక ఉద్యోగులకు తమపూర్వపుగ్రేడ్లు యివ్వవలెను. ఏ ఉద్యోగినైననూ శిక్షించుటకుపూర్వము, అతనిపై ఆరోపణలను విమర్శగా విచారించి తరువాతనే శిక్షించవలెను. అట్టిఉద్యోగిని సమర్థించెనువారి అభిప్రాయములను లెక్కజేయుటకుదు. శిక్షబడినవారికి అపీలుజేయు అవకాశముండవలెను. సహకారోద్యోగులు పడుచున్న యింకా అనేక యిబ్బందులనుకూడా తొలగించవలెననియు రాయబారము కోరెను.

గౌ॥ వి. వి. గిరిగారు రాయబారము వారి విన్నపములను సావధానముగా విని వాటివిషయమై ఆలోచించి తగుచర్య గైకొనునట్లు తెలిపిరి. ఒకనెలరోజులతరువాత రాయబారమును తిరిగి తాను రప్పించునట్లుకూడా తెలిపిరి.

మద్రాసు రాజధాని ప్రజారోగ్యము

మద్రాసు, మార్చి 14:—

11వతేదితో అంతమొందినవారములో అంటువ్యాధులవలన మద్రాసురాజధానిలో సంభవించిన మొత్తంకేసులు, మరణములు యిట్లుగలవు.

కలరా:—85 కేసులలో 42 మంది చనిపోయిరి.

మసూచికము:—415 కేసులలో 23 మరణములు సంభవించెను.

ప్లేగు:—20 కేసులలో 9 మరణములు సంభవించెను.

